ప్రొ: వడకంటి వెంకటేశ్వర్లు
ఓం శ్రీ వెంకటేశాయ నమః
ఫోన్: 0870-2441986, 2441094
సప్తగిరి రియల్ ఎస్టేట్స్
క్లియర్ టైటిల్ డీలింగ్ మాప్రత్యేకత.
ఇ.నెం. 15-4-331, పోచమ్మమైదాన్, వరంగల్.

న్యూస్-9®
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
news9telengana@gmail.com www.news9-india.com

ఓం శ్రీ వెంకటేశాయ నమః
సప్తగిరి శ్రీనిలయ
చిట్ ఫండ్ ప్రైవేట్ లిమిటెడ్

సంపుటి : 19 | సంచిక : 159 | వెల : 4 | శనివారం 24 మే 2025 | www.news9-india.com | హైదరాబాద్ | విశాఖపట్నం | పేజీలు : 12

# ఎన్నికలప్పుడే రాజకీయాలు.. అందరినీ కలుపుకుని పోతా...

- రాష్ట్రాభివృద్ధి కోసం ప్రధానిని కలుస్తూనే ఉంటా..
- కెసిఆర్ తన 40 ఏళ్ల అనుభవాన్ని అభివృద్ధికి కేటాయించాలి
- నిమ్జ్ భూ బాధితులకు న్యాయం చేస్తాం
- వారికి పరిహారం న్యాయయం చేసే బాధ్యత జగ్గారెడ్డిదే
- జహీరాబాద్ పర్యటనలో సిఎం రేవంత్ రెడ్డి



**సంగారెడ్డి,మే 23:** ఎన్నికలప్పుడే రాజకీయాలు అని.. తర్వాత అందరినీ కలుపుకుని ముందుకెళ్తామని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. తెలంగాణ అభివృద్ధికి నిరంతరం పనిచేస్తామని తెలిపారు. ఎన్నిసార్లయినా ప్రధాని మోదీని కలుస్తామని.. తెలంగాణకు అవసరమైన నిధులు తీసుకొస్తామని వెల్లడించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పరస్పర సహకారంతోనే అభివృద్ధి సాధ్యమని ముఖ్యమంత్రి అన్నారు. జిల్లా పర్యటనలో భాగంగా శుక్రవారం జహీరాబాద్ హుగ్గెల్లిలో బసవేశ్వర విగ్రహాన్ని సీఎం ఆవిష్కరించారు. ఆపై కేంద్రీయ విద్యాలయం ప్రారంభిం చారు. ఈ కార్యక్రమంలో మంత్రులు దామోదర రాజనర్సింహ, కొండా సురేఖ పాల్గొన్నారు. అనంతరం పస్తాపూర్‌లో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. జహీరాబాద్ పారిశ్రామికవాడ భూసేకరణలో అన్యాయం జరిగిందని తన దృష్టికి వచ్చిందన్నారు. భూములు ఇచ్చిన రైతులకు పరిహారం పెంచామని.. జహీరాబాద్ నిమ్జ్‌లో భూములు కోల్పోయిన కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్లు నిర్మిస్తామని... నిమ్జ్‌లో భూములు కోల్పోయిన 5,612 కుటుంబాలకు

వివరాలు 2లో

# ఆపరేషన్ సింధూర్‌తో గట్టి జవాబిచ్చాం

- ప్రపంచానికి మన సత్తాను చాటగలిగాం
- ఉగ్రవాదాన్ని సహించే ప్రసక్తి లేదు
- ఢిల్లీలో బిఎస్ఎఫ్ కార్యక్రమంలో అమిత్ షా

**న్యూఢిల్లీ, మే 23:** ఆపరేషన్ సిందూర్ ద్వారా పాక్‌కు బుద్ధి చెప్పడమే గాకుండా, భారత సైనిక శక్తి పాటవాన్ని ప్రపంచానికి తెలియ చేశామని కేంద్ర హోం మంత్రి అమిత్ షా కీలక వ్యాఖ్యలు చేశారుదేశ రాజధానిలో జరిగిన 22వ బీఎస్ఎఫ్ పదవి పురస్కార కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా 'ఆపరేషన్ సిందూర్'ను ప్రశంసించారు. ఈ ఆపరేషన్‌లో భారత సైన్యం, బీఎస్ఎఫ్, ఇంటెలిజెన్స్ ఏజెన్సీలు అద్భుతంగా పనిచేశాయని, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలో ఆపరేషన్ విజయవంతమైందన్నారు. గతంలో పాకిస్థాన్ ఆధ్వర్యంలో జరిగిన దాడులకు ఆయా ప్రభుత్వాలు తగిన సమాధానం ఇవ్వలేదని అమిత్ షా విమర్శించారు. కానీ 2014లో నరేంద్ర మోదీ నాయకత్వంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ పరిస్థితి మారిందన్నారు. ఉగ్రవాద దాడులకు గట్టి సమాధానం ఇవ్వడమే కాదు, భారత్ అంటే ప్రపంచానికి తెలిసేలా చేశామన్నారు. 2014లో బీజేపీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత,




ఉరీలో జరిగిన దాడి దేశాన్ని కలచివేసింది. ఈ దాడిలో భారత సైనికులను ఉగ్రవాదులు దారుణంగా హతమార్చారు. దీనికి సమాధానంగా భారత సైన్యం మొదటిసారిగా శత్రు భూభాగంలోకి చొచ్చుకెళ్లి సర్జికల్ స్ట్రయిక్ నిర్వహించింది. ఈ ఆపరేషన్ ద్వారా పాకిస్థాన్

వివరాలు 2లో

# మళ్లీ జడలు విప్పుతున్న కరోనా

- ఉభయ తెలుగు రాష్ట్రాల్లో కేసుల నమోదు
- అప్రమత్తంగా ఉండాలని వైద్యుల హెచ్చరిక



**/హైదరాబాద్, మే 23:** యావత్ ప్రపంచాన్నీ వైరస్‌తో వణికించిన కరోనా మహమ్మారి మళ్లీ జడలు విప్పుతోన్న సూచనలు కనిపిస్తున్నాయి. దేశంలో గత నాలు గు రోజులుగా అక్కడక్కడా కరోనా మాట వినిపి స్తున్న సంగతి తెలిసిందే. తెలుగు రాష్ట్రాల్లో కరోనా పాజిటివ్ కేసులు నమోదు అవుతున్నా యి. అయితే, తాజాగా తెలంగాణలో కరోనా కేసు నమోదు నమోదైంది. హైదరాబాద్ కూకట్ పల్లిలో ఒక డాక్టర్‌కు కరోనా పాజిటివ్ నిర్ధారణ అయింది. దీంతో ప్రజలు అప్రమత్తంగా ఉండా లని వైద్య ఆరోగ్యశాఖ ఉత్తర్వులు జారీ చేసింది. ఇకపోతే కడపలో కరోనా పాజిటివ్ కేసు నమోదు అయ్యింది. నంద్యాల జిల్లా చాగల మర్రికి చెందిన 75 ఏళ్ల మహిళ అనారోగ్యంతో రెండు రోజుల క్రితం కడప రిమ్స్‌లో చేరింది. వృద్ధురాలికి తీవ్ర జ్వరం ఉండటంతో అనుమానించిన వైద్యులు

వివరాలు 2లో

# కవిత లేఖపై స్పందించాల్సిన అసవరం లేదు

- డాడీ..డాటర్ వ్యవహారంతో మాకేం పని
- కుటుంబ పార్టీలతో దేశానికి నష్టం: కిషన్ రెడ్డి



**/హైదరాబాద్, మే 23:** కెసిఆర్‌కు ఎమ్మెల్సీ కవిత రాసిన లేఖ పూర్తి అంతర్గత విషయం అని.. దానికి అంత ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం లేదని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అన్నారు. బిఆర్ఎస్ పార్టీ ఓ మునిగిపోతున్న నావ అని అన్న ఆయన.. అలాంటి పార్టీలో ఇలాంటి ఘటనలు జరగడం మామూలే అని పేర్కొన్నారు. డాడీ-డాటర్ ఉత్తరం ఓ డ్రామా అని ఎద్దేవా చేశారు. కవిత ఎందుకు ఉత్తరం రాశారు తనకు తెలియదని.. కానీ, కెసిఆర్, కవితల మధ్య మాటలు లేవని ఉత్తరం ద్వారా తెలిసిందని పేర్కొన్నారు. కుటుంబ పార్టీలు దేశానికి ప్రమాదకరమని అన్నారు. కెసిఆర్ సొంతపార్టీ ఎమ్మెల్యేలనే దగ్గరకు రానివ్వరని కిషన్ రెడ్డి తెలిపారు. 14 ఏళ్లు ఎమ్మెల్యేగా ఉన్న తనకే అపాయింట్‌మెంట్ ఇవ్వలేదని పేర్కొన్నారు. కేంద్రమంత్రి

వివరాలు 2లో



# హెరాల్డ్ కేసులో రేవంత్ పేరు ప్రస్తావన

## - రేవంత్ బండారం బట్టబయలైందన్న కెటిఆర్

**/హైదరాబాద్, మే 23:** నేషనల్ హెరాల్డ్ కేసులో రేవంత్ రెడ్డి పేరును ఇడి ప్రస్తావించడంతో సిఎం అవినీతి బండారం మొత్తం బయటపడిందని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ ఎక్స్ వేదికగా విమర్శించారు. యంగ్ ఇం డియా సంస్థకు విరాళాలు ఇస్తే పదవులు

వివరాలు 2లో



# రూ.200 కోట్లు విలువ చేసే స్థలం కబ్జా

## - జూబ్లీహిల్స్‌లో కూల్చేసి స్వాధీనం చేసుకున్న హైడ్రా

**/హైదరాబాద్, మే 23:** జూబ్లీహిల్స్‌లో దాదాపు రూ.200 కోట్లు విలువ చేసే రెండెకరాల పార్క్ స్థలాన్ని ఆక్రమణదారుల చెర నుంచి హైడ్రా విడిపించింది. ప్రభుత్వ స్థలాలన్ని కబ్జాచేయడమే గాకుండా తనదే స్థలం అంటూ సుప్రీం దాకా వెళ్లగా కోర్టు దానిని

వివరాలు 2లో

# తెల్ల ఏనుగులా కాళేశ్వరం ప్రాజెక్ట్

- పునాదులు లేకుండా కట్టిన ఏకైక నిర్మాణం
- కమిషన్ నోటీసులు ఇస్తే విపరీత వ్యాఖ్యలా
- తప్పు చేయకుంటే విచారణ కురావాలి
- బిఆర్ఎస్ తీరుపై మండిపడ్డ మంత్రి ఉత్తమ్



**/హైదరాబాద్, మే 23:** కాళేశ్వరంలో అక్రమాలు తేల్చేందుకే దేశంలోనే పేరు మోసిన సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ ఘోష్ ఆధ్వర్యంలో కమిషన్ వేశామని తెలంగాణ నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి తెలిపారు. తప్పు చేయకుంటే నోటీసులు ఇచ్చిన ప్పుడు హాజరు కాకుండా అనవసర వాదనలు ఎందుకని అన్నారు. సచివాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి సీతక్కతో కలిసి మీడియాతో మాట్లాడారు. ఏ తప్పు చేయకుంటే నోటీసు ఇవ్వగానే అంత ఉలుకు ఎందుకని ప్రశ్నించారు. నోటీసు ఇవ్వగానే కమిషన్‌ను తప్పుబడుతూ మాట్లాడటం విచారకరమన్న ఉత్తమ్.. ఇందిరగాంధీ లాంటి

వివరాలు 2లో

# అవును నేనే లేఖ రాసా...

- అయినా అది ఎలా లీకయ్యిందన్నదే ప్రశ్న
- కెసిఆర్ దేవుడు...ఆయన చుట్టూ దయ్యాలు ఉన్నాయి
- ఉన్న విషయాలనే లేఖ ద్వారా తెలియ చేశా
- ఎమ్మెల్సీ కవిత సంచలన వ్యాఖ్యలు



**హైదరాబాద్, మే 23:** అధినేత కేసీఆర్‌కు లేఖ రాయడంపై ఆ పార్టీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత స్పందించారు. కేసీఆర్‌కు తాను లేఖ రాశానని చెప్పారు. రెండు వారాల క్రితమే తాను లేఖ రాశానని.. ఆ లేఖ ఎలా లీక్ అయ్యిందో తనకు అర్థం కావడం లేదన్నారు. అమెరికా నుంచి హైదరాబాద్ ఎయిర్‌పోర్టుకు చేరుకున్న కవితను మీడియా ప్రతినిధులు లేఖ అంశంపై ప్రశ్నించారు. దీనికి స్పందించిన కవిత.. నిజమే ఆ లేఖ తానే రాశా నని స్పష్టం చేశారు. ఇదే సమయంలో కొన్ని సంచలన కామెంట్స్ చేశారామె. నేను కేసీఆర్‌కు లేఖ రాశాను. రెండు వారాల క్రితమే కేసీఆర్‌కు లేఖ రాశాను. నా అభిప్రాయాలను లేఖ ద్వారా తెలియజేశాను. కేసీఆర్‌కు రాసిన లేఖ ఎలా లీక్ అయిందో తెలియడం లేదు. కేసీఆర్ దేవుడు.. కేసీఆర్ చుట్టూ దెయ్యాలు ఉన్నాయి. కేసీఆర్‌కు నేను రాసిన లేఖ బయటకు వస్తే.. పార్టీలో ఇక సామాన్యుల పరిస్థితి ఏమిటీ-. కేసీఆరే మా నాయకుడు. కేసీఆర్

వివరాలు 2లో

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# ఆపరేషన్ సిందూర్‌తో గట్టి జవాబిచ్చాం

(మొదటి పేజీ తరువాయి)

ఉగ్రవాద శిబిరాలను భారత్ ధ్వంసం చేసింది. ఈ సర్జికల్ ద్వారా ప్రపంచవ్యాప్తంగా భారత సైన్యం శక్తిని చాటిచెప్పింది. ఉరీ దాడి తర్వాత, 2019లో పుల్వామాలో మరో దాడి జరిగింది. ఈ దాడిలో 40 మంది సీఆర్పీఎఫ్ జవాన్లు ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటనకు సమాధానంగా భారత వైమానిక దళం ఎయిర్ స్ట్రయిక్ నిర్వహించి, పాకిస్థాన్‌లోని ఉగ్రవాద శిబిరాలను ధ్వంసం చేసింది. ఈ ఆపరేషన్ ద్వారా భారత్.. సాయుధ బలగాల సామర్థ్యాన్ని మరోసారి నిరూపించిందన్నారు. పహల్గామ్ దాడి తరవాత తగిన గుణపాఠం చెబుతామని ప్రదాని బీహార్‌లో ప్రకటించారని, అందుకు అనుగుణంగానే ఉగ్ర శిబిరాలపై దాడి చేశామని అన్నారు. కానీ పాక్ మాత్రం జనావాసాలు, విమాన స్థావరాలపై దాడులకు తెగించిందని అన్నారు. వాటిని మన రక్షణ దళాలలు సమర్థంగా తిప్పికొట్టడమే గాకుండా పాక్ కోలుకోలేని విధంగా జవాబిచ్చామని అమిత్ షా అన్నారు.

## రూ.200 కోట్లు విలువ చేసే స్థలం కబ్జా

(మొదటి పేజీ తరువాయి)

తిరస్కరించింది.దీంతో హైడ్రా రంగప్రవేశం చేసి స్థలంలో ఉన్న కట్టడాలను కూల్చేసి దానిని కాపాడింది. జూబ్లీహిల్స్ రోడ్ నంబర్ 41 పెద్దమ్మగుడి సమీపంలో నాలాతో పాటు పార్క్ రహదారిని ఆక్రమించి నిర్మించిన భవనాలను హైడ్రా సిబ్బంది శుక్రవారం నేలమట్టం చేసింది. ఇంటిని అద్దెకు తీసుకొని ఆ ఇంటి యజమానికి తెలియకుండా చుట్టూ ఉన్న ప్రభుత్వ, ప్రజా వసరాల కోసం ఉద్దేశించిన స్థలాలను ఆక్రమించిన కబ్జా దారుడు.. హోటల్, హాస్టల్‌కు అద్దెక్కిచ్చి నెలకు రూ.10లక్షలు వసూలు చేస్తున్నాడు. ఈ విషయంపై హైడ్రాకు ఇంటి యజ మాని ఫిర్యాదు చేయడంతో స్పందించిన హైడ్రా.. గతంలోనే కిరాయిదారుడికి నోటీసులు ఇచ్చింది. సదరు కిరాయిదారుడు సుప్రీంకోర్టును ఆశ్రయించాడు. ఆ నిర్మాణాలపై ఎలాంటి హక్కు లేదని.. రోడ్డు, నాలాను ఆక్రమించి భవనాలు ఎలా నిర్మిస్తారని ఆగ్రహం వ్యక్తం చేసింది. నాలాతో పాటు రోడ్డును ఆక్రమించి చేపట్టిన నిర్మాణాలను వెంటనే తొలగించాలని ఆదేశించడంతో హైడ్రా రంగంలోకి దిగింది. దీంతో శుక్రవారం బుల్డోజర్లతో విరుచుకుపడి వాటిని నేలమట్టం చేసింది. ఆ ప్రదేశంలో జీహెచ్ఎంసీ చక్కటి పార్కును ఏర్పాటు- చేయనున్నట్టు- హైడ్రా కమిషనర్ రంగనాథ్ తెలిపారు. హైడ్రా చర్యలను స్థానికులు అభినందించారు. ప్రభుత్వభూమిని కాపాడారని కొనియాడారు. ఈ కూల్చివేతల సందర్భంగా బందోబస్తు ఏర్పాటు చేశారు.

## కెసిఆర్ కుటుంబంలో కలహాలు అనేది పెద్ద డ్రామా: కోమటిరెడ్డి

/హైదరాబాద్, మే 23: ఆర్టిఫిషియల్ లేఖను కూడా సరిగా రాయలేక పోయారని మంత్రి కోమటిరెడ్డి వెంకట రెడ్డి విమర్శించారు. లేఖకు, ఎమ్మెల్సీ కవితకు సంబంధమే లేదని కోమటిరెడ్డి తెలిపారు. బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్, మాజీ మంత్రి హరీష్ రావు కలిసి కవిత పేరుతో లేఖ రాశారని అన్నారు. కోమటి రెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. లెటర్ ఆలోచన ఎలా వచ్చిందో, ఎక్కడ ప్లాన్ వేశారో తనకంతా తెలుసునని చెప్పారు. 20 లేదా 30 సీట్లలోనే బిఆర్ఎస్ పోటీ చేస్తుందని, బిఆర్ఎస్ వచ్చే ఎన్నికల్లో బిజెపితో కలుస్తుందని జోస్యం చెప్పారు. వందేళ్లయినా కెసిఆర్ కుటుంబం కలిసే ఉంటుందని, కెసిఆర్ కుటుంబంలో కలహాలు అనేది పెద్ద డ్రామా అని ఎద్దేవా చేశారు. కవిత గురించి ఆలోచించే సమయం తనకే లేదని, ఇక మా సిఎం రేవంత్ రెడ్డికి ఎక్కడ ఉంటుందని ప్రశ్నించారు. వరంగల్ లో కెసిఆర్ పెట్టిన సభ తాను ఒక్కడినే పెట్టగలనని కోమటి రెడ్డి ధీమా వ్యక్తం చేశారు.

## ఎఫ్‌సిఐ తెలంగాణ రాష్ట్ర కాన్సులేటివ్ కమిటీ చైర్‌పర్సన్‌గా డికె అరుణ

/హైదరాబాద్, మే 23: మహబూబ్‌నగర్ లోక్‌సభ సభ్యురాలు, బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణకు కేంద్ర ప్రభుత్వం కీలక బాధ్యతలు అప్పగించింది. ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎఫ్‌సిఐ) తెలంగాణ రాష్ట్ర కాన్సులేటివ్ కమిటీ చైర్‌పర్సన్‌గా ఆమెను కేంద్ర ప్రభుత్వం నియమించింది. ఈ మేరకు పార్లమెంట్ వ్యవహారాల శాఖ అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నియామకం ద్వారా రాష్ట్రంలో ఆహార ధాన్యాల సేకరణ, నిల్వ, పంపిణీ, పబ్లిక్ డిస్ట్రిబ్యూషన్ సిస్టమ్ సమర్థవంతంగా అమలు చేయడంలో డీకే అరుణ కీలక పాత్ర పోషిస్తారు. ఈ కమిటీ రైతులు, వినియోగదారుల హితాలను కాపాడటంతో పాటు తనిఖీలు నిర్వహిస్తూ, ఆహార ధాన్యాల నాణ్యత, నిల్వ సామర్థ్యం, రవాణా వంటి అంశాలపై సలహాలు ఇస్తుందని ప్రభుత్వం వెల్లడించింది. కాగా తనకు ఈ అవకాశం కల్పించినందుకు కేంద్ర ప్రభుత్వానికి ఎంపీ డీకే అరుణ కృతజ్ఞతలు తెలిపారు. 'రైతులు, పేద ప్రజల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేయడం నా లక్ష్యం. ఈ బాధ్యత ద్వారా తెలంగాణలో ఆహార భద్రతను బలోపేతం చేయడానికి పూర్తి స్థాయిలో కృషి చేస్తా'నని ఆమె పేర్కొన్నారు. కాగా డీకే

# ఎన్నికలప్పుడే రాజకీయాలు.. అందరినీ కలుపుకుని పోతా...

(మొదటి పేజీ తరువాయి)

ఇళ్లు మంజూరు చేస్తామని ప్రకటించారు. మెదక్ జిల్లా పేరు చెబితేనే ఇందిరమ్మ గుర్తొస్తుందని ముఖ్యమంత్రి అన్నారు. మెదక్ ప్రజలను కాంగ్రెస్ ఎల్లప్పుడూ గుర్తుపెట్టు కుంటుందన్నారు. గేట్ వే ఆఫ్ ఇండస్ట్రీస్‌గా జహీరాబాద్ కావాలని కృషి చేశామని తెలిపారు. జహీరాబాద్‌కు అవసరమైన నిధులు మంజూరు చేస్తామన్నారు. నారాయణఖేడ్ అభివృద్ధిపై ప్రత్యేకంగా సమీక్ష చేస్తామన్నారు. భవిష్యత్‌లోనూ మెదక్‌లో అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని చెప్పారు. సింగూరు ప్రాజెక్ట్‌ను ఎకో టూరిజం కింద తీర్చిదిద్దుతామన్నారు. సింగూరును పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు నిధులు ఇస్తామని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే రైతులను అప్పులబాధ నుంచి తప్పించామని.. రైతు భరోసా పథకం అందుబాటులోకి తెచ్చామని తెలిపారు. గతంలో వరి వేస్తే ఉరే అన్నారని గుర్తుచేశారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించామన్నారు. ఆర్టీసీలో ఉచిత ప్రయాణం కోసం రూ.5 వేల కోట్లకు పైగా కేటాయించామని చెప్పారు. కోటి మంది మహిళలను కోటీ-శ్వరులను చేసేందుకు కంకణం కట్టు-కున్నామని స్పష్టం చేశారు. ఆడబిడ్డను ఆర్థికంగా నిలబెట్టేందుకు కృషి చేస్తున్నామన్నారు.ఆడబిడ్డ ఆర్థికంగా నిలబడితే కుటుంబాలు బాగుపడతాయని తెలిపారు. ఐదేళ్లలోపు కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా మారుస్తామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన వెంటనే 60 వేల ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చామని చెప్పారు. రూ.3 లక్షల కోట్ల పెట్టుబడులు తెచ్చామన్నారు. మీరు అండగా ఉండండి... ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేసే బాధ్యత నాదని సిఎం రేవంత్ వెల్లడించారు. గత ప్రభుత్వ నేత అలిగి ఫామ్‌హౌస్‌లో పడుకున్నారంటూ విమర్శించారు. అభివృద్ధి కోసం కేంద్రంతో కలిసి పనిచేస్తామని అన్నారు. ప్రతిపక్ష నేత అసెంబ్లీకి రావాలని... సలహాలు ఇవ్వాలని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ప్రతిపక్ష రాజకీయ నాయకులు అసెంబ్లీకి రావాలని మరోసారి సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. మీ 40 ఏళ్ల రాజకీయ అనుభవాన్ని మాకు చెప్పండని కోరారు. పదవి ఉంటేనే వస్తా అంటే ఎలా? అని ప్రశ్నించారు. మేము పదేళ్లు ప్రతిపక్షంలో ఉన్నామని.. ప్రతిపక్షంలో ఉంటే ప్రజల పక్షాన పోరాడాలని హితవు పలికారు. ఏ రోజు తాను సీఎంగా అహంకారానికి పోలేదని చెప్పారు. మీరు అండగా ఉంటే అద్భుతాలు చేస్తామని.. ప్రపంచంలో తెలంగాణని గొప్ప రాష్ట్రంగా తీర్చుదిద్దుతామని తెలిపారు. రైతులను అప్పుల బాధ నుంచి విముక్తి కలిగించామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. రైతు భరోసాని 12 వేలకు పెంచి సహాయం అందిస్తున్నామని చెప్పారు. భూమి లేని రైతులకు కూడా సహాయం అందిస్తున్నామని తెలిపారు.. వరి వేసుకుంటే ఉరే అని ఆనాటి సీఎం అన్నారని.. కానీ నేడు వరి పంటకు బోనస్ ఇస్తున్నామన్నారు. 18 నెలల్లో మహాలక్ష్మి పథకం కోసం 5500 కోట్లు- కేటాయించామని.. కోటి మంది మహిళలను కొటేశ్వరులు చేయాలన్నదే తమ లక్ష్యమని పునరుద్ఘాటించారు. మిస్ వరల్డ్ కాంపిటీషన్ కి వచ్చిన వారు మన ఆడబిడ్డలు చేసిన వస్తువులను చూశారన్నారు.. మహిళలే బస్సులు కొని ఆర్టీసీకి కిరాయి ఇచ్చేలా చర్యలు తీసుకున్నట్లు-వివరించారు. ఇందిరమ్మని ఆదర్శంగా తీసుకుని సోనియమ్మ స్ఫూర్తితో ఆడబిడ్డలు ఆర్థికంగా నిలదొక్కుకునేలా చేస్తామని భరోసా ఇచ్చారు.తెలంగాణ ఉద్యమంలో కీలకంగా ఉన్న యువతకు గత పదేళ్లుగా ఉద్యోగాలు లేవని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. తెలంగాణ ఉద్యమంలో తాను ముందున్న అన్న వ్యక్తి ఇంట్లో మాత్రం అందరికి ఉద్యోగాలు వచ్చాయని విమర్శించారు.. నిరుద్యోగ యువతకు ఉద్యోగ ఉపాధి కోసం చర్యలు తీసుకుంటు-న్నామని.. మీ అందరూ అండగా ఉంటే ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేయడమే లక్ష్యమని చెప్పారు.అలాగే సీఎం రేవంత్‌రెడ్డి జగ్గారెడ్డి గురించి మాట్లాడారు. జగ్గారెడ్డి భూములు కోల్పోతున్న వారికి న్యాయం చేస్తారు. వారికి ఇళ్ల పట్టాలు అందించే బాధ్యత జగ్గారెడ్డికి అప్పజెబుతున్నా. వారికి మంచి భోజనం పెట్టించి జగ్గారెడ్డి పట్టాలు ఇస్తారు. జహీరాబాద్ అభివృద్ధి కోసం ప్రత్యేక సమీక్ష చేసి నిధులు మంజూరు చేస్తాం. ఎన్నికలు వచ్చినప్పుడే రాజకీయాలు...ఆ తర్వాత అభివృద్ధి మన అజెండా. సంజీవ రెడ్డి, సురేష్ షెట్కార్ నారాయణఖేడ్ కి రెండు కళ్ళలాంటి వారు. పటాన్ చెరు మినీ ఇండియా ప్రాంతం. ఇఐఊర, ఇఉర, కఒః, ఇక్రిశాట్ ఇవన్నీ కాంగ్రెస్ హయాంలో వచ్చినవే.. సింగూరు నుంచి మంజీరా జలాలు హైదరాబాద్ దాహార్తిని తీరుస్తున్నాయి. సింగూరు ప్రాజెక్టును టూరిజం హబ్ గా మారుస్తాంఅని ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు.

# మళ్లీ జడలు విప్పుతున్న కరోనా

(మొదటి పేజీ తరువాయి)

గత రాత్రి కరోనా పరీక్షలు చేశారు. ఈ నేపథ్యంలో ఆమెకు కరోనా సోకినట్లు- రిమ్స్ వైద్యులు తేల్చారు. వృద్ధురాలికి వైద్యులు చికిత్స అందజేస్తున్నారు. ఇక కడప జిల్లాలో మరోసారి మొదటిగా ఒక కరోనా కేసు వెలుగులోకి రావడంతో జిల్లా ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇక నిన్న విశాఖలో ఓ మహిళకు కరోనా పాజిటివ్‌గా తేలింది. దీంతో ఏపీలో ఇప్పటి వరకు రెండు కరోనా కేసులు నమోదు అయ్యాయి. విశాఖలో వివాహితకు కరోనా పాజిటివ్ అని తేలింది. మద్దెలపాలెంలోని పిఠాపురం కాలనీకి చెందిన 28 ఏళ్ల మహిళకు కోవిడ్ పాజిటివ్‌గా నిర్ధారణ అయ్యింది. వివాహిత చలి జ్వరం, తీవ్రమైన దగ్గుతో ఓ ప్రైవేటు-ఆస్పత్రిలో చేరగా.. వైద్య పరీక్షల్లో కోవిడ్ 19గా నిర్ధారణ అయ్యింది. దీంతో ఆరోగ్య శాఖ అధికారులు కేజీహెచ్‌లో మరోసారి శాంపిల్‌ను పరీక్షించగా అది కూడా పాజిటివ్ గానే నిర్ధారణ అయ్యింది. ఆమె ఆరోగ్యం నిలకడగా ఉండగా వైద్యులు ఆస్పత్రి నుంచి డిశ్చార్జ్ చేయగా హోం ఐసోలేషన్‌లో ఉంచారు. ఆ వెంటనే ఆరోగ్య శాఖ అధికారులు అప్రమత్తమయ్యారు. మద్దెలపాలెంలో ఇంటింటి సర్వే నిర్వహిస్తున్నారు. వివాహిత కుటుంబ సభ్యులందరికీ కరోనా పరీక్షలు నిర్వహించేందుకు నమూనాలు సేకరించి కేజీహెచ్‌కు పంపించారు. వారందరూ కూడా హోం ఐసోలేషన్‌లో ఉండాలని వైద్యులు సూచించారు. కాగా.. ఇప్పటికే ఏపీ వైద్య ఆరోగ్య శాఖ కరోనాకు సంబంధించి తీసుకోవాల్సిన జాగ్రత్తలపై స్పష్టమైన ఆదేశాలిచ్చింది. గ్రూప్‌గా ఉన్న చోట తిరగవద్దు అంటూ పలు ఆదేశాలను ఈనెల 21నే వైద్య ఆరోగ్య శాఖ ఇచ్చింది.ప్రజలు ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో మాస్కులు కచ్చితంగా వాడాలని పేర్కొంది. అలాగే చలి జ్వరం , దగ్గు, అలసట, గొంతునొప్పి, రుచి-వాసన కోల్పోవడం, తలనొప్పి, కండరాల నొప్పులు, బాడీ పెయిన్స్, ముక్కు కారడం, ముక్కు దిబ్బడ, వికారం, వాంతులు, విరోచనాలు ఉంటే వెంటనే ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించాలని సూచించారు. రైల్వేస్టేషన్లు , బస్టాండ్లు విమానాశ్రయాలు వంటి వాటిలో కోవిడ్ నిబంధనలు పాటించాలని ఏపీ ఆరోగ్య శాఖ ఆదేశాలు జారీ చేసింది.

# కవిత లేఖపై స్పందించాల్సిన అసవరం లేదు

(మొదటి పేజీ తరువాయి)

అయ్యాక కూడా కెసిఆర్ అపాయింట్‌మెంట్ ఇవ్వలేదని మండిపడ్డారు. పార్టీ కేడర్‌ను కెసిఆర్ కలవట్లేదని స్వయంగా కవిత తనతో చెప్పిందని, బిఆర్ఎస్ పార్టీ డాడీ, డాటర్, సన్, సన్-ఇన్ లా.. పార్టీ అని విమర్శించారు.ఇకపోతే సైనికులను కించపరిచేలా సిఎం రేవంత్ రెడ్డి మాట్లాడటం సరికాదని, దేశం ప్రశాంతంగా ఉందంటే సైనికులే కారణమని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. కిషన్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ..2018 ఎన్నికలప్పుడే బిఆర్ఎస్ పొత్తు అంటే వ్యతిరేకించామని, రాజకీయంగా మమ్మల్ని తిట్టండి, సైనికులను కాదని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో సర్జికల్ స్ట్రైక్ పై మాజీ సిఎం కెసిఆర్, కవిత ఆధారాలు అడిగారని అదే తరహాలో ఇప్పుడు రేవంత్ రెడ్డి మాట్లాడుతున్నాతున్నారని కిషన్ రెడ్డి మండిపడ్డారు. బీజేపీ అధికారంలోకి వస్తే మేడిగడ్డపై సీబీఐ విచారణ చేయిస్తామని తమ మేనిఫెస్టోలో పెట్టామని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి గుర్తు చేశారు. బీటలు వారుతున్న పరిస్థితిలో కాంగ్రెస్ కు తెలివి వచ్చిందని.. సీబీఐ విచారణకు ఇవ్వాలని రాష్ట్ర అధ్యక్షుడుగా తాను డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు. కుటుంబ పార్టీలు ప్రజల కొంపలు ముంచుతాయన్నారు. ఆ ఉత్తరం ఓ డ్రామా.. డాడీ డాటర్‌ల మధ్య మాటలు లేవని ఇప్పుడే తెలిసింద న్నారు. ఆ పార్టీ గురుంచి పెద్దగా ఆలోచించాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. ఆ పార్టీ కి భవిష్యత్తు లేదని విమర్శించారు. తెలంగాణలో బీజేపీ ప్రత్యామ్నాయం అని ప్రజలు అనుకుం టున్నారని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు... రేవంత్ రెడ్డి సర్టిఫికెట్ కోసం తాను పని చేయడం లేదని.. తాను దుప్పటి కప్పుకుని పడుకుంటానని... రేవంత్ రెడ్డి ఏమి కప్పుకుని పడు కుంటారు... నాకైతే తెలియదని వ్యాఖ్యానించారు. నక్సలైట్ ఎన్‌కౌంటర్లపై కిషన్ రెడ్డి మాట్లాడారు. టెర్రరిస్టు కార్యకలాపాలకు వ్యతిరేకంగా ఉద్యమం చేసిన వ్యక్తిని నేను. నక్సలైట్లతో చాలాసార్లు చర్చలు జరిగాయి. చాలా మంది బయటకు వచ్చారు.. ఈ రాష్ట్ర ప్రభుత్వంలో మంత్రులు అయ్యారు. హింసకు తావులేదు. జనజీవన స్రవంతి లోకి రావాలని మేము కోరుతున్నాం. తుపాకిల ద్వారా హింస ద్వారా ఏమి సాధించలేరుని వ్యాఖ్యానించారు. రైతులు ఇబ్బందులు పడుతున్నారని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. ధాన్యం కొనుగోలు పై ప్రభుత్వం దృష్టి సారించి పూర్తిగా చేయాలని కోరుతున్న. 53 లక్షల టన్నుల ధాన్యాన్ని సేకరించేందుకు కేంద్రం రాష్ట్రంతో ఒప్పందం. ఇంకా అదనంగా తీసుకునేందుకు కేంద్రం సిద్ధంగా ఉంది.. ధాన్యం సేకరణ లో రాష్ట్ర ప్రభుత్వం పై నయా పైసా భారం పడదు. అదనపు సెంటర్ లు అయినా ఓపెన్ చేసి రైతుల దగ్గర ధాన్యం కొనుగోలు చేయాల న్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు ఇప్పట్లో జరుగుతాయనే నమ్మకం నాకు లేదు. ఎన్నికలు ఎప్పుడు జరిగిన బీజేపీ సిద్ధమేనని కేంద్ర మంత్రి తెలిపారు. ఢిల్లీకి రేవంత్ కప్పం కడుతున్నారని పునరుద్ఘాటించారు.

# హెరాల్డ్ కేసులో రేవంత్ పేరు ప్రస్తావన

(మొదటి పేజీ తరువాయి)



ఇప్పిస్తానని రేవంత్ రెడ్డి ప్రలోభ పెట్టాడని ఇడి నమోదు చేసిన చార్జిషీట్‌తో సిఎం అవినీతి సామ్రాజ్యం బట్టబయలైందని అన్నారు. అధికారం కోసం ముఖ్యమంత్రి కాకముందే కాంగ్రెస్ పార్టీ పెద్దలకు వందల కోట్లు కట్టబెట్టిన వ్యవహారం కుండబద్దలు కొట్టినట్టయిందని పేర్కొన్నారు. వందల కోట్లతో మొదలైన రేవంత్ అవినీతి బాగోతం గత ఏడాదిన్నరలో సిఎం పదవిని అడ్డం పెట్టుకుని ఏకంగా వేల కోట్లకు చేరిందని ఆరోపించారు. దివ్యమైన తెలంగాణని దివాళా తీసి వేల కోట్లు కొల్లగొట్టడం వల్లే ఇడి కేసులో రేవంత్ రెడ్డి అడ్డంగా ఇరుక్కుపోయారని దుయ్యబట్టారు. ఇప్పుడు రేవంత్ రెడ్డి,- పొంగులేటి తరహాలో చీకట్లో బిజెపి పెద్దల కాళ్లు పట్టుకుంటారా..? అని నిలదీశారు. ఇడి కేవలం చార్జిషీటులో పేరు పెట్టడం వరకే పరిమితం అవుతుందా.. లేక రేవంత్ రెడ్డిని విచారణను పిలిచి మొత్తం అవినీతి కుంభకోణాలను కక్కిస్తుందా..? అని ప్రశ్నించారు. రాష్ట్ర కాంగ్రెస్‌లో రోజురోజుకూ పేట్రేగిపోతున్న అంతర్గత కుమ్ములాటలతో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ పూర్తిగా కకావికల మైందని, పెరిగిపోతున్న తిరుగుబాట్లతో సిఎం కుర్చీ ఎప్పుడూ కూలిపోతుందో అనే భయం రేవంత్ రెడ్డిని అడుగడుగునా వెంటాడుతోందని అన్నారు. ఏం చేయాలో తెలియని దిక్కుతోచని పరిస్థితిని ఎదుర్కొంటు-న్న కాంగ్రెస్, ముఖ్యమంత్రి.. అ-టె-న్షన్ డైవర్షన్ కోసం రోజురోజుకూ చేస్తున్న చిల్లర చేష్టలు, కొత్త కుట్రలకు తెరపడినట్టే అని పేర్కొన్నారు. సిఎం రేవంత్‌కు పిల్లనిచ్చిన మామ సూదిని పద్మారెడ్డియే స్వయంగా కాళేశ్వరంలో అవినీతి జరగలేదనడంతో ముఖ్యమంత్రికి, కాంగ్రెస్ ొప్ప్యూజులు ఒక్కసారిగా ఎగిరిపోయయని వ్యాఖ్యానించారు. కమిషన్లు లేనిదే ప్రభుత్వంలో ఒక్కటంటే ఒక్క ఫైలు కదలడం లేదని స్వయంగా కేబినెట్ మంత్రి కొండా సురేఖ కుండబద్దలు కొట్టడంతో కాంగ్రెస్ నిర్వాకా లన్నీ వరుసగా వెలుగుచూస్తున్నాయని చెప్పారు.30 శాతం పర్సెంటేజీలు ఇవ్వనిదే సొంత ప్రభుత్వం లో పనులు కావడం లేదని సాక్షాత్తూ కాంగ్రెస్ ఎంఎల్‌ఎ అనిరుధ్ రెడ్డి ఆ పార్టీ బట్టలిప్పడంతో కాంగ్రెస్ నిజస్వరూపం బయటపడిందని వ్యాఖ్యానించారు.నాలుగు కోట్ల ప్రజల ము ందు ముఖ్య మంత్రి

# తెల్ల ఏనుగులా కాళేశ్వరం ప్రాజెక్ట్

(మొదటి పేజీ తరువాయి)

వాళ్లే కమిషన్ ముందు విచారణకు హాజరయ్యారని గుర్తు చేశారు. నోటీసులు ఇచ్చాక జ్యుడీషియల్ కమిషన్‌నే కించపరిచేలా మాట్లాడుతున్నారని విమర్శించారు. చట్టపరమైన చర్యలు తీసుకునేం దుకే జ్యుడీషియల్ కమిషన్ వేశామన్నారు. బాంబులు వేశారని చెబుతున్నారు.. అప్పుడు మీరే ప్రభుత్వంలో ఉన్నారు. మేడిగడ్డపై బాంబులు వేస్తే అప్పుడు ఎఫ్ఐఆర్‌లో ఎందుకు పేర్కొనలేదన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టును తెల్ల ఏనుగుతో పోల్చుతూ కాగ్ నివేదికలో పేర్కొంది. భారాస నేతలు జేబులు నింపుకొనేందుకు మేడిగడ్డ ప్రాజెక్టు ప్రాంతం మార్చారు. డీపీఆర్‌లో పేర్కొన్న ప్రదేశం కాకుండా మరోచోట ప్రాజెక్టు కట్టారు. నాలుగు రెట్లు- వ్యయం పెరిగిన ప్రాజెక్టుతో అదనపు ఆయకట్టు-నామమాత్రంగా పెరిగింది. కేవలం కమీషన్ల కోసమే ప్రాజెక్టు ప్రాంతం మార్చారు. కాళేశ్వరం తెల్ల ఏనుగుగా మారబోతోందని కేంద్ర సంస్థలు చెప్పాయి. భారాస ఎంపీల మద్దతుతోనే ఎన్డీఎస్ఏ చట్టం వచ్చింది. కాళేశ్వరం డీపీఆర్, రీడిజైన్, నిర్మాణంలో లోపాలు ఉన్నాయని ఎన్డీఎస్ఏ చెప్పింది. ప్రాజెక్టును పునఃవినియోగంలోకి తేవడంపై మేం చాలా అధ్యయనం చేస్తున్నాం. ప్రాజెక్టు పునాదుల్లోనే ఎన్నో లోపాలు ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు. కూలిపోయిన ప్రాజెక్టును అద్భుతమని నిస్సిగ్గుగా మాట్లాడుతున్నారు. జ్యుడీషియల్ కమిషన్ ముందు హాజరై వాళ్ల వాదన ఏంటో వినిపించాలని ఉత్తమ్ కుమార్‌రెడ్డి అన్నారు.

# అవును నేనే లేఖ రాసా...

(మొదటి పేజీ తరువాయి)

నాయకత్వంలోనే పనిచేస్తాం. లేఖ రాయడంలో పర్సనల్ ఎజెండా ఏమీ లేదని కవిత చెప్పుకొచ్చారు. కేసీఆర్ నాయకత్వంలోనే తెలంగాణ ముందుకు పోతుందని వెల్లడించారు. తనకు పార్టీ, కేసీఆర్‌తో ఎలాంటి విభేదాలు లేవని స్పష్టం చేశారు. జై కేసీఆర్ అంటూ నినాదాలు చేశారు. ప్రతిపక్ష నాయకులు సంబర పడొద్దని.. వాళ్లకు కోతికి కొబ్బరి చిప్పదొరికి నట్టయ్యి ఒదన్నారు. 'నేను నాకొడుకు గ్రాడ్యుయే షన్ సెర్మనీ పూర్తి చేసుకుని అమెరికా నుంచి వెళ్లి వచ్చే లోపల మరేదో లేఖ లీకైందని చెప్పి గత రెండు మూడు రోజులుగా హంగామా జరుగుతున్నట్లు- తెలుస్తోంది. ఈ సందర్భంగా నేను చెప్పదలుచుకున్నది ఒక్కటే. రెండు వారాల కిందట కేసీఆర్‌కి లేఖ రాయడం జరిగింది. గతంలో కూడా నా అభిప్రాయాలను కేసీఆర్‌కు లేఖ ద్వారా తెలియజేయడం జరిగింది. ఈ సారి కూడా లేఖ రాశాను. నేను మొన్ననే చెప్పాను. కుట్రలు కుతంత్రాలు జరుగుతున్నాయి అని. చెప్పిన కొద్ది రోజుల్లోనే నేను అంతర్గతంగా కేసీఆర్ కి రాసిన ఉత్తరం బహిర్గతం కావడంతో పార్టీలో ఏం జరుగుతుందో అన్నది మనమందరం ఆలోచించాల్సిన విషయం. నేను వేరే విషయాలు ఏం చెప్పలేదు. నేను కేవలం పార్టీలో అన్ని స్థాయిల్లో ఉన్న నాయకులందరూ అనుకుంటున్న విషయాలు

# న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఇటుకబట్టి సందర్శన

కరీంనగర్, మే 23

జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి మరియు కే వెంకటేష్, అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ రఫీ ఆధ్వర్యంలో చింతకుంట గ్రామంలోని ఎం ఆర్ బి ఇటుక బట్టిని తనిఖీ నిర్వహించారు పనిచే స్తున్న కార్మికులకు అందుతున్న జీతభత్యాల గురించి మరియు సమస్యల గురించి తనిఖీ నిర్వహించారు మరియు వారికి అందుతున్న సౌకర్యాల గురించి తెలుసుకు న్నారు. ఈ కార్య క్రమంలో కార్మికులు తమ హక్కులు కాపాడు కోవడానికి తెలియజేశారు. కార్మికులకు ఏ విధ మైన



చట్టపరమైన సమస్య తలెత్తిన న్యాయ సేవాదికార సంస్థని సంప్రదిం చవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి తో పాటు లీగల్ ఎడ్ డిఫెన్స్ కౌన్సిల్ తణుకు మహేష్ పాల్గొన్నారు.

# వ్యాపారులు నిబంధనలు అతిక్రమించొద్దు

**రైతులు ఎరువులు కొనేందుకు ఆధార్ తెచ్చుకోవాలిపంట చేతికొచ్చే వరకు రసీదు భద్రపరుచుకోవాలి కలెక్టర్ పమేలా సత్పతి**

కరీంనగర్, మే 23 ఫర్టిలైజర్ వ్యాపారులు నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని కలెక్టర్ పమేలా సత్పతి పేర్కొన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని గాంధీ రోడ్డు మార్గంలో పలు ఎరువుల దుకాణాలు, గోదాములను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రికార్డులు పరిశీలించి విత్తనాల నిల్వ, అమ్మకాలకు సంబంధించిన వివరాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. ఎలక్ట్రానిక్ పాయింట్ ఆఫ్



సేల్ మిషన్ ద్వారా మాత్రమే విక్రయించాలని డీలర్ కు సూచించారు. బ్లాక్ మార్కెటింగ్ ఆశ్రయించరాదని అన్ని ఎరువులు, విత్తనాలను గరిష్ట చిల్లర ధర ప్రకారమే విక్రయించాలని ఆదేశించారు. అవసరాన్ని బట్టి ఎరువులు నిల్వ చేసుకోవాలని సూచించారు. దుకాణంలో ఉన్న ఎరువులు, విత్తనాల ధరలతో బోర్డు ఏర్పాటు చేయాలన్నారు. రైతులు ఎరువులు కొనేందుకు ఆధార్ వెంట తెచ్చుకోవాలని.. పంట చేతికి వచ్చేవరకు రసీదును భద్రపరుచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ ఏడీఏ కె.రణధీర్ కుమార్, కరీంనగర్ అర్బన్ ఏవో ఎం.హరిత తదితరులు పాల్గొన్నారు.

# చొప్పదండి ప్రాథమిక కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్

కరీంనగర్/చొప్పదండి, మే 23

జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి చొప్పదండి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించడం జరిగింది. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని అవుట్ పేషెంట్ విభాగం, లేబరేటరీ, లేబర్ రూమ్, ఫార్మసీ స్టోర్స్ లో మందుల నిల్వలను పరిశీలించారు. 13 సంవత్సరముల పైబడిన మహిళలందరికీ 100% స్క్రీనింగ్ అయ్యేటట్లుగా పూర్తి చేయమన్నారు. ఈ హెల్త్ స్క్రీనింగ్ లో నాణ్యత పెంచమన్నారు. షుగర్ వ్యాధి మరియు అధిక రక్తపోటు వ్యాధి నిర్ధారణ అయిన వారందరికీ ప్రభుత్వ హాస్పిటల్ లో, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉచితంగా లభించే మందులను వాడేటట్లు



ప్రోత్సహించాలన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డి ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ సాజిదా, చొప్పదండి వైద్యాధికారి శ్రీ కీర్తన మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను అకస్మాత్తుగా తనిఖీ చేసిన తాసిల్దార్ శ్రీకాంత్

చేగుంట, మే 23 :రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రభుత్వం తరపున చర్యలు తీసుకుంటామని చేగుంట తాసిల్దార్ శ్రీకాంత్ అన్నారు. చేగుంట మండలంలోమొత్తం 27ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో 23 ధాన్యం కొనుగోలు సెంటర్లలో కొనుగోలును పూర్తిగా ముగించినట్లు తాసిల్దార్ శ్రీకాంత్ తెలిపారు. శుక్రవారం చేగుంట మండల కేంద్రంలో ఉన్న చందాయిపెట్, మక్కారాజ్ పెట్, వడియారం,ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని అకస్మాత్తుగా తనిఖీ చేసి ముందుగా వరి ధాన్యం సెంటర్లలో కొనుగోలు ప్రక్రియ ను స్వయంగా పరిశీలించి తేమ శాతం వచ్చిన ధాన్యన్ని వేగవంతంగా కొనుగోలు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ట్యాగ్ చేసిన వరి ధాన్యాన్ని రైస్ మిల్లులకు తరలిస్తున్న తీరును వరి కొనుగోలు సెంటర్ల నిర్వాహకులను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా తాసిల్దార్ శ్రీకాంత్ మాట్లాడుతూ మండల కేంద్రంలో వరి ధాన్యం కొనుగోలు లో గణనీయమైన వృద్ధి దిశగా ముందుకు పోతున్నట్లు చెప్పారు.ఈరోజు వరకు మండలంలో 1.60 లక్షల మెట్రిక్



టన్నుల వరి ధాన్యాన్ని కొనుగోలు చేయడం జరిగిందని, జిల్లాలో మన మండలమే అత్యధికంగా కొనుగోలు కేంద్రాల్లో ధాన్యాన్ని కొనుగోలు చేసిందని అన్నారు. అధిక వర్షాలను దృష్టిలో పెట్టుకుని గడిచిన వారం రోజుల్లో కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యాన్ని తరలించడానికి లారీలను అదనంగా సమకూర్చుకొని ధాన్యాన్ని రైస్ మిల్లులకు తరలించాలని పిపిసి ఇంచార్జ్ లకు ఆదేశించారు. మండలంలో మొత్తం 27 ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో 23 ధాన్యం కొనుగోలు సెంటర్లలో కొనుగోలును పూర్తిగా ముగించినట్లు తెలిపారు, కేవలం బికొండాపూర్



గ్రామంలో వరి కోత కొంచెం ఆలస్యమైనందున అక్కడ కూడా రేపటి వరకు పూర్తి చేయాలని చెప్పారు,రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రభుత్వం తరపున అన్ని చర్యలు తీసుకుంటూ మండలం లో కొనుగోలు ప్రక్రియ పూర్తి చేస్తామని అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించి వరి ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలని రైతులకు ఇలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సంబంధిత అధికారులను ఆదేశించిన తాసిల్దార్, ఈకార్యక్రమంలో ఏపియం శకుంతల లక్ష్మి నర్సమ్మ, ఆర్ఐ సాయి సంతోష్, సిబ్బంది స్వామి యాదవ్ తదితరులు ఉన్నారు.

# అక్రమంగా ఇసుక నిల్వ చేస్తే చట్టరీత్యా చర్యలు ఉంటాయన్న రెవెన్యూ ఇన్స్పెక్టర్

మెదక్ జిల్లా హవేలీ ఘనపూర్

హవేలీ ఘనపూర్ మండలంలోని గ్రామాలలో అక్రమంగా ఇసుక నిల్వ చేస్తే చట్టపరమైన చర్యలు ఉంటాయని మండలంలోని బోగడ భూపతిపూర్ గ్రామంలో ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక నిల్వ చేసినారు సుమారు20 ట్రాక్టర్ల ఇసుకను గుర్తించి తాసిల్దార్ సింధు రేణుక ఆదేశాల మేరకు గురువారం రోజున సీజ్ చేశారు సీజ్ చేసిన ఇసుకను ఈనెల 27న బహిరంగ వేలం



నిర్వహిస్తున్నట్టు తెలిపారు ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు

# 01 నుండి 05 తరగతి విద్యార్థులకు ప్రాథమిక స్థాయి గుణాత్మక విద్య అందించడానికి ఈ శిక్షణ కార్యక్రమం

**కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు**

మెదక్ జిల్లా పాపన్నపేట మండలం మే 23 ప్రాథమిక పాఠశాల విద్య నాణ్యతను మెరుగుపరచడం" కోసం శిక్షణ కలెక్టర్ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుల సామర్థ్యాన్ని పెంపొందించే బృహత్తర కార్యక్రమం ఉపాధ్యాయులకు శిక్షణ, వృత్తి నైపుణ్యాల పెంపు, పాపన్నపేట మండలం జిల్లా పరిషత్ పాఠశాలలో ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులకు ఏర్పాటుచేసిన శిక్షణ కార్యక్రమాన్ని పరిశీలించిన కలెక్టర్ రాహుల్ రాజ్ ఒకటి నుండి 5 తరగతి వరకు విద్యార్థిని విద్యార్థులకు ప్రాథమిక స్థాయి గుణాత్మక విద్య అందించేందుకు ఈ శిక్షణా కార్యక్రమం ఎంతో దోహదపడుతుందని కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. ఉపాధ్యాయులకు బోధనా నైపుణ్యాలను పెంపొందించడానికి మరియు తాజా విద్యా పరిణామాలతో ముందుకు పోవాలన్నారు పాపన్నపేట మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులకు బోధనా నైపుణ్యాలు



పెంపొందించే దిశగా ఐదు రోజులపాటు ఏర్పాటుచేసిన శిక్షణ కార్యక్రమాన్ని కలెక్టర్ శుక్రవారం పరిశీలించారు. ముందుగా నైపుణ్యత గల జిల్లా రిసోర్స్ పర్సన్స్ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులకు ఇస్తున్న శిక్షణ కార్యక్రమాన్ని ఉద్దేశించి కలెక్టర్ సలహాలు సూచనలు అందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఉపాధ్యాయుల సామర్థ్యాలను మెరుగుపరచడానికి, , కొత్త బోధనా పద్ధతులను ప్రవేశపెట్టడానికి మరియు వారి వృత్తిపరమైన నైపుణ్యాన్ని స్థిరంగా పెంచడానికి బృహత్తర కార్యక్రమం ఈ శిక్షణ అని తెలిపారు.ప్రభుత్వం ఉపాధ్యాయి



ులకు ప్రత్యేక శిక్షణ ఇప్పించి వచ్చే విద్యా సంవత్సరంలో ఉత్తమ ఫలితాల దిశగా కృషి చేస్తున్నామని చెప్పారు. ఉపాధ్యాయులు వృత్తి నైపుణ్యాల మెరుగున దిశగా ముందుకు పోవాలని చెప్పారు ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట జిల్లా విద్యాశాఖ అధికారి రాధా కిషన్, అకాడమిక్ మానిటరింగ్ అధికారి సుదర్శన్ మూర్తి, రిసోర్స్ పర్సన్స్ తదితరులు పాల్గొన్నారు

# తల్లి మరణించిన మరుసటి రోజే విధుల్లోకి.. రిటైర్మెంట్‌కు ముందు 11 తీర్పులు వెలువరించిన జస్టిస్ ఓకా..!




న్యూ ఢిల్లీ, సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఏఎస్ ఓకా శనివారం పదవీ విరమణ చేయనున్నారు. ఆయన తన చివరి పని దినమైన శుక్రవారం రోజున 11 తీర్పులను వెలువరించారు. అయితే, ఆయన తల్లి కొద్దిగంటల కిందటే కన్నుమూశారు. జస్టిస్ ఓకా గురువారం తన తల్లి అంత్యక్రియలకు హాజరయ్యేందుకు ముంబయి వెళ్లి శుక్రవారం విధులకు హాజరై వృత్తిపట్ల తనకున్న నిబద్ధతను చాటుకున్నారు. జస్టిస్ ఓకా శుక్రవారం తన సాధారణ బెంచ్‌లో 11 తీర్పులు వెలువరించారు. ఆ తర్వాత సీజేఐతో కలిసి సెర్మోనియల్ బెంచ్‌లో కూర్చున్నారు. మే 21న సుప్రీంకోర్టు అడ్వకేట్స్-ఆన్-రికార్డ్ అసోసియేషన్ (%బాజూబా=బా%) నిర్వహించిన వీడ్కోలు కార్యక్రమంలో పదవీ విరమణ చేసే న్యాయమూర్తుల చివరి పని దినం రోజున పని చేయకూడదనే సంప్రదాయంతో తాను ఏకీభవించనని జస్టిస్ ఓకా అన్నారు.ఆ రోజు మధ్యాహ్నం వరకు కాకుండా.. పూర్తిగా పని చేయాల్సిందేనని అభిప్రాయపడ్డారు. రిటైర్డ్ న్యాయమూర్తిని భోజనం తర్వాత వెంటనే ఇంటికి ఎందుకు పంపాలని ఆయన ప్రశ్నించారు. ఈ సంప్రదాయాన్ని మార్చాలని.. తద్వారా న్యాయమూర్తి చివరి పనిదినం సాయంత్రం 4గంటల వరకు పని చేయడంలో సంతృప్తిని పొందుతారన్నారు. పదవీ విరమణ అనే పదాన్ని తాను ద్వేషిస్తానని, జనవరి నుండి వీలైనన్ని ఎక్కువ కేసులను విచారించాలని నిర్ణయించుకున్నానని జస్టిస్ ఓకా పేర్కొన్నారు.జస్టిస్ ఓకా మే 25, 1960న జన్మించారు. ఆయన బాంబే విశ్వవిద్యాలయం నుంచి న్యాయశాస్త్రం అభ్యసించారు. జూన్ 1983లో న్యాయవాదిగా నమోదు చేసుకున్నారు. ఆయన తన తండ్రి శ్రీనివాస్ డబ్ల్యూ ఓకా వద్ద థానే జిల్లా కోర్టులో ప్రాక్టీస్ చేయడం ప్రారంభించారు. 1985-86లో ఆయన మాజీ బాంబే హైకోర్టు న్యాయమూర్తి, మాజీ లోకాయుక్త వీపీ టిప్నిస్ ఛాంబర్‌లో పనిచేశారు. ఆయన ఆగస్టు 29, 2003న బాంబే హైకోర్టు అదనపు న్యాయమూర్తిగా పదోన్నతి పొందారు. 2005 నవంబర్ 12న శాశ్వత న్యాయమూర్తిగా నియమితులయ్యారు.ఆయన 2019 మే 10న కర్ణాటక హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా ప్రమాణ స్వీకారం చేశారు. 31 ఆగస్టు 2021న భారత సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా పదోన్నతి పొందారు. సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా అప్పటినుంచి వివిధ ధర్మాసనాల్లో మొత్తంగా 295 తీర్పులు వెలువరించారు. వివిధ ధర్మాసనాల్లో వెయ్యి తీర్పుల్లో భాగస్వామ్యం పంచుకున్నారు. బెయిల్ దరఖాస్తులను ట్రయల్ కోర్టులు తిరస్కరించడంపై పలు సందర్భాల్లో అసంతృప్తి వ్యక్తం చేశారు. కొవిడ్ సమయంలోనూ వలస కార్మికుల హక్కుల రక్షణకు సంబంధించి కీలక ఆదేశాలు జారీ చేశారు. ప్రభుత్వం వారిపై అనుసరించిన వైఖరిని జస్టిస్ ఓకా ప్రశ్నించారు.

# గత మూడు రోజులుగా కురిసిన అకాల వర్షాలు రైతులను నట్టేట ముంచాయని మెదక్ మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి, ఆవేదన వ్యక్తం చేశారు

మెదక్ జిల్లా పాపన్నపేట మండలం మే 23

మెదక్ జిల్లా పాపన్నపేట మండలం నాగ్సన్ పల్లి ఐకేపీ, సొసైటీ కొనుగోలు కేంద్రాన్ని బిఆర్ఎస్ పార్టీ శ్రేణులతో కలసి పరిశీలించారు. ప్రభుత్వం ధాన్యాన్ని కొనుగోలు చేయడంలోను,లారీలు పంపించడంలోను, రైస్ మిల్ వద్ద ధాన్యాన్ని దించుకోవడంలోనూ పూర్తిగా జాప్యం జరుగుతుందని మెదక్ మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి ఆరోపించారు. అకాల వర్షాల వల్ల తడిసిన ధాన్యం చివరి గింజ వరకు ప్రభుత్వం కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఆధ్వర్యంలో గత ప్రభుత్వం తడిసిన చివరి గింజ వరకు ప్రభుత్వమే కొనుగోలు చేసిందని గుర్తు చేశారు..కర్షకులకు రైతుబంధు, రైతు భరోసా ఇవ్వడం లేదు అన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో కూడా పంట పండితే కూడా కొనలేనటువంటి పరిస్థితులలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందన్నారు.కొనుగోలు కేంద్రాలను తొందరగా ప్రారంభించిన ట్లయితే అకాల వర్షాల నుంచి రైతులు తప్పించుకునే వారు అని



పేర్కొన్నారు.కొనుగోలు కేంద్రాలకు లారీలను పంపించాలని లేనియెడల ట్రాక్టర్ ల ద్వారా ధాన్యాన్ని రైస్ మిల్లులకు తరలించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజుతో ఫోన్లో మాట్లాడి తెలిపారు. అకాల వర్షాలకు తగ్గట్టుగా జిల్లా అధికారులు సదుపాయాలు కల్పించకపోవడం ద్వారా ధాన్యం పూర్తిగా తడిసింది అన్నారు..భారీ వర్షాలు కురవడం వల్ల టార్పాలిన్ కవర్ లు కప్పినప్పటికీ ధాన్యం తడిసి మొలకలు వచ్చిందన్నారు. తడిసిన మొలకొచ్చిన ధాన్యాన్ని పరిశీలించడానికి జిల్లా అధికారులు కానీ, ప్రజా ప్రతినిధులు కొనుగోలు కేంద్రాలకు రాలేరని ఆరోపించారు.కొనుగోలు కేంద్రాల్లో జరుగుతున్న జాప్యం గురించి జిల్లాలో పట్టించుకునే నాధుడే లేరన్నారు..కొనుగోలు కేంద్రాల్లో ఇదే పరిస్థితి కొనసాగితే మా పార్టీ తరపున రైతులకు మద్దతుగా ధర్నా కార్యక్రమాలు నిర్వహిస్తామనీ హెచ్చరించారు.వీరి వెంట వీరి వెంట పాపన్నపేట్ మండల పార్టీ అధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి,మెదక్ జిల్లా రైతుబంధు మాజీ అధ్యక్షులు సోములు ,ఏడుపాయల దేవస్థానం మాజీ చైర్మన్లు బాలా గౌడ్, విష్ణువర్ధన్ రెడ్డి, పాపన్నపేట్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వెంకట్ రెడ్డి,నాయకులు దుర్గయ్య, రఘు, మనోహర్,మాధవ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, రవి కుమార్, నర్సింలు, రైతులు తదితరులు ఉన్నారు.

# నయా లుక్‌తో టాటా అల్ట్రోజ్.. వచ్చే నెల 2 నుంచి బుకింగ్‌లు

ముంబై, మే 22 : దేశీయ ఆటోమొబైల్ దిగ్గజం టాటా మోటర్స్ సరికొత్త మాడల్‌ను మార్కెట్లోకి విడుదల చేసింది. ప్రీమియం హ్యాచ్‌బ్యాక్ మాడల్ అల్ట్రోజ్‌ను సరికొత్తగా డిజైన్ చేసి మళ్లీ అందుబాటులోకి తీసుకొచ్చింది. ఏడు రకాల్లో లభించనున్న ఈ కారు రూ.6.89 లక్షల ప్రారంభ ధరతో లభించనున్నది. గరిష్ఠంగా రూ.11.49 లక్షలుగా నిర్ణయించింది. ఈ ధరలు న్యూఢిల్లీ షోరూంనకు సంబంధించినవి.1.2 లీటర్ల 3 సిలిండర్ పెట్రోల్ ఇంజిన్, 1.5 లీటర్ల 4 సిలిండర్ టర్బో డీజిల్ ఇంజిన్‌తో తయారు చేసింది. వచ్చే నెల 2న బుకింగ్‌లు ఆరంభించనున్న సంస్థ..అదే నెల చివరి నుంచి బుకింగ్ చేసుకున్న కస్టమర్‌కు అందచేయనున్నట్లు ప్రకటించింది. ఈ సందర్భంగా టాటా మోటర్స్ ప్యాసింజర్ వాహన ఎండీ శైలేష్ చంద్ర మాట్లాడుతూ..ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ప్యాసింజర్ వాహన విక్రయాలు సింగిల్ డిజిట్‌కు పరిమితంకానున్నట్లు చెప్పారు.

న్యూస్-9
సామాజిక అవసరం....సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# స్వకృషి పురుషుల

**పొదుపు సంఘం24వ మహాసభ.**



**కరీంనగర్/సైదాపూర్,మే23** మండలంలోని స్వకృషి పురుషుల పొదుపు సంఘం24వ మహాసభ శుక్రవారం నిర్వహించారు.సంఘం అధ్యక్ష ఉపాధ్యక్షులు ఎన్నిక నిర్వహించారు.అధ్యక్షులు గా పైడిపల్లి రవీందర్ గౌడ్,ఉపాధ్యక్షులుగా కోడం సురేష్ లు ఎన్నికయ్యారు.అధ్యక్షుడు పైడిపల్లి రవిందర్ మాట్లాడుతూ... సంఘంలో సభ్యులు తమ పొదుపులు అప్పులు సమయానికి చెల్లించి సంఘ తోడ్పాటుకు సహకరించాలని అన్నారు.ఈ సంవత్సరం వార్షిక నివేదికలో సంఘ వార్షిక మిగులు రూపాయలు 241160 వచ్చిందని,ఈ మిగులను సంఘంలోని సభ్యులందరికీ వారి లావాదేవీల నిమిత్తం వారికి జమ చేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో సమితి అధ్యక్షులు పైడిపల్లి రవీందర్ గౌడ్,ఎన్నికల అధికారి కొత్తకొండ అమరేందర్,పర్యవేక్షకులు వేముల కిషోర్ గార్ల ఆధ్వర్యంలో ఎన్నికల నిర్వహించినట్లు తెలిపారు.పాలకవర్గ సభ్యులుగా ఖమ్మం రమేష్, పోలోజు నరసింహ చారి,వేముల కిషోర్ లను ఏకగ్రీవం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో సమితి ఘనకులు అనగోని వీరన్న,పాలకవర్గ సభ్యులు అనగోని పరశురాములు,దొనికిన మారుతి,అనగోని శ్రీనివాస్,బొంగోని రమేష్,పైడిపల్లి రమేష్, భూపెల్లి యశ్వంత్, సంఘ ఘనుకులు ముజ్జిగ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# విలా సాగర్ లో జోరుగా హుషారుగా సమ్మర్ క్యాంపులు

**ప్రోత్సాహం ఉంటే ఉత్సాహంగా రాణిస్తామంటున్న గ్రామస్తులు**

**శిక్షణలను పరిశీలించిన హెచ్ఎం బొలగం శ్రీనివాస్**





**కరీంనగర్,మే23,** రాజన్న సిరిసిల్ల జిల్లా బోయిన్ పల్లి మండలంలోని విలాసాగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఈనెల 1 నుండి ప్రారంభమైన సమ్మర్ క్యాంపులలో ఉల్లాసంగా ఉత్సాహంగా జోరుగా హుషారుగా గ్రామస్తులు పాల్గొంటూ విజయవంతం చేస్తున్నారు. విలాసాగర్ హైస్కూల్ ఆవరణలో వాలీబాల్, ఆర్ట్స్ అండ్ క్రాఫ్ట్, స్పోకెన్ ఇంగ్లీష్ రైటింగ్ శిక్షణ శిబిరాలను రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ (సాట్స్), జిల్లా యువజన క్రీడల శాఖ , కంప్యూటర్ శిక్షణ అమెరికన్ ఇండియా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రభుత్వం ఏర్పాటు చేసింది .ఈ శిబిరాలలో విద్యార్థులతో పాటు గ్రామస్తులు కూడా పెద్ద సంఖ్యలో పాల్గొని నిత్యం తమ నైపుణ్యాన్ని ప్రదర్శిస్తూ ఆయా రంగాలలో పరిజ్ఞానాన్ని ,పనితీరును మెరుగు పరుచు కుంటు న్నారు. వాలీబాల్ శిక్షణ ను పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ పంతం ప్రభాకర్, కంప్యూటర్ కో ఆర్డినేటర్ శైలజా, ఇంగ్లీష్, రైటింగ్ సౌమ్య, ఆర్ట్ అండ్ క్రాఫ్ట్ మణి ల ఆధ్వర్యంలో ఆయా రంగాలలో మెలకువలు నేర్చుకుంటున్నారు. తమను ప్రోత్సహించే వారు ఉంటే ఉత్సాహంగా క్రీడల్లో పాల్గొని జాతీయ స్థాయిలో రాణించేందుకు తాము వెనుకాడేది లేదని,కంప్యూటర్ స్పోకెన్ ఇంగ్లీష్, రైటింగ్, ఆర్ట్ అండ్ క్రాఫ్ట్ లలో తాము మంచి పరిజ్ఞానాన్ని పెంపొందించుకుంటున్నామని శిక్షణ పొందుతున్న వారు పేర్కొంటున్నారు.ఈ శిక్షణ ఉదయం, సాయంత్రం వేళల్లో కోన సాగుతున్నాయి. ఈ నాలుగు శిక్షణ శిబిరాలలో దాదాపు 160 మందికి పైగా శిక్షణ తీసుకుంటు న్నారు.ఈ శిబిరాలను నిత్యం పాఠశాల ప్రధానోపాధ్యాయులు బొలగం శ్రీనివాస్ ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ వారికి కావలసిన సదుపాయాలను, అల్పాహారం అందజేస్తున్నారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ తమ పాఠశాలలో మంచి పరిజ్ఞానం కలిగిన ఉపాధ్యాయులు ఉన్నారని, విద్యతో పాటు క్రీడా,అన్ని రంగాలలో సైతం తాము విద్యార్థులు రాణించేందుకు కృషి చేస్తామని ,ప్రభుత్వ బడుల్లో బడి ఈడు పిల్లలను గ్రామస్తులు చేర్పించి పాఠశాల అభివృద్ధి కోసం దోహదపడాలని, ప్రభుత్వం అందజేస్తున్న వివిధ సౌకర్యాలు పాఠశాలలో విద్యార్థులు పొంది ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆయన కోరారు.

# పదోన్నతులు పోలీస్ లకు మరింత బాధ్యతను పెంచుతాయి

**జిల్లా ఎస్పీ మహేష్ బి గితే**




**రాజన్న సిరిసిల్ల, మే 23** పదోన్న తులు పోలీస్ లకు మరింత బాధ్యతను పెంచుతాయని జిల్లా ఎస్పీ మహేష్ బి గితే అన్నారు. శుక్రవారం సిరిసిల్ల తన క్యాంపు కార్యాలయంలో జిల్లాలో ఏఎస్ఐగా విధులు నిర్వహిస్తూ ఎస్.ఐ లుగా పదోన్నతి పొందిన శంకర్ (సిరిసిల్ల టౌన్ ప్రస్తుతం), లక్పతి (వేములవాడ రూరల్), మోతీరం (బోయినపల్లి) లను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ పోలీస్ శాఖలో పదోన్నతులు మరింత బాధ్యతను పెంచుతాయని అన్నారు. పదోన్నతులు పొందిన పోలీస్ సిబ్బంది రెట్టింపు ఉత్సాహంతో ప్రజలకు సేవలు అందించాలని కోరారు. పోలీసు శాఖలో క్రమశిక్షణతో బాధ్యతగా విధుల పట్ల నిబద్ధతతో వ్యవహరించే ప్రతి ఒక్కరికీ తగిన గుర్తింపు, గౌరవ మర్యాదలు లభిస్తాయని తెలియజేశారు.

# బత్తిని శ్రీనివాస గౌడ్ అంకిత భావంతో సేవలందిస్తున్నారు: మంత్రి పొన్నం, ఎమ్మెల్యే కవ్వంపల్లి



**కరీంనగర్/శంకరపట్నం, మే 23** మంత్రి, ఎమ్మెల్యే సమక్షంలో బత్తిని శ్రీనన్న జన్మదిన వేడుకలు శంకరపట్నం ప్రతినిధి కరీంనగర్ జిల్లా, మానకొండూరు నియోజకవర్గం శంకరపట్నం మండలంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, మాజీ జెడ్పిటిసి, టిపిసిసి సభ్యుడు బత్తిని శ్రీనివాస్ గౌడ్ జన్మదిన వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మరియు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా మంత్రి పొన్నం మాట్లాడుతూ, "గత 40 ఏళ్లుగా కాంగ్రెస్ పార్టీకి అంకితభావంతో సేవలందిస్తున్న శ్రీనివాస గౌడ్ సేవలు మరువలేనివి. ఆయన నాటి మాజీ ఎమ్మెల్యే సాయి రెడ్డి నుండి ఇప్పటి వరకు నాయకుల గెలుపు కోసం అహర్నిశలు కృషి చేశారు" అని ప్రశంసించారు. ఆయనకు పార్టీలో సముచిత స్థానం కల్పించేందుకు తాము కృషి చేస్తామని హామీ ఇచ్చారు.ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ, "శ్రీనివాస గౌడ్ కాంగ్రెస్ జెండాను ఎన్ని ఆటుపోట్లు వచ్చినా వదలకుండా పార్టీకి అంకితంగా పనిచేశారు. ఆయన ప్రజల్లో విశేష ప్రజాదరణ కలిగి ఉన్న నాయకుడు. అలాంటి నేతకు మరింత గుర్తింపు రావాల్సిందే" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ కపంపల్లి సత్యనారాయణ మండల పార్టీ అధ్యక్షుడు గోపగోని బసవయ్య గౌడ్ మరియు వివిధ గ్రామాల గ్రామ శాఖ అధ్యక్షులు, పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. జన్మదిన వేడుకలు పార్టీ మద్దతుతో ఘనంగా నిర్వహించబడిన ఈ సందర్భం, పార్టీ కార్యకర్తలకు స్పూర్తిదాయకంగా నిలిచిందని నాయకులు అభిప్రాయపడ్డారు

# సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



**కరీంనగర్/శంకరపట్నం, మే 23** శంకరపట్నం మండలానికి చెందిన 32 మంది లబ్ధిదారులకు 7,13,000 రూపాయల విలువగల చెక్కులను మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పంపిణీ చేశారు. శుక్రవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో ఆయన చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యులు బత్తిని శ్రీనివాస్ గౌడ్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గోపగోని బసవయ్య గౌడ్, పార్టీ నాయకులు కే పద్మ సిహెచ్ పద్మ, సదానందం, బంగారు తిరుపతి, గట్టు తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# వచ్చే దసరా, దీపావళి పండుగలు నూతన గృహంలో చేసుకోవాలి

**గంభీరావుపేట మండలంలో రెండో విడత ఇందిరమ్మ ఇండ్ల మంజూరి ఉత్తర్వులు పంపిణీ చేసిన కలెక్టర్**



**రాజన్న సిరిసిల్ల/గంభీరావుపేట, మే 23** ఇందిరమ్మ ఇంటి నిర్మాణ పనులను లబ్ధిదారులు 30 రోజులు లోగా ప్రారంభించి వచ్చే దసరా దీపావళి పండుగలు నూతన గృహములలో జరుపుకోవాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆకాంక్షించారు. బుధవారం కలెక్టర్ గంభీరావుపేట మండలంలో రెండో విడత క్రింద 507 ఇందిరమ్మ ఇండ్ల మంజూరి ఉత్తర్వులు దత్తసాయి ఫంక్షన్ హాల్లో కేకే మహేందర్ రెడ్డి తో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడుతూ గంభీరావుపేట మండలంలో రెండో విడత కింద 507 లబ్ధిదారులను పారదర్శకంగా అర్హులుగా ఎంపిక చేసి ఉత్తర్వులు పంపిణీ చేశామని తెలిపారు. ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులకు 4 దశలలో 5 లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందుతుందని,400 చదరపు అడుగుల నుంచి 600 చదరపు అడుగుల లోపు ఇంటి నిర్మాణం జరిగితే 4 దశలో గ్రీన్ చానల్ ద్వారా ఆర్థిక సహాయం అందుతుందని వెల్లడించారు. బేస్మెంట్ నిర్మాణం పూర్తైన తర్వాత లక్ష రూపాయల, గోడలు నిర్మిస్తే లక్ష రూపాయలు, స్లాబ్ నిర్మించిన తరువాత 2లక్షల రూపాయలు,ఇంటి నిర్మాణం పూర్తయిన తర్వాత మరో లక్ష రూపాయలు నేరుగా లబ్ధిదారుల బ్యాంకు ఖాతాలో జమ అవుతాయని కలెక్టర్ తెలిపారు.పైరవీలు అవసరం లేదు ప్రభుత్వం అందించే సహాయం గురించి ఏ అధికారి లేదా దళారి నుంచి పైరవి వంటి చేయాల్సిన అవసరం లేదని, ఎవరైనా డబ్బులు అడిగితే స్వయంగా ఫోన్ చేయవలసిందిగా స్పష్టం చేశారు. ఇంటి నిర్మాణం పురోగతి ప్రకారం పారదర్శకంగా ప్రభుత్వం నిధులు విడుదల చేస్తుందని, ఎవరికి ఒక రూపాయి ఇవ్వడానికి వీలు లేదని కలెక్టర్ సూచించారు. ఇందిరమ్మ ఇంటి నిర్మాణంలో పూర్తి సహకారం ప్రభుత్వం నుంచి అందిస్తామని , నిర్మాణానికి అవసరమైన ఇసుక మండల కేంద్రాలలో అందుబాటులో పెడతామని తెలిపారు. మండలంలో ఉన్న గ్రామాలకు ఇసుక రీచ్ లను అలాట్ చేశామని, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి పంచాయతీ సెక్రెటరీ నుండి తాసిల్దారి గారికి సమాచారం అందిస్తే వారే ఉచితంగా ఇసుక సరఫరా చేస్తారని, ఇంకా ఎవరైనా అర్హులు మిగిలిపోతే వారికి కూడా విడుదల ఎంపిక చేస్తామని తెలిపారు. 30 రోజుల లోగా నిర్మాణ పనులను లబ్ధిదారులు ప్రారంభించాలని లేని పక్షంలో మంజూరు చేసిన ఇండ్లు రద్దు అయ్యే అవకాశం ఉంటుందని తెలిపారు. నిరుపేదలకు పెట్టుబడి లేని పక్షంలో స్వయం సహాయక మహిళా సంఘాల ద్వారా లక్ష రూపాయల రుణం అందిస్తామని అన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను వినియోగించుకుంటూ సొంత స్థలంలో మంచి ఇండ్లు నిర్మించుకొని ప్రజల సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో పిడి హౌసింగ్ శంకర్, మండల ప్రత్యేక అధికారి హన్మంతు, మార్కెట్ కమిటీ ఛైర్పర్సన్ విజయ, ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యులు, ఇతర ప్రజా ప్రతినిధులు, ఎంపీడీవో రాజేందర్, తాసిల్దార్ మారుతి రెడ్డి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# భవిష్యత్ భారతానికి ప్రాథమిక విద్యే పునాది




**జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**

**కరీంనగర్, మే 23** పారమిత హెరిటేజ్ స్కూల్ కేంద్రంగా జరుగుతున్న గంగాధర మండల ప్రాథమిక ఉపాధ్యాయుల 5-రోజుల వృత్యంతర శిక్షణలో నాలుగవ రోజు కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సందర్శించి ఉపాధ్యాయులు అందరూ శిక్షణలో నేర్చుకున్న అంశాలన్నింటిని పాఠశాలలలో అనుసరించాలని, తద్వారా నాణ్యమైన విద్యను అందిస్తూ ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల సంఖ్యను పెంపొందించాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతుల అభివృద్ధి జరిగిందనే విషయాన్ని తల్లిదండ్రులకు చేరవేయాలని సూచించారు. "ప్రాథమిక విద్య దేశ భవిష్యత్తుకు పునాది" ఈ గురుతర బాధ్యతను గుర్తించి ఉపాధ్యాయులందరూ అంకిత భావం పనిచేయాలని సూచించారు. ఈ విద్యా సంవత్సరంలో మన జిల్లా ప్రాథమిక పాఠశాలల్లో వినూత్నమైన మార్పులకు శ్రీకారం చుట్టాలని దానికి ఉపాధ్యాయులు అందరూ సహకరించాలని కోరారు. అదేవిధంగా ప్రాథమిక స్థాయి శిక్షణా మాడ్యూల్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా క్వాలిటీ కోఆర్డినేటర్ కర్ర అశోక్ రెడ్డి గారు, కోర్స్ డైరెక్టర్ ఎంఈఓ గంగాధర ఏనుగు ప్రభాకర్ రావు గారు మరియు పారమిత హెరిటేజ్ డైరెక్టర్ హనుమంతరావు మరియు జిల్లా పరిశీలకు జె.వి శ్రీనివాస్, సంపత్ మరియు మండల రిసోర్స్ పర్సన్స్ శ్రీను రాధిక, ప్రశాంత్ ,శ్యాం కుమార్, మధు చంద్ర, చెన్నారెడ్డి, అనిల్ కుమార్ మరియు ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు అందరూ పాల్గొన్నారు.

# నిరుపేదల కోణంలోనే సర్కారు పథకాలు

**లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలు అందజేత తాడికల్, ఆముదాలపల్లి, కేశవపట్నం గ్రామాల్లో ఇళ్ల నిర్మాణాలకు శ్రీకారం భూమి పూజలు చేసిన ఎమ్మెల్యే డా.కవ్వంపల్లి**



**కరీంనగర్/శంకర్పట్నం, మే 23** నిరుపేదల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని రాష్ట్ర ప్రభుత్వం పథకాలు అమలు చేస్తున్నదని మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ సత్యనారాయణ స్పష్టం చేశారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మక ఆరు గ్యారెంటీల అమలులో భాగంగా శుక్రవారం శంకరపట్నం మండలం తాడికల్, ఆముదాలపల్లి, కేశవపట్నం గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులకు ఆయన లబ్ధిదారులతో కలిసి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు హామీల విషయంలో ప్రతిపక్షాలు ప్రజల్లో అపోహలు సృష్టించే ప్రయత్నం చేశాయని విమర్శించారు. ప్రజలకు ఇచ్చిన హామీలన్నింటినీ పూర్తిస్థాయిలో అమలు చేస్తామని, అందులో భాగంగానే ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందజేస్తూ భూమి పూజలు నిర్వహిస్తున్నామని చెప్పారు. త్వరలో కొత్త రేషన్ కార్డుల పంపిణీ జరుగుతుందని, ఆ వెనువెంటనే పెన్షన్లు ఇస్తామని ఆయన వివరించారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఆశాజనకంగా లేనప్పటికీ ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు సంక్షేమ పథకాల అమలను కొనసాగించి తీరుతామని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ మిగతా పార్టీల మాదిరిగా శుష్క వాగ్దానాలు ఇవ్వదని, చేయగలిగిందే చెబుతుందన్నారు. ఇప్పటికే ప్రభుత్వం అమలు చేస్తున్న ఉచిత బస్సు ప్రయాణం, 500 కు గ్యాస్ సిలిండర్లు, 200 యూనిట్ల లోపు వారికి ఉచిత విద్యుత్తు, సన్న బియ్యం పథకాల ద్వారా ప్రజలు లబ్ధి పొందుతూ తమ సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారని ఆయన చెప్పారు. ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణాలపై కొందరు విమర్శలు చేస్తున్నారని, ఉచిత ప్రయాణాల అవసరం లేనివారే ఇలాంటి ఆరోపణలు చేస్తున్నారన్నారు. ప్రతినిత్యం బస్సు ప్రయాణాలు చేస్తున్న కూరగాయలు, పాల రైతులు, దినసరి కూలీలు, వివిధ షాపుల్లో పనిచేస్తున్న మహిళలను అడిగితే ఉచిత బస్సు ప్రయాణాల వల్ల ఒనగూరే మేలేంటో తెలుస్తుందన్నారు. ప్రభుత్వం ఇళ్లు లేని నిరుపేదలైన లబ్ధిదారులందరికీ ఇళ్లు నిర్మించి ఇస్తుందని, వెంటనేదనిర్మాణాలు ప్రారంభించి తొందరగా పూర్తి చేసుకోవాలని తెలిపారు. నిబంధనలకు అనుగుణంగా నాణ్యతతో నిర్మాణ పనులు పూర్తి చేయాలన్నారు. లబ్ధిదారు లందరూ సకాలంలో నిర్మాణపు పనులు చేపట్టి ఇళ్ల ను నిర్మించుకునేందుకు తోడ్పాటు అందించాలని అధికారులకు సూచించారు. సొంతింటి సాకారం చేసే మహత్తర కార్యక్రమంలో పాల్గొనడం సంతోషంగా ఉందని, ఇది మరువలేని గొప్ప దినమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో శంకర పట్నం మండల పరిషత్ అభివృద్ధి అధికారి గోల్కొండ కృష్ణ ప్రసాద్, మండల తహసిల్దార్ సురేఖ, , ఎంపీఓ ప్రభాకర్, పిడి గంగాధర్ , గృహ నిర్మాణ సంస్థ డివిజనల్ ఇంజనీర్ వెంకట్ రమణ ఏఈ మూద్ అలీ పిసిసి సభ్యుడు, మాజీ జెడ్పిటిసి బత్తిని శ్రీనివాస్ గౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గోపగోని బసవయ్య గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు కవ్వ పద్మ, మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు చింతరెడ్డి పద్మ, పార్టీ నాయకులు ఉప్పుగళ్ళ మల్లారెడ్డి, గట్టు తిరుపతి, బండారు తిరుపతి, జనగామ అనిల్, అమ్ముల ఓదెలు, మొలంగూరు సదానందం, సుధగోని లక్ష్మీనారాయణ గౌడ్, ఒగ్గు దామోదర్, మద్రి యాదవ్, తిరుమల్ రెడ్డి, గోపు మల్లారెడ్డి, దేవ శ్రీనివాస్ రెడ్డి, పవన్ కుమార్, ముక్కిస రత్నాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీశ్రీశ్రీ విశాలాక్షి సమేత విశ్వేశ్వర స్వామి ఆలయం తృతీయ వార్షిక బ్రహ్మోత్సవాలు



**కుత్బుల్లాపూర్, మే 23, :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ పరిధి భౌరంపేటలోని డాలర్ మెడోస్ నందు గల శ్రీశ్రీశ్రీ విశా లాక్షి సమేత విశ్వేశ్వర స్వామి ఆలయం లో తృతీయ వార్షిక బ్రహ్మోత్సవ వేడుక లు శుక్రవారం ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు బిఆర్ఎస్ పార్టీ విప్, కుత్బు ల్లాపూర్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్య అతిథిగా హాజరై స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ మాట్లాడుతూ విశాలాక్షి సమేత విశ్వేశ్వర స్వామి దయతో ప్రజలంతా సిరి సంపదలు,ఆయురారోగ్యాలతో జీవించాలన్నారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యేని శాలువా కప్పి సత్కరించారు.ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బెంబడి బుచ్చిరెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, మురళి యాదవ్, చింతా మల్లేష్, క్రిష్ణా రెడ్డి, బల్వంత్ రెడ్డి, సునీల్ కుమార్, అనంత్ రెడ్డి,ఆలయ కమిటీ సభ్యులు సుదర్శన్, నరసింహా శర్మ,రామకృష్ణ, లింగారెడ్డి, గోవర్ధన్ రెడ్డి, మధుసూదన్ రావు, బాల్ రెడ్డి, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రసాద్ హాస్పిటల్ లో ఎండోస్కోపీ డిపార్ట్మెంట్ ప్రారంభం

**కూకట్ పల్లి, మే 23 :** హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని ప్రగతి నగర్ మెయిన్ రోడ్ లో ఉన్న ప్రసాద్ హాస్పిటల్ వారు నూతనంగా ఏర్పాటు చేసిన ఎండోస్కోపీ డిపార్ట్మెంట్ ను హైదర్ నగర్ డివిజన్ కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ప్రసాద్ హాస్పిటల్ వారు సామాన్య ప్రజలకు కూడా అతి తక్కువ ఖర్చుతో వైద్యం అందించాలని, ధృఢ నిశ్చయంతో, ప్రజలందరికీ ఉపయోగపడేలా ఎండోస్కోపీ విభాగాన్ని ప్రారంభించడం జరిగిందన్నారు. హైదర్ నగర్ డివిజన్ ప్రజలు దగ్గరలో ఉన్న ప్రజానీకం ఈ సౌకర్యాలను సద్వినియోగ పరుచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రసాద్ హాస్పిటల్ డైరెక్టర్ డాక్టర్ ప్రత్యూష్ చౌదరి, ఎండోస్కోపీ విభాగం డాక్టర్ కపిల్ తదితరులు పాల్గొన్నారు.



# నందనవనం పార్కులో బోర్ మోటార్ ఏర్పాటుతో ప్రజలు హర్షం

**కుత్బుల్లాపూర్, మే 23 :** నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని డాక్టర్స్ కాలనీ నందు





నందనవనం పార్కులో బోర్ ద్వారా నీరు రావడంపై కాలనీ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. నాలుగో డివిజన్ ప్రజలతో కలిసి బోర్వెల్ లేకపోవడం వల్ల పార్క్ లో మొక్కలకి ఇబ్బందులు ఎదురవుతున్నాయని , కమిషనర్ దృష్టికి తీసుకువెళ్లడంతో స్పందించిన కమిషనర్ తక్షణమే పార్కులో పనులు పూర్తి చేయాలని ఆదేశాల మేరకు ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించగా ఏప్రిల్ 17 న బోర్వెల్ వేయడమే కాకుండా మే నెల మొదటి వారంలో నందనవనం కాలనీ పార్క్ బోర్డు ఏర్పాటు చేయడం కాకుండా శుక్రవారం బోర్వెల్ మోటార్ బిగించారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు మున్సిపల్ అధికారులకి ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో నాయకులు ఆకుల సతీష్, స్వాతి, లింగస్వామి, ఈశ్వర్ రెడ్డి, కృష్ణమూర్తి, బి.శ్రీనివాస్, సి.హెచ్.శ్రీనివాస్ రావు, తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే నాగరాజు

**హన్మకొండ జిల్లా...** వరంగల్ జిల్లా ఆశాలపల్లి క్రాస్ రోడ్డు లోని కూచన గార్డెన్స్ కొంకపాక మాజీ







ఉపసర్పంచ్ చేగొండ వెంకన్న గారి కుమార్తె శార్వి - ప్రీతమ్ ల వివాహ మహోత్సవంలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన గౌరవ వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి శ్రీ కేఆర్ నాగరాజు గారు..
ఎమ్మెల్యే గారి వెంట జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు పిన్నింటి అనిల్ రావు, కాంగ్రెస్ నాయకులు మధుసూదన్ రావు, యాకూబ్ పాషా, బాబు తో పాటు తదితరులు పాల్గొన్నారు....

# సీఎం సహాయ నిధి అపదలో ఉన్న వారికి అప్పన్న హస్తంలా ఆదుకుంటుంది

**జగద్గిరిగుట్ట డివిజన్ కార్పొరేటర్ కొలుకుల జగన్**

**ఫోటోరైటప్: 23 క్యూపీఆర్ 02లో.... లబ్ధిదారులకు సీఎం సహాయ నిధి చెక్కులను అందజేస్తున్న కార్పొరేటర్ కొలుకుల జగన్**



**కుత్బుల్లాపూర్, మే 23 :** సీఎం సహాయ నిధి అపదలో ఉన్న వారికి అప్పన్న హస్తంలా ఆదుకుంటుందని జగద్గిరిగుట్ట డివిజన్ కార్పొరేటర్ కొలుకుల జగన్ అన్నారు. శుక్రవారం చింతల్ లోని ఎమ్మెల్యే కార్యాలయంలో జగద్గిరిగుట్ట డివిజన్ కూన మహాలక్ష్మీ నగర్ ప్రాంతానికి చెందిన జోడు సురేఖ , నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాచుపల్లి శ్రీ సాయి నగర్ చెందిన ఎం. శాంత , ఆరోగ్య పరిస్థితి బాగాలేదని తెలుసుకున్న బిఆర్ఎస్‌పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ వైద్య సహాయార్థం ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి లబ్ధిదారులు జోడు సురేఖ, ఎం.శాంతలకు రూ.2.70 లక్షల రూపాయలను మంజూరు చేయించగా శు క్రవారం చింతల్ లోని ఎమ్మెల్యే కార్యాలయంలో బాధితులకు కార్పొరేటర్ కొలుకుల జగన్, రవి కిరణ్ లు ఎల్వోసీ పత్రాలను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదప్రజల సంక్షేమం కోసం, అభ్యున్నతి కోసం పనిచేసే నాయకులు బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ అని అన్నారు.ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతూ మెరుగైన వైద్యం కోసం ఎదురుచూసేవారు ముఖ్యమంత్రి సహాయనిధిని సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమం లో నాయకులు బొబ్బ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# టిజిఎస్పి సిబ్బంది ఎస్డిఆర్ఎఫ్ ప్రదర్శనను పర్యవేక్షించిన డిజిపి డాక్టర్ జితేందర్





**హైదరాబాద్ : క్రైమ్ బ్యూరో, మే 23,** తెలంగాణ రాష్ట్ర స్పెషల్ పోలీస్ (టి జి ఎస్ పి) సిబ్బంది తో ఏర్పాటైన స్టేట్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ (ఎస్ డి ఆర్ ఎఫ్) ప్రదర్శనను డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ డాక్టర్ జితేందర్ హుస్సేన్ సాగర్ ప్రాంతంలో శు క్రవారం పర్యవేక్షించారు. వరదలు సంభవించినప్పుడు ప్రజలను కాపాడేందుకు తెలంగాణ రాష్ట్ర స్పెషల్ పోలీస్ లోని అన్ని బెటాలియన్ల సిబ్బందితో ఎస్ డి ఆర్ ఎఫ్ బృందాన్ని ఏర్పాటు చేశారు. గత డిసెంబర్ నెలలో జరిగిన ప్రజాపాలన విజయోత్సవ



వేడుకల సందర్భంగా రాష్ట్ర విపత్తు ప్రతిస్పందన దళం ను ముఖ్యమంత్రి ప్రారంభించారు. 1వ బెటాలియన్ యూసుఫ్‌గూడ, 2వ బెటాలియన్ ఆదిలాబాద్, 3వ బెటాలియన్ ఇబ్రహీంపట్నం, 4వ బెటాలియన్ వరంగల్, 5వ బెటాలియన్ ములుగు, 6వ బెటాలియన్ కొత్తగూడెం, 7వ బెటాలియన్ నిజామాబాద్, 8వ బెటాలియన్ కొండాపూర్, 10వ బెటాలియన్ బీచ్‌పల్లి, 12వ బెటాలియన్ నల్గొండ, 13వ బెటాలియన్ మంచిర్యాల, 17వ బెటాలియన్ సిరిసిల్ల సిబ్బందితో ఎస్ డి ఆర్ ఎఫ్ బృందాలను ఏర్పాటు చేశారు. వీరికి నేషనల్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ సిబ్బందితో శిక్షణ ఇప్పించారు.కటక్ (ఒడిశా), ఆర్కోణం (తమిళనాడు) వడోదర (గుజరాత్), పూణే (మహారాష్ట్ర), విజయవాడ (ఆంధ్రప్రదేశ్ ) లోని ఎన్డిఆర్ఎఫ్ కేంద్రాలలో రెండు నెలల శిక్షణ పొందారు. శిక్షణ పొందిన టీజీఎస్పీ సిబ్బంది హుస్సేన్ సాగర్ లోని బోట్ క్లబ్ వద్ద ప్రదర్శన ఇచ్చారు. బాధితులు నీళ్లలో మునిగిపోయినప్పుడు, ఆపదలో చెప్పుకున్నప్పుడు వారిని రక్షించే ప్రయత్నాలను ప్రదర్శన ద్వారా చూపించారు. ఈ కార్యక్రమంలో శాంతి భద్రతల అడిషనల్ డిజిపి మహేష్ ఎం భగవత్, టిజిఎస్పి అడిషనల్ డీజీపీ సంజయ్ కుమార్ జైన్, యూసఫ్ గూడ బెటాలియన్ కమాండెంట్ మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# పదవీ విరమణ రోజూ 11 తీర్పులు

**● చరిత్ర సృష్టించిన జస్టిస్ ఓకా**

**న్యూఢిల్లీ, మే 23:** సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఎఎస్ ఓకా చరిత్ర సృష్టించారు. తన పదవీ విరమరోజు సాంప్రదాయాల్ని పక్కనపెట్టి పనే పరమావధి అని చేసి చూపించారు. ఎంతో ప్రేమ ఉన్న తన తల్లిని కోల్పోయి ఒక్క రోజు కూడా గడవగముందే కోర్టుకు హాజరయ్యారు. అంతేకాదు, ఏకంగా చివరి రోజున 11 తీర్పులు ఇచ్చారు. సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఓకా శుక్రవారం పదవీ విరమణ చేయబోతున్నారని బార్ అండ్ బెంచ్ ప్రకటించింది. దీనికి ముందు రోజు ముందు ఓకా తన తల్లి చనిపోవడంతో అంత్యక్రియలకు హాజరు కావడానికి ముంబైకి బయలుదేరి వెళ్లారు. ఒక్క రోజులోనే ఢిల్లీకి తిరిగివచ్చి కోర్టుకు హాజరయ్యారు. పదవీ విరమణ రోజున పని చేయకూడదనే సంప్రదాయాన్ని పక్కనపెట్టి జస్టిస్ ఓకా తన సాధారణ బెంచ్‌లో భాగంగా 11 తీర్పులు వెలువరించారు. తర్వాత చీఫ్ జస్టిస్ బిఆర్ గవాయ్‌తో కలిసి ఉత్సవ బెంచ్‌కి వెళ్లారు. ఈ వారం ప్రారంభంలో సుప్రీంకోర్టు న్యాయమూర్తి అయిన ఓకాకు సుప్రీంకోర్టు అడ్వకేట్స్ ఆన్ రికార్డ్ అసోసియేషన్ అభినందన సభ ఏర్పాటు చేసింది. ఆ సభలో జస్టిస్ ఓకా మాట్లాడుతూ చివరి రోజున పని చేయకూడదనే సంప్రదాయంతో తాను విభేదించనని సభా ముఖంగా ప్రకటించారు. పదవీ విరమణ చేసే న్యాయమూర్తి చివరి రోజున పని చేయకూడదనే సుప్రీంకోర్టులో అనుసరించే ఒక సంప్రదాయాన్ని నేను ఆమోదించను. ఆ సంప్రదాయాన్ని వదిలించు కోవడానికి మనకు కొంత సమయం పడుతుంది, కానీ కనీసం చివరి రోజున నేను రెగ్యులర్ బెంచ్‌లో కూర్చుని కొన్ని తీర్పులు ప్రకటించడంలో నాకు సంతృప్తి ఉందని ఆయన చెప్పారు.

# యధావిధిగా డిఎస్సీ, టెట్ పరీక్షలు

**● షెడ్యూల్ వాయిదాను తిరస్కరించిన సుప్రీం**

**న్యూఢిల్లీ, మే 23:** ఆంధ్రప్రదేశ్‌లో డీఎస్సీ, టెట్‌కు లైన్ క్లియర్ అయింది. ఇప్పటికే విడుదలైన డీఎస్సీ షెడ్యూల్ యథావిధిగా కొనసాగుతుందని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. టెట్, డీఎస్సీ పరీక్షల షెడ్యూల్ వాయిదా వేయాలని కోరుతూ అరుగురు అభ్యర్థులు సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. అభ్యర్థులు లేవనెత్తిన అంశాల్లో సరైన కారణాలు లేవని అభిప్రాయపడిన ధర్మాసనం పిటిషన్‌ను కొట్టివేసింది. ఏవైనా సమస్యలు ఉంటే హైకోర్టులోనే పిటిషన్ దాఖలు చేయాలని జస్టిస్ దీపాంకర్ దత్తా ధర్మాసనం సూచించింది. టెట్, డీఎస్సీ షెడ్యూల్ యథావిధిగా కొనసాగుతుందని ఆదేశాలు జారీ చేసింది. ఏపీలో మొత్తం 16,347 ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి ఆం ధ్రప్రదేశ్ పాఠశాల విద్యాశాఖ ఏప్రిల్ 20న నోటిఫికేషన్ జారీ చేసింది. జూన్ 6 నుంచి జులై 6 వరకు సీబీటీ– విధానంలో డీఎస్సీ పరీక్షలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.

# కేంద్రానికి భారీగా డివిడెండ్

**● 2.69 లక్షల కోట్ల రూపాయలు చెల్లించనున్న ఆర్‌బిఐ**

**ముంబై, మే 23:** కేంద్రంలోని మోదీ సర్కారుకి ఆర్‌బిఐ భారీగా నజరానా ఇస్తోంది. ఏకంగా కేంద్రానికి రూ. 2.69 లక్షల కోట్ల డివిడెండ్ రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఇవ్వబోతోంది. 2025 ఆర్థిక సంవత్సరానికి గాను ఈ 2.69 లక్షల కోట్ల రూపాయల రికార్డు డివిడెండ్‌ను చెల్లించనుంది. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కేంద్రానికి రూ. 2,68,590.07 కోట్ల మిగులును బదిలీ చేయడానికి శుక్రవారం ఆమోదం తెలిపింది. కాగా, ఇటీవల కేంద్రం ప్రకటించిన యూనియన్ బడ్జెట్‌లో ఆర్‌బీఐ సహా ప్రభుత్వ రంగ బ్యాంకుల డివిడెండ్ల రూపంలో కేంద్ర ఖజానాకు రూ.2.56 లక్షల కోట్లు సమకూరుతాయని కేంద్ర ప్రభుత్వం అంచనా వేసింది. అయితే, ఇప్పుడు ఒక్క ఆర్‌బిఐనే అంచనాకు మించి డివిడెండ్ కేంద్రానికి చెల్లిస్తోంది.ఆర్‌బిఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా అధ్యక్షతన, భారత రిజర్వ్ బ్యాంక్ సెంట్రల్ బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్ 616వ సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు.

# టీటీడీ ధర్మకర్తల మండలి ఎక్స్ అఫిషియో సభ్యునిగా దివాకర్ రెడ్డి ప్రమాణం

**తిరుమల మే 23:** టీటీడీ ధర్మకర్తల మండలి ఎక్స్ అఫిషియో సభ్యునిగా తుడా చైర్మన్ దివాకర్ రెడ్డి శుక్రవారం ప్రమాణస్వీకారం చేశారు. శ్రీవారి ఆలయంలోని బంగారు వాకిలి వద్ద టీటీడీ అదనపు ఈవో సీహెచ్ వెంకయ్య చౌదరి వీరి చేత ప్రమాణ స్వీకారం చేయించారు. దివాకర్ రెడ్డి శ్రీవారిని దర్శించుకున్న అనంతరం రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు.

## శనివారం రోజున గౌరవ వర్ధన్నపేట శాసనసభ్యులు నాగరాజు పర్యటన వివరాలు

**హన్మకొండ జిల్లా...** ఉదయం 09:30 గం.లకు 44వ డివిజన్ పరిధిలోని కడిపికొండ రాజీవ్ గృహకల్ప నందు 48లక్షల రూపాయల నిధులతో రోడ్డు %ం% డ్రైనేజ్ శంకుస్థాపన చేయనున్నారు..ఉదయం 10:00 గం.లకు 44వ డివిజన్ లోని మెస్పా భవానికి 41.5 లక్షల రూపాయల నిధులతో భవన మరమ్మతులు %ం% ప్రహరీ గోడ నిర్మాణం కోసం శంకుస్థాపన చేయనున్నారు..ఉదయం 11:00 గం.లకు 43వ డివిజన్ పరిధిలోని లక్ష్మీపురం గ్రామం నందు డివిజన్ పరిధిలో 15కోటి 63లక్షల రూపాయల నిధులతో సీసీ రోడ్డు డ్రైనేజ్ పనులకు శంకుస్థాపన చేయనున్నారు.... మధ్యాహ్నం 01:00 గం.లకు వర్ధన్నపేట టౌన్ లో జూనియర్ కళాశాల భవన భూమి పూజ కార్యక్రమంలో పాల్గొంటారు...మధ్యాహ్నం 03:00 గం.లకు ఐట్టుపల్లి %ం=% ప్రైమ్ స్కూల్ నందు కాజీపేట, ఐనవోలు మండలాల ఉపాధ్యాయుల 5 రోజుల శిక్షణ ముగింపు కార్యక్రమంలో పాల్గొంటారు....కావున పై కార్యక్రమాలలో ఆయా డివిజన్ల, మండల, గ్రామాల పరిధిలోని ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, రాష్ట్ర, జిల్లా, మండల, డివిజన్, గ్రామ, వివిధ అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు పాల్గొనవలసిందిగా కోరుతున్నాము..

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# చిన్న గల్లీలు...పెద్ద ప్రమాదాలు !


వేసవి అనగానే ఎక్కడో ఒకచోట పెద్ద అగ్నిప్రమాదం అన్నది చూస్తూనే ఉన్నాం. గత నాలుగైదేళ్ల అనుభవాలు చూస్తే, అగ్నిప్రమాదాలు జరగడం సర్వసాధారణంగా మారింది. అప్పటికప్పుడు సహాయక చర్యలు తీసుకోవడం మినహా పెద్దగా ముందస్తు చర్యలు శూన్యం. ఇకపోతే ప్రమాదాలు మానవ తప్పిదాలే అన్నది తెలుసుకోవాలి. ఇందులో ప్రభుత్వాన్ని దోషిగా నిలబెట్టలేం. కాకపోతే ప్రమాదాలకు కారణాలను వెతికి నివారణ చర్యలు సూచించాల్సింది ప్రభుత్వమే. నిబంధనల ఉల్లంఘనలు, మౌలిక లోపాలు, భద్రత పట్ల నిర్లక్ష్యం వంటి పలు అంశాల పర్యవసానమే ప్రమాదాలకు కారణమని గుర్తించాలి. ఈ విపత్తుల విష వలయం నుండి బయటపడాలంటే, మన నగరాలు ఎందుకు అగ్నికి ఆహుతవుతున్నాయో సమగ్రంగా విశ్లేషించి, భవనాలను నిర్మించే, నియంత్రించే, నివసించే విధానంలో సమూల మార్పులు తీసుకురావాలి. అయితే ఎక్కువ ప్రమాదాలు చెత్తా చెదారం, పాతభవనాలు, గ్యాస్ పేలుళ్లు, ప్లాస్టిక్ సామాన్య గోడౌన్లలోనే జరుగుతున్నాయి. దీనికి కేవలం ప్రజల నిర్లక్ష్యంగానే చూడాలి. హైదరాబాద్ గుల్జార్ హౌజ్‌లో ఇటీవల సంభవించిన ఘోర అగ్ని ప్రమాదం, ఎనిమిది మంది చిన్నారులతో సహా పదిహేడు నిండు ప్రాణాలను బలిగొంది. ఇది కేవలం వారి తప్పిదమే కారణమని తెలుసుకోవాలి. ప్రమాదం జరిగినప్పుప్పుడు అగ్నిమాపక సిబ్బంది వెళ్లడానికి కూడా వీలులేని ఇరుకు మెట్లను చూడవచ్చు. వేగంగా విస్తరిస్తున్న పట్టణ ప్రాంతాలు అగ్ని ప్రమాదాలకు కేంద్రాలుగా ఎలా మారుతున్నాయో ఈ దుర్ఘటన మరోసారి స్పష్టం చేసింది. వ్యవస్థీకృత లోపాలు, మౌలిక సదుపాయాల కొరత, సమిష్టి బాధ్యతలో ఉన్న వైఫల్యాల కారణంగా పదే పదే ప్రమాదాలు సంభవిస్తున్నాయనడానికి ఇది నిదర్శనం. ఇలాంటి ప్రమాదాలు యాదృచ్ఛికంగా జరిగినా, ఇందులో పొరపాట్లు కూడా ఇమిడి ఉన్నాయి. ప్రమాదం జరిగినప్పుడు వెళ్లడానికి వీలు లేనంత ఇరుకుగా మెట్ల మార్గాలు ఉంటున్నాయి. వీటిపై మళ్లీ పై అంతస్థులు అనధికారికంగా నిర్మిస్తున్నారు. ఇలాంటివి నిరోధించే వీలుంది. ఇలాంటి భవనాలను గుర్తించి అధికారులు చర్యలు తీసుకోవచ్చు. నిప్పు రవ్వలు మంటలు చెలరేగడానికి ముఖ్య కారణాలు చూస్తే నివసిస్తున్న వారి నిర్లక్ష్యం కనిపిస్తుంది. భవనాల్లో ఎప్పుడో వేసిన విద్యుత్ తీగలు వేలాడుతుంటాయి. నాసిరకం విద్యుత్ వైరింగ్, నిర్వహణ సరిగా లేని పాత వ్యవస్థలు, వాటిపై అధిక లోడు పడేలా ఎసిలు, ఫ్రిజ్‌లు, ఇతర గృహోపకరణాలు ఉపయోగించడం చూడవచ్చు. తాత్కాలిక మరమ్మతులతో షార్ట్ సర్క్యూట్లు, వైరింగ్ కాలిపోవడానికి ప్రధాన కారణాలుగా తెలుస్తోంది. ముఖ్యంగా పురాతన భవనాలలో, నిబంధనలకు విరుద్ధంగా విస్తరించిన నిర్మాణాలలో ఈ సమస్య తీవ్రంగా ఉంటోంది. ఇది నివాస, వాణిజ్య స్థలాలను క్షణంలో అంటుకునే పదార్థాలుగా మారుస్తుంది. వంట గ్యాస్ సిలిండర్ల లీకేజీలు, లోపభూయిష్టమైన రెగ్యులేటర్లు, గ్యాస్ పైప్‌లైన్లు కూడా ప్రమాదకరమే. సులభంగా మంటలు అంటుకునే పెయింట్లు, రసాయనాలు, ప్లాస్టిక్ వంటి వాటిని అజాగ్రత్తగా నిల్వ చేయడంతో పాటు మనుషుల నిర్లక్ష్యం కూడా ఇటువంటి ప్రమాదాలకు తోడవుతున్నాయి. అజాగ్రత్తగా వదిలేసిన సిగరెట్లు, వంట చేసేటప్పుడు శ్రద్ధ వహించకపోవడం, సరిగా పర్యవేక్షించకుండా హీటింగ్ పరికరాలు వాడటం వంటివి చిన్నగా మొదలై పెద్ద విపత్తులుగా రూపాంతరం చెందుతాయి. కనీస భద్రతా వ్యవస్థలు లేని ప్రదేశాలలో ఈ లోపాలు ప్రాణాంతకంగా మారతాయి. ప్రధానంగా లోడును పట్టించు కోకుండా ఉపయోగించే విద్యుత్ కారణంగా వైర్లు తగలబడి ప్రమాదాలకు దారితీస్తున్నాయి. పాతబస్తీ లాంటి చోట వాణిజ్య, నివాస స్థలాలు పక్కపక్కనే ఉండటం, ఒకే భవనాన్ని వివిధ అవసరాలకు వినియోగించడం అగ్ని ప్రమాదాలకు కారణంగా చూడాలి. హైదరాబాద్ పాతబస్తీ తిరిగి చూస్తే...ఇరుకైన వీధులు, ఒకదానికొకటి ఆనుకుని ఉండే భవనాలతో అస్తవ్యస్థంగా ఉంటాయి. ఇక్కడ గల్లీలు కూడా ఇరుకుగా ఉండి రాకపోకలకు ప్రతిబంధకంగా ఉన్నాయి. దీనికితోడు దొంగకరెంట్ వాడకం కూడా ఎక్కువే. ఓవర్‌లోడ్ అయిన ఎలక్ట్రికల్ సాకెట్లు, అడ్డంగా ఉన్న మెట్ల మార్గాలు వంటి చిన్న చిన్న భద్రతా లోపాలను ఒక పెద్ద ప్రమాదం జరిగే వరకు పట్టించుకోని ధోరణి ఎక్కువగా ఉంటుంది. ఇవన్నీ సవరించాల్సి ఉంది. ఇలాంటి వీధుల్లో ఆధునిక అగ్నిమాపక వాహనాలు, రెస్క్యూ పరికరాలు సంఘటనా స్థలానికి చేరుకోవడానికి, పనిచేయడానికి అనువుగా ఉండడం లేదు.



దీంతో ఏదైనా ప్రమాదం జరిగినప్పుడు సకాలంలో వాహనాలు చేరుకున్నా..గల్లీల్లో వెళ్లలేక పోవడంతో అవి పెద్ద ప్రమాదాలుగా మారుతున్నాయి. మంటలను నియంత్రించ లేక పోతున్నారు. అక్రమ నిర్మాణాలతో పాటు ఆక్రమణలు కూడా పాతబస్తీలో ఎక్కువే. ప్రమాదాలు జరిగితే ప్రాణాలను కాపాడే అవకాశాలను తక్కువేనని గుల్జార్ హౌజ్ ప్రమాదం గుర్తు చేసింది. ఎందుకంటే అక్కడ ఇరుకైన భవనంలో ఈ ప్రమాదం జరిగింది. కేవలం పొగతో ఊపిరాడ్ సగం జనం చచ్చారు. ప్రజలు తమకున్న చిన్న ఇంటిపై మరో అంతస్తు నిర్మించుకుంటున్నారు. మనిషి దూరేంత సందులో మెట్లు కడుతున్నారు. ఇలా చేయడం వల్ల ప్రమాదాలను నిరోధించలేక పోతున్నారు. అనేక భవనాలు, ముఖ్యంగా పెద్ద నివాస, వాణిజ్య సముదాయాలు కూడా, సరైన అగ్నిమాపక అనుమతులు లేకుండా లేదా కాలం చెల్లిన భద్రతా వ్యవస్థలతో పనిచేస్తున్నాయి. అంతేకా కుండా, అగ్నిప్రమాదాల పట్ల ప్రజలకు అవగాహన లేకపోవడం కూడా ప్రమాదాల తీవ్రతను పెంచుతున్నాయి. వాణిజ్య, నివాస, పారిశ్రామిక, ప్రభుత్వ భవనాలకు తప్పనిసరిగా నిర్ణీత కాల వ్యవధిలో అగ్నిప్రమాదాలకు సంబంధించి ఆడిట్‌లు నిర్వహిం చాలి. భవనాల యజమానులు, ఆపరేటర్లు, నిర్వాహకులు తమ ప్రాంగణాలలో అగ్ని ప్రమాదాలపట్ల అప్రమత్తంగా ఉండేలా ప్రమాణాలను పాటించే బాధ్యతను చట్టపరంగా చేయగలగాలి. విద్యుత్ వ్యవస్థలు, అగ్నిమాపక పరికరాలు, అత్య వసర నిష్క్రమణ మార్గాలను క్రమం తప్పకుండా తనిఖీ నిర్వహణ చేయడం విధిగా మారాలి. ప్రమాదం జరిగినప్పుడు సురక్షితంగా ఎలా బయటపడాలి వంటి విషయాలపై ప్రజలకు అవగాహన కల్పించాలి. ముఖ్యంగా పాతబస్తీలో జరిగిన ఈ ఘటనతో నగరం లో అనేక చోట్ల ఇలాంటి ఇరుకైన భవనాల కోసం అసవరమైతే డెమో నిర్వహంచాలి. నిరంరాయంగా ప్రజలను అప్రమత్తం చేసేలా అధికారులు తనిఖీలు నిర్వహించడం కూడా అవసరమే. ఇది ఒక్క పాతబస్తీకే పరిమితం కారాదు. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో

---

# ఉగ్రవాదుల ఉత్పత్తి కేంద్రం పాకిస్థాన్



- అక్కడి ప్రభుత్వం,ఆర్మీ పెంచి పోషిస్తున్నాయి
- నెదర్లాండ్స్ పర్యటనలో విదేశాంగ మంత్రి జైశంకర్

**న్యూఢిల్లీ,మే 23:** దశాబ్దాలుగా ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తున్న పాకిస్థాన్ ఘటన జరిగిన ప్రతిసారీ తమకేమీ తెలియదన్నట్లు నటిస్తున్నదని భారత విదేశీ వ్యవహారాల శాఖ మంత్రి ఎస్.జైశంకర్ మండిపడ్డారు. తమ నేలపై ఉగ్రవాదం లేదంటూ పాకిస్థాన్ చేస్తున్న ప్రకటనలను ఆయన ఖండించారు. ఉగ్రవాదాన్ని పెంచి పోషించడంలో పాకిస్థాన్ ప్రభుత్వంతోపాటు ఆ దేశ సైన్యం కీలక పాత్ర పోషిస్తున్నాయని తెలిపారు. యూరప్‌తో ద్వైపాక్షిక సంబంధాలను బలోపేతం చేసుకోవడంలో భాగంగా నెదర్లాండ్స్‌లో మంత్రి జై శంకర్ పర్యటిస్తున్నారు. ఈ నేపథ్యంలో స్థానిక మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో మంత్రి జై శంకర్ ఈ వ్యాఖ్యలు చేశారు. ఇంకా ఆయన ఏమన్నారంటే.. ఐక్యరాజ్య సమితి విడుదల చేసిన జాబితాలోని ఉగ్రవాదులంతా పాకిస్థాన్‌లోనే ఉన్నారన్నారు. వారంతా పెద్దపెద్ద నగరాల్లో నివసిస్తున్నారని చెప్పుకొచ్చారు. అక్కడి నుంచే వారు ఈ ఉగ్రవాద చర్యలకు పాల్పడుతున్నారన్నారు. వారి చిరునామాలే కాదు.. ఎవరెవరితో వారు సంబంధాలు నెరుపుతున్నారో కూడా పాక్ ప్రభుత్వానికి తెలు సని వెల్లడించారు. అంతేకాదు వారంతా పట్టపగలు పాకిస్థాన్‌లో బహిరంగంగా తిరుగుతున్నారంటూ మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా భారతదేశ వైఖరిని ఈ సందర్భంగా ఆయన పునరుద్ఘాటించారు. ఈ విషయంలో భారత్ ఒక ఖచ్చితమైన ముగింపును మాత్రం కోరుకుంటుందన్నారు. తమకు పాకిస్థాన్‌పై ఆగ్రహం లేదని.. కానీ ఉగ్రవాదంపై ఉందని కేంద్ర మంత్రి స్పష్టం చేశారు. పాకిస్థాన్‌లో లెక్కలేనన్ని ఉగ్రవాద స్థావరాలు ఉన్నాయని ఈ సందర్భంగా తెలిపారు. అలాంటి పాకిస్థాన్.. తమ దేశానికి ఉగ్రవాదంతో ఎటువంటి సంబంధం లేదంటూ చెప్పడం మూర్ఖత్వమే అవుతుందన్నారు. ఇరు దేశాల మధ్య కాల్పులు విరమణ ఒప్పందం ప్రస్తుతం కొనసాగుతుందని చెప్పారు. పాకిస్థాన్ నుంచి ఉగ్రవాదం ఇదే రీతిగా కొనసాగితే.. ఆ తర్వాత భారత్ నుంచి ఎదురయ్యే పరిణామాలను ఆ దేశం తప్పక ఎదుర్కోవాల్సి ఉంటుందని కేంద్ర మంత్రి జై శంకర్ హెచ్చరించారు. అలాగే భారత్‌కు ఉగ్రవాదం, జమ్మూకాశ్మీర్ అంశాలు వేర్వేరని స్పష్టం చేశారు. ఉగ్రవాదం అనేది స్వతంత్రమైనది. అదే విధంగా పూర్తిగా ఆమోదయోగ్యం కాని అంతర్జాతీయ నేరమన్నారు. దీన్ని ఎట్టి పరిస్థితుల్లో క్షమించకూ దదని ఆయన పేర్కొన్నారు. జమ్మూ కాశ్మీర్‌లోని పర్యాటక రంగాన్ని ఉగ్రవాదులు లక్ష్యంగా చేసుకున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. మరోవైపు భారత్, పాకిస్థాన్‌ల మధ్య మధ్యవర్తిత్వానికి నెరపడానికి అమెరికా దేశాధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ముందుకు వచ్చినట్లు వస్తున్న వార్తల్లో నిజం లేదన్నారు.

## మరోమారు నోరు పారేసుకున్న పాక్ సైన్యం

- ఉగ్రవాదుల తరహాలో భారత్‌కు హెచ్చరికలు
- సింధూ నీటిని ఆపేస్తే..మీ ఊపిరి నిలిపేస్తామంటూ ప్రేలాపనలు
- పాక్ ఆర్మీ ప్రతినిధి లెఫ్టినెంట్ జనరల్ అహ్మద్ షరీఫ్ తాజా వ్యాఖ్యలు

**ఇస్లామాబాద్,మే 23:** భారత్‌ను ఉగ్రవాదులు ఎలా రెచ్చగొట్టేలా మాట్లాడుతున్నారో.. అదే తరహాలో పాక్ మిలటరీ అధికారులు సైతం వ్యాఖ్యలు చేస్తున్నారు. ఉగ్రవాదుల భాషనే అక్కడి సైనికాధికారులు ఉపయోగిస్తున్నారు. తాజాగా పాకిస్థాన్ మిలటరీ ప్రతినిధి లెఫ్టినెంట్ జనరల్ అహ్మద్ షరీఫ్ చౌదరి అదే రీతిలో వ్యవహరించారు. భారత్‌పై ఆగ్రహాన్ని ఆయన తన మాటల్లో వ్యక్తపరిచారు. గురువారం పాకిస్థాన్‌లోని ఒక యూనివర్సిటీలో అహ్మద్ షరీఫ్ చౌదరి ప్రసంగిస్తూ.. మీరు మా నీటిని నిలిపి వేస్తే.. మేము మీ ఊపిరిని ఆపేస్తామంటూ భారత్‌కు వ్యతిరేకంగా కీలక వ్యాఖ్యలు చేశారు. అయితే ఈ వ్యాఖ్యలు దాదాపుగా లష్కరే తోయిబా చీఫ్ హాఫీజ్ సయీద్ చేసిన వ్యాఖ్యలను పోలి ఉన్నాయి. పాక్ మిలటరీ ప్రతినిధి చేసిన ఈ వ్యాఖ్యలు భారత్‌ను బెదిరించినట్లుగా ఉందనే ఓ చర్చ సైతం సాగుతోంది. పహల్గాం ఉగ్రదాడి అనంతరం పాకిస్థాన్‌కు వ్యతిరేకంగా భారత్ తీసుకున్న అతిపెద్ద నిర్ణయాల్లో సింధూ జలాల ఒప్పందాన్ని నిలిపివేయడం ఒకటి. ఈ నిర్ణయం తీసుకున్న అనంతరం ఇదే రీతిలో దాదాపుగా ఇదే తరహాలో లష్కరే తోయిబా చీఫ్ స్పందించిన విషయం విదితమే. పహల్గాంలో ఉగ్రదాడి జరిగిన సరిగ్గా నెల రోజులకే పాకిస్థాన్ మిలటరీ ప్రతినిధి అహ్మద్ షరీఫ్ చౌదరి ఈ తరహా వ్యాఖ్యలు చేయడం గమనార్హం. మరోవైపు ఆయన చేసిన ఈ వ్యాఖ్యలకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. భారత్, పాకిస్థాన్‌ల మధ్య ఉద్రిక్తతల నేపథ్యంలో దాయాదితో చేసుకున్న సింధూ జలాల ఒప్పందం అమలును నిలిపివేయాలని న్యూదిల్లీ నిర్ణయించుకున్న విషయం తెలిసిందే. దీనిపై పాక్ నేతలు స్పందిస్తూ పలుమార్లు భారత్‌పై అనుచిత వ్యాఖ్యలు చేశారు. తాజాగా పాకిస్థాన్ సైనిక ప్రతినిధి లెఫ్టినెంట్ జనరల్ అహ్మద్ షరీఫ్ చౌదరి మాట్లాడుతూ భారత్‌పై ప్రేలాపనలు పేలారు. పాక్‌లోని ఓ విశ్వవిద్యాలయంలో జరిగిన కార్యక్రమంలో అహ్మద్ షరీఫ్ ప్రసంగిస్తూ..'భారత్ మాకు వచ్చే నీటిని అడ్డుకుంటే అక్కడి ప్రజల ఊపిరి ఆపేస్తాం. సింధూ నదిలో జలాలకు బదులుగా వారి రక్తం పారుతుంది' అని అన్నారు. ఆయన వ్యాఖ్యలను అఫ్ఘాన్ మాజీ పార్లమెంట్ సభ్యురాలు మరియం సోలైమాంఖిల్ తీవ్రంగా ఖండించారు. దేశానికి చెందిన ఓ సైనికాధికారి ఇలా మాట్లాడటం సరైన చర్య కాదని అన్నారు. లష్కరే తయ్యిబా చీఫ్ హాఫీజ్ సయీద్ సింధూ నది గురించి మాట్లాడుతూ ఇలాంటి వ్యాఖ్యలే చేశారని అన్నారు. 'కశ్మీర్‌లో డ్యాం నిర్మించడం ద్వారా పాక్‌కు నీళ్లు ఆపేస్తామని మీరంటున్నారు. పాక్‌ను నాశనం చేయాలని, చైనా-పాకిస్థాన్ ఆర్థిక నడవా ప్రణాళికలను విఫలం చేయాలని కోరుకుంటున్నారు. కానీ మీరు నీళ్లు ఆపేస్తే.. నదుల్లో మళ్లీ రక్తం పారుతుంది' అని అతడు అన్నాడని గుర్తు చేశారు. పాక్ అధికారులు అక్కడి ఉగ్రవాదుల స్క్రిప్ట్‌ను చదువుతున్నట్లు ఉందని పేర్కొన్నారు. 1960ల్లో భారత్, పాక్ మధ్య సింధూ నదీ జలాల ఒప్పందం కుదిరిన సంగతి తెలిసిందే. ఉగ్రదాడి దృష్ట్యా దీని అమలును న్యూదిల్లీ నిలిపివేసింది. ఇది దాయాదికి కంటిమీద కునుకులేకుండా చేస్తోంది. దీంతో పాక్ నేతలు భారత్‌పై తీవ్ర విమర్శలు చేస్తున్నారు. పాక్ మాజీ విదేశాంగ మంత్రి భిలావల్ భుట్టొ , పాక్ రక్షణ మంత్రి సైతం ఇటీవల ఈ విషయంలో భారత్‌పై నోరు పారేసుకున్నారు. సింధూ నది తమదేనని, ఆ నాగరికతకు నిజమైన సంరక్షకులం తామేనంటూ భారత్‌పై అక్కసు వెళ్లగక్కారు. గతంలో లష్కరే తయ్యిబా ఉగ్రవాది సైతం ఇవే వ్యాఖ్యలు చేయడం గమనార్హం. ఏప్రిల్ 22వ తేదీ పహల్గాంలో పర్యాటకులే లక్ష్యంగా ఉగ్రవాదులు కాల్పులు జరిపారు. ఈ కాల్పుల్లో 26 మంది మరణించారు. సీమాంతర ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తున్న పాకిస్థాన్.. ఈ ఘటన వెనుక ఉందనేందుకు కీలక సాక్ష్యాధారాలను భారత్ సంపాదించింది. దీంతో ఆ మరునాడే సింధూ జలాల ఒప్పందాన్ని నిలిపివేస్తున్నట్లు భారత్ ప్రకటించింది. అంతేకాదు.. నీరు, రక్తం ఒకేసారి ప్రవహించవంటూ భారత్ కీలక వ్యాఖ్యలు చేసింది. భారత్ తీసుకున్న ఈ నిర్ణయంపై లష్కరే తోయిబా చీఫ్ హాఫీజ్ సయీద్ తన అక్కసును వెళ్లగక్కిన సంగతి తెలిసిందే. ఆ క్రమంలో అతను సైతం ఇవే వ్యాఖ్యలు చేశారు. కాగా, 2008లో



## రష్యాకు అజిత్ దోవల్ ఉద్రిక్తతల వేళ తెరపైకి రెండు కారణాలు



**రష్యా :**ఆపరేషన్ సిందూర్ తో భారత్ పాక్ మధ్య ఉద్రిక్తతలు నెలకొన్న సంగతి తెలిసిందే. ప్రస్తుతం కాల్పుల విరమణ అంగీకారంతో కాస్త సైలెంట్ గా ఉన్నప్పటికీ.. అది తుపా ను ముందు ప్రశాంతతే అనే కామెంట్లూ వినిపిస్తున్నాయి! ఈ నేపథ్యంలో భారత జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్ రష్యా పర్యటన విషయం తెరపైకి వచ్చింది. ఇందుకు రెండు కారణాలున్నాయని అంటున్నారు.అవును... అజిత్ దోవల్ వచ్చే వారం రష్యాలో పర్యటించనున్నట్లు తెలుస్తోంది. మే 27 నుంచి 29 వరకూ భద్రతా వ్యవహారాల ఉన్నతస్థాయి ప్రతినిధుల 13వ అంతర్జాతీయ సమావేశం జరగనున్న నేపథ్యంలో.. ఈ సమావేశంలో పాల్గొనేందుకు అజిద్ దోవల్ మాస్కోకు వెళ్లనున్నట్లు తెల్లుస్తోంది. దీంతోపాటు మరోకారణం కూడా ఉందని తెలుస్తోంది.ఇందులో భాగంగా... రష్యా వద్ద పెండింగ్ లో ఉన్న ఎస్-400 ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థల ముందస్తు డెలివరీ అంశంపై చర్చించనున్నారని అంటున్నారు. ఈ మేరకు జాతీయ మీడియాలో కథనాలొస్తున్నాయి. వాస్తవానికి రష్యా నుంచి ఐదు ఎస్-400 క్షిపణి వ్యవస్థలను కొనుగోలు చేసేందుకు 2018లోనే భారత్ ఒప్పందం చేసుకొంది.రూ.35 వేల కోట్ల విలువ గల ఈ డీల్ అనంతరం ఇప్పటివరకూ మూడు ఎస్-400 వ్యవస్థలు భారత్ కు చేరుకోగా.. మిగిలిన వాటిని వచ్చే ఏడాది ఆగస్టు నాటికి అందించే అవకాశాలున్నట్లు ఆపరేషన్ సిందూర్ సమయంలోనూ వార్తలొచ్చాయి! అయితే... అంతకంటే ముందుగానే మిగిలిన రెండు వ్యవస్థలను డెలివరీ చేసేలా దోవల్ మాస్కోతో చర్చించనున్నట్లు చెబుతున్నారు!కాగా... ఇటీవల భారత్ చేపట్టిన ఆపరేషన్ సిందూర్ సమయంలో పాక్ ఆటలను ఎస్-400 గగనతల రక్షణ వ్యవస్థ కట్టించిన సంగతి తెలిసిందే. ఈ సమయంలో.. పాక్ ప్రయోగించిన డ్రోన్లు, క్షిపణులను ఎస్-400 వ్యవస్థ విజయవంతంగా నిలువరించగలిగింది.. వాటిని నిర్వీర్యం చేయగలిగింది. దీంతో.. భారత్ ముందు సాగలేదు

## బెయిల్ తో గ్యాంగ్ రేలిప్ నిందితుల సంబరాలు



**కర్ణాటక:**కర్ణాటకలో సభ్యసమాజం తలదించుకునే సంఘటన చోటుచేసుకుంది! ఒక మహిళపై సామూహిక అత్యాచారానికి పాల్పడి, కొన్ని నెలలు జైల్లో ఉన్న అనంతరం బెయిల్ పై విడుదలైన నిందితులు చేసిన పని తీవ్ర చర్చనీయాంశంగా మారింది. జైలు నుంచి బయటకు వచ్చిన నిందితులు రోడ్లపై విజయోత్సవ ర్యాలీ తరహాలో వాహనాలపై వెళ్తూ హల్ చల్ చేశారు. దీంతో.. దీనిపై తీవ్ర విమర్శలు వస్తున్నాయి!అవును... 2024 జనవరిలో తన పై కొంతమంది వ్యక్తులు సామూహిక అత్యాచారానికి పాల్పడ్డారని ఓ మహిళ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఓ ప్రైవేట్ హోటల్ లో తన స్నేహితుడితో ఉండగా.. నిందితులు దౌర్జన్యంగా గదిలోకి చొరబడి, తనను సమీపంలోని అడవిలోకి లాక్కెళ్లి అత్యాచారం చేసినట్లు ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై పోలీసులు విచారణ చేపట్టారు.ఈ క్రమంలో మొత్తం 19 మందిని అరెస్ట్ చేశారు. వీరిలో ఏడుగురిని ప్రధాన నిందితులుగా పేర్కొన్నారు! ఈ క్రమంలో నిందితుల్లో 12 మంది పది నెలల క్రితం విడుదలవ్వగా.. ఏడుగురు ప్రధాన నిందితులకు మాత్రం ఇటీవలే బెయిల్ లభించింది. దీంతో.. బెయిల్ పై బయటకు వచ్చిన నిందితులు రోడ్లపై ర్యాలీగా వెళ్తూ హల్ చల్ చేశారు. దీనికి సంబంధించిన వీడియో నెట్టింట వైరల్ గా మారింది.నిందితులు బెయిల్ పై బయటకు రావడంతో వారి స్నేహితులు ఇలా స్వాగత ఏర్పాట్లు చేసినట్లు తెలుస్తోంది. ఈ సందర్భంగా... కార్లు, బైకులపై స్పీడుగా వెళ్తూ, బిగ్గరగా మ్యూజిక్ ప్లే చేస్తూ, అరుస్తూ వారు వేడుక చేసుకున్నారు. దీనిపై స్పందించిన నెటిజన్లు వారి తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వీరిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.


## అండమాన్ నికోబార్ గగనతలం మూసివేత..



**అండమాన్ :**అండమాన్ నికోబార్ దీవుల చుట్టూ ఉన్న ప్రాంతంలోని గగనతలాన్ని మే 23, 24 మధ్య మూడు గంటల పాటు మూసి వేస్తు న్నట్లు భారత్ ప్రకటించింది. ఈ సమ యంలో ఏ పౌర విమానమూ ఈ గగన తలాన్ని ఏ ఎత్తులోనూ ఉపయోగి ంచకూ డదని స్పష్టం చేసింది. ఈ మేరకు భారత అధికారులు జారీ చేసిన నోటీస్ టు ఎయిర్ మెన్ (ఎన్.ఓ.టీ.ఏ.ఎం) తెలిపింది.అవును... అండమాన్ నికోబార్ గగనతలం మూసివేస్తున్నట్లు సంబంధిత అధికారులు తెలిపారు. ఇందులో భాగంగా... మే 23-24 తేదీల్లో ఈ ప్రాంతంలో భారత క్షిపణి పరీక్షలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఈ రెండు రోజుల్లోనూ ఉదయం 7 గంటల నుంచి మూడు గంటల పాటు క్షిపణి పరీక్షలు నిర్వహించే అవకాశం ఉందని వెల్లడించారు.వాస్తవానికి అండమాన్ నికోబార్ దీవుల ప్రాంతాన్ని భారత్ తన క్షిపణి పరీక్షల కోసం తరచూ ఉపయోగించుకుంటోంది. ఇందులో భాగంగా.. ఈ ఏడాది జనవరిలో సాల్వో మోడ్ లో బ్రహ్మోస్ సూపర్ సోనిక్ క్షిపణిని పరీక్షించింది. గత ఏడాది ఏప్రిల్ లోనూ బాలిస్టిక్ క్షిపణిని.. 2022 మార్చిలో బ్రహ్మోస్ క్షిపణిని విజయవంతంగా పరీక్షించింది.
కాగా.. పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా పాక్, పీవోకే లోని ఉగ్రస్థావరాలపై భారత్ క్షిపణులను ప్రయోగించిన సంగతి తెలిసిందే. అవి ఫుల్ సక్సెస్ రేటుతో లక్ష్యాలపై దాడి చేశాయి. దీంతో.. ఇరుదేశాల మధ్య తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఈ నేపథ్యంలో.. భారత్ పెద్ద ఎత్తున ఆయుధాలను సమకూర్చుకుంటున్నట్లు చెబుతున్నారు.ఇదే సమయంలో.. స్వదేశీ ఆయుధాల తయారీని వేగవంతం చేసింది. ఈ క్రమంలోనే.. పలు క్షిపణి పరీక్షలను సైతం నిర్వహించనుంది. ఇందులో భాగంగానే... ఈ నెల 23-24 తేదీల్లో అండమాన్ నికోబార్ దీవుల గగనతలాన్ని మూసివేస్తున్నట్లు ప్రకటించింది.

## హైదరాబాద్‌లో తొలి కరోనా కేసు నమోదు

**హైదరాబాద్:**రాష్ట్రంలో మొట్టమొదటి కరోనావైరస్ కేసు నమోదు కావడంతో ఒక్కసారిగా కలకలం రేగింది. హైదరాబాద్‌లోని కూకట్‌పల్లి ప్రాంతంలో ఒక వైద్యుడికి ఈ వైరస్ పాజిటివ్‌గా నిర్ధారణ అయినట్లు సమాచారం. రాష్ట్రంలో తొలి కరోనా కేసు నమోదు కావడంతో ప్రభుత్వం అప్రమత్తమైంది.తొలి కేసు నమోదు కావడంతో, అధికారులు వెంటనే ఆ వైద్యుడిని ఐసోలేషన్‌కు తరలించారు. అంతేకాకుండా, ఆయనతో సన్నిహితంగా మెలిగిన వారిని గుర్తించే ప్రక్రియను ముమ్మరం చేశారు. కూకట్‌పల్లి ప్రాంతంలో ప్రజలు మరింత అప్రమత్తంగా ఉండాలని, వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని, అనవసరంగా బయట తిరగవద్దని అధికారులు సూచిస్తున్నారు. ఈ పరిణామం రాష్ట్రంలో కరోనా నియంత్రణ చర్యలను మరింత పటిష్టం చేయడానికి దారితీసింది. ప్రజలు భయాందోళనలకు గురికాకుండా, ప్రభుత్వ మార్గదర్శకాలను పాటించాలని వైద్య ఆరోగ్య శాఖ విజ్ఞప్తి చేస్తోంది.మరోవైపు ఏపీలో కూడా తొలి కేసు నమోదైంది. వైజాగ్‌లో తొలి కేసు నమోదైనట్టు అధికారులు తెలిపారు. నగరంలోని పిఠాపురం కాలనీకి చెందిన 28 ఏళ్ల మహిళకు కోవిడ్ నిర్ధారణ కావ డంతో ఆరోగ్య శాఖ అప్రమ త్తమైంది. ప్రస్తుతం ఆమె ఆరోగ్యం నిలకడగా ఉందని అధికారులు తెలిపా రు. ప్రజలు పెద్దగా ఆందోళన చెందా ల్సిన అవసరం లేదని చెబుతు న్నారు.కోవిడ్ కేసులు మళ్లీ పెరుగుతున్న నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ ఆరోగ్య శాఖ అడ్వైజరీని జారీ చేసింది. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, కానీ భయపడాల్సిన అవసరం లేదని స్పష్టం చేసింది.ఇదిలా ఉంటే గత కొన్ని రోజులుగా దేశవ్యాప్తంగా కరోనా పాజిటివ్ కేసుల సంఖ్య అనూహ్యంగా పెరుగుతుండటం ఆందోళన కలిగిస్తోంది. చాలా కాలం తర్వాత మళ్ళీ కరోనా మరణాలు సంభవించడం తీవ్ర సంచలనం సృష్టిస్తుంది. ముంబైలోని కింగ్ ఎడ్వర్డ్ మెమోరియల్ ఆసుపత్రిలో ఇద్దరు కోవిడ్-19 పాజిటివ్ రోగులు మరణించినట్టు ఆసుపత్రి వర్గాలు ధృవీకరించాయి. మృతుల్లో ముంబైకి చెందిన 14 ఏళ్ల బాలిక, 54 ఏళ్ల మహిళ ఉన్నారు. కేంద్ర ఆరోగ్య శాఖ విడుదల చేసిన గణాంకాల ప్రకారం, దేశవ్యాప్తంగా 260 కరోనా పాజిటివ్ కేసులు నమోదయ్యాయి. ఈ పెరుగుదల ప్రజలను అప్రమత్తం కావాలని హెచ్చరిస్తోంది.



# భారతీయులకు ద్వారాలు మూసేస్తున్నకెనడా

**కెనడా:**కెనడాలో ఉన్నత విద్యను అభ్యసించాలనుకుంటున్న భారతీయ విద్యార్థులకు గత కొంతకాలంగా గడ్డు పరిస్థితులు ఎదురవుతున్నాయి. కెనడా ప్రభుత్వం స్టడీ పర్మిట్ల మంజూరులో భారీ కోత విధించడమే దీనికి ప్రధాన కారణం. ముఖ్యంగా భారతీయ విద్యార్థులపై ఈ కోత ప్రభావం తీవ్రంగా పడుతోంది. ఇమ్మిగ్రేషన్, రెఫ్యూజీ అండ్ సిటిజెన్‌షిప్ కెనడా రికార్డుల ప్రకారం, 2025 మొదటి త్రైమాసికంలో కేవలం 30,640 పర్మిట్లు మాత్రమే జారీ చేయబడ్డాయి. ఇది గత ఏడాది ఇదే కాలంతో పోలిస్తే 31% తక్కువ. 2024 ఇదే సీజన్‌లో దాదాపు 44,295 పర్మిట్లు మంజూరు చేయబడ్డాయి.కోతకు ప్రధాన కారణాలు:2023 నుంచి కెనడా అంతర్జాతీయ విద్యార్థుల సంఖ్యను గణనీయంగా తగ్గించాలని నిర్ణయించింది. దీనికి ప్రధాన కారణం దేశంలో అధిక సంఖ్యలో వలసలు ఉండటం. విదేశీ విద్యార్థులు, కార్మికుల సంఖ్య పెరుగుదల కెనడా ఆర్థిక వ్యవస్థ, మౌలిక సదుపా యాలపై తీవ్ర ఒత్తిడిని కలిగిస్తుందని ప్రభుత్వం భావిస్తోంది. కెనడాలో గృహ లభ్యత గణనీయంగా తగ్గడం, అద్దెలు ఆకాశాన ్నంటడం కూడా ఈ కోతకు ఒక ముఖ్య కారణం. అంతర్జాతీయ విద్యార్థుల అధిక సంఖ్య గృహ మార్కెట్‌పై తీవ్ర ప్రభావం చూపుతోందని ప్రభుత్వం గుర్తించింది.రవాణా, ఆరోగ్యం, ఇతర మౌలిక వసతులపై పెరుగుతున్న జనాభా ప్రతికూల ప్రభావం చూపుతోందని కెనడా ప్రభుత్వం ఆందోళన వ్యక్తం చేసింది. ఈ ఒత్తిడిని తగ్గించడానికి అంతర్జాతీయ విద్యార్థుల సంఖ్యను



నియంత్రించడం అవసరమని భావించింది. కెనడా ప్రధాని మార్క్ కార్నీ 2028 నాటికి దేశ జనాభాలో విద్యార్థులు, విదేశీ పనివారి సంఖ్య 5% మించకుండా చూడాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ లక్ష్యాన్ని సాధించడానికి 2025కు విద్యార్థి పర్మిట్లను 4,37,000కు పరిమితం చేసింది. మొదట దీనిని 4,85,000గా నిర్ణయించినప్పటికీ, తరువాత తగ్గించారు. 2026 నుంచి ఈ సంఖ్యను స్థిరీకరించాలని ప్రణాళికల ున్నాయి.భారతీయ విద్యార్థులపై ప్రభావం:కెనడాలో అంత ర్జాతీయ విద్యార్థులలో భారతీయ విద్యార్థులు అత్యధిక సంఖ్యలో ఉన్నారు. 2023లో కెనడా మొత్తం 6,81,155 స్టడీ పర్మిట్లను జారీ చేయగా, వాటిలో 2,78,045 భారతీయులకు దక్కాయి. అయితే, 2024లో మొత్తం 5,16,275 పర్మిట్లలో, భారతీయులకు 1,88,465 మాత్రమే లభించాయి, ఇది గణనీయమైన తగ్గుదల. ఈ గణాంకాలు భారతీయ విద్యార్థులు కెనడాలో ఉన్నత విద్యను అభ్యసించడానికి ఎదుర్కొంటున్న సవాళ్లను స్పష్టంగా తెలియజేస్తున్నాయి.
నూతన నిబంధనలు:స్టడీ పర్మిట్లు పొందాలనుకునే విద్యార్థులు పాటించాల్సిన నిబంధనలను కెనడా ప్రభుత్వం కఠినతరం చేసింది. 2024 జనవరి 1 నుండి, విద్యార్థులు తమ వద్ద కనీసం 20,635 కెనడా డాలర్లు (సుమారు 12.7 లక్షల రూపాయలు) నిధులు ఉన్నట్లు నిరూపించాలి. గతంలో ఈ మొత్తం కేవలం 10,000 కెనడా డాలర్లు (సుమారు 6.14 లక్షల రూపాయలు) మాత్రమే ఉండేది. దీంతోపాటు, సంబంధిత విద్యార్థి నుంచి %×=జజ% అనుమతి పత్రాన్ని 'డిజిగ్నేటెడ్ లెర్నింగ్ ఇన్‌స్టిట్యూషన్స్' తీసుకోవాలి.
కెనడా ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం భారతీయ విద్యార్థులకు నిస్సందేహంగా ఒక పెద్ద ఎదురుదెబ్బ. కెనడాలో ఉన్నత విద్యను అభ్యసించాలనే ఆకాంక్ష ఉన్న విద్యార్థులు ఇప్పుడు మరింత కఠినమైన నిబంధనలు, తగ్గిన పర్మిట్ల సంఖ్యను ఎదుర్కోవలసి వస్తుంది. ఈ పరిస్థితి విద్యార్థులు ఇతర దేశాలను అన్వేషించడానికి లేదా కెనడాకు వెళ్లడానికి ముందు మరింత సమగ్రంగా ప్రణాళికలు వేసుకోవడానికి దారితీయవచ్చు. కెనడా ఆర్థిక వ్యవస్థ, మౌలిక సదుపాయాలపై వలసల ప్రభావాన్ని తగ్గించడానికి ఈ చర్యలు అవసరమని ప్రభుత్వం భావిస్తున్నప్పటికీ, ఇది అంతర్జాతీయ విద్యార్థుల ప్రవాహంపై దీర్ఘకాలిక ప్రభావాన్ని చూపవచ్చు.

# నెలకు రూ.32 వేల జీతం రూ.459 కోట్ల సంపాదన



**హైదరాబాద్:**నెలకు రూ.32 వేల జీతంతో పనిచేసే యువకుడు రూ.459 కోట్లను సంపాదించగలడా? ప్రపంచంలో ఎవరికీ సాధ్యం కాకపోవచ్చు. కానీ, ఏపీ లిక్కర్ స్కాంలో కీలక వ్యక్తిగా భావిస్తున్న హైదరాబాదీ మాత్రం ఐదేళ్లలో రూ.459 కోట్లు పోగేసినట్లు సిట్ గుర్తించినట్లు కథనాలు వస్తున్నాయి. స్కాంలో కీలక పాత్ర పోషించిన అతడిని విచారించేందుకు పోలీసులు వెళ్లగా అప్పటికే ఆ యువకుడు పారిపోయినట్లు చెబుతున్నారు. లిక్కర్ స్కాంలో ఇప్పటికే ఎన్నో రకాల దందాలు వెలుగుచూశాయి. తాజాగా తెరపైకి వచ్చిన ఈ కోణంపై ఆశ్చర్యం వ్యక్తమవుతోంది.హైదరాబాద్ నగరానికి చెందిన వరుణ్ కుమార్ అనే యువకుడిని అడ్డుపెట్టుకుని లిక్కర్ స్కాంలో వందల కోట్లు అక్రమంగా ఆర్జించినట్లు తాజాగా వెలుగుచూసింది. పత్రికల్లో వస్తున్న కథనాల ప్రకారం ఓ కాఫీ షాపులో నెలకు రూ.32 వేల వేతనానికి పనిచేసిన వరుణ్ గత ప్రభుత్వం అధికారంలో ఉండగా, ఓ డిస్టలరీ కంపెనీలో సేల్స్ ఎగ్జిక్యూటివ్ గా ఉద్యోగంలో చేరినట్లు చెబుతున్నారు. ఆ తర్వాత ఆ డిస్టలరీకి ఏపీ ఇన్ చార్జిగా మారి ఐదేళ్లలో వందల కోట్లు కొల్లగొట్టినట్లు సిట్ దర్యాప్తులో తేలిందని ప్రచారం జరుగుతోంది. ఐదేళ్లలో వరుణ్ పేరిట రూ.459 కోట్లు లావాదేవీలు జరగగా, అందులో ఎక్కువ మొత్తం అప్పటి ప్రభుత్వ పెద్దలకు ముట్టిందని అనుమానిస్తున్నారు.
స్కాం వెలుగులోకి వచ్చిన తర్వాత వరుణ్ విదేశాలకు పారిపోయినట్లు ప్రచారం జరుగుతోంది. 2016లో ఇంజనీరింగ్ పూర్తి చేసిన వరుణ్ ఉద్యోగాన్వేషణలో చతికిలపడి బంజారాహిల్స్ లోని ఒక కాఫీ షాపులో రూ.32 వేల జీతానికి చిరుద్యోగంలో చేరినట్లు చెబుతున్నారు. అమెరికాలో స్థిరపడిన డాక్టర్ రమేశ్ రెడ్డి అనే ఎన్ఆర్ఐ 2019 ఎన్నికల ముందు హైదరాబాద్ వచ్చినప్పుడు వరుణ్ పరిచయమయ్యాడని అంటున్నారు. రమేశ్ రెడ్డి పరిచయంతో తాను అమెరికా వెళ్లవచ్చని వరుణ్ భావించగా, ఎన్నికల తర్వాత ఓ రోజు రమేశ్ రెడ్డి నుంచి అనూహ్యంగా ఫోన్ వచ్చినట్లు చెబుతున్నారు. ఒక మద్యం కంపెనీలో మద్యం ఉద్యోగం ఉందని, వెంటనే ఢిల్లీ రావాలంటూ డాక్టర్ రమేశ్ సూచించినట్లు చెబుతున్నారు. అలా ఢిల్లీ వెళ్లిన వరుణ్ పాండిచ్చేరిలో మద్యం ఉత్పత్తి చేసే లీలా డిస్టలరీలో ఉద్యోగానికి కుదిరాడు. అప్పటికే వైసీపీ ప్రభుత్వం కొలువుదీరడం, లీలా డిస్టలరీస్ ను ఆ పార్టీకి చెందిన వ్యక్తులు కొందరు స్వాధీనం చేసుకున్నట్లు చెబుతున్నారు.
మరోవైపు రమేశ్ రెడ్డి ద్వారా లీలా డిస్టలరీస్ సంస్థలో ఉద్యోగంలో చేరిన వరుణ్ ను ఆ కంపెనీ ఏపీ ఇన్చార్జిగా నియమించినట్లు చెబుతున్నారు. అంతేకాకుండా వరుణ్ ద్వారా వందల కోట్ల విలువైన మద్యం విక్రయాలు చేయించారని అంటున్నారు. విజయవాడ అజిత్ సింగ్ నగర్ లోని ఆఫీసు తెరచి, మద్యం ఉత్పత్తి నుంచి రిటైల్ విక్రయాల వరకు మద్యం మాఫియా అన్నీ తమ చేతుల్లోకి తీసుకున్నట్లు సిట్ దర్యాప్తులో తేలింది. వరుణ్ పర్యవేక్షణలో ఉన్న డిస్టలరీ ద్వారా వందల కోట్ల మద్యం వ్యాపారం చేసి ప్రధాన నిందితుడు రాజ్ కసిరెడ్డి ద్వారా వరుణ్ కమీషన్ చెల్లించినట్లు సిట్ పోలీసులు చెబుతున్నారు. మద్యం స్కాంపై ప్రభుత్వం దర్యాప్తు మొదలుపెట్టిన వెంటనే వరుణ్ విదేశాలకు పారిపోయాడు. తొలుత అతడు అమెరికా వెళ్లి ఉంటాడని పోలీసులు అనుమానించినా, సాంకేతిక అంశాల ఆధారంగా దర్యాప్తు చేయగా ప్రస్తుతం దుబాయ్ లో ఉన్నాడని గుర్తించారు. దీంతో వరుణ్ ను రాష్ట్రానికి రప్పించేందుకు సిట్ అధికారులు హైరానా పడుతున్నారు. అతడిని అదుపులోకి తీసుకుంటే స్కాంపై మరింత స్పష్టత వస్తుందని అంటున్నారు.

# మైనర్ తో లైంగిక సంబంధం దోషిగా తేలిన వ్యక్తిని వదిలేసిన సుప్రీం

**న్యూఢిల్లీ:**దేశ సర్వోన్నత న్యాయస్థానం తన విస్తృతాధికారాలను ఉపయోగించి సంచలన తీర్పు ఇచ్చింది. ఇందులో భాగంగా.. లైంగిక నేరాల నుంచి పిల్లల రక్షణ చట్టం (పోక్సో) కింద 15 ఏళ్ల బాలికతో లైంగిక సంబంధాన్ని కలిగి ఉన్న కేసులో దోషిగా తేలిన వ్యక్తిని విడుదల చేస్తూ.. ఆర్టికల్ 142 కింద తన విస్తృత అధికారాలను ఉపయోగించింది. ఈ విషయం సంచలనంగా మారింది.అవును... పశ్చిమ బెంగాల్ కు చెందిన ఓ వ్యక్తి తన 24 ఏళ్ల వయసులో 15 ఏళ్ల మైనర్ బాలికతో శారీరక సంబంధం పెట్టుకున్నాడు. అనంతరం.. ఆమెకు మైనార్టీ తీరాక వివాహం చేసుకున్నాడు. అయితే.. అప్పటికే అతనిపై పోక్సో యాక్ట్ కింద కేసు నమోదయ్యింది. ప్రస్తుతం ఆ జంట పిల్లలతో సంతోషంగా జీవిస్తోంది!ఈ నేపథ్యంలో ట్రయల్ కోర్టులో అతడికి పోక్సో చట్టం కింద శిక్షపడింది. దీంతో.. కేసు కోల్ కతా హైకోర్టుకు చేరింది. ఈ క్రమంలో 2023 అక్టోబర్ 18న కోల్ కతా హైకోర్టు సంచలన తీర్పు వెలువరించింది. ఈ సందర్భంగా... సదరు వ్యక్తికి ఊరటనిస్తూ పలు వివాదాస్పద వ్యాఖ్యలు చేసింది! ఇందులో భాగంగా.. బాలికలు తమ లైంగిక కోరికలు అణుచుకోవాలని తెలిపింది!కేవలం రెండు నిమిషాల లైంగిక సుఖం కోసం చూసుకుంటే.. సమాజం దృష్టిలో



బాలికలు పరాజితులుగా మిగిలిపోతారని, కౌమరదశలో ఉన్న బాలికలు తమ లైంగిక వాంఛలను నియంత్రించుకోవాలని సూచించింది. దీంతో.. ఈ వ్యాఖ్యలు అప్పట్లో తీవ్ర సంచలనంగా మారాయి.. తీవ్ర అభ్యంతరాలు వ్యక్తమయ్యాయి. దీంతో.. ఈ కేసును సుప్రీం సుమోటాగా తీసుకొంది!ఈ సందర్భంగా ఆగస్టు 20, 2024న కోల్ కతా హైకోర్టు తీర్పును పక్కనపెట్టి.. ఆ వ్యక్తికి శిక్షను తిరిగి ఖరారు చేసింది. ఈ సమయంలో... అతడి భార్య సుప్రీంకోర్టును ఆశ్రయించింది. ఈ నేపథ్యంలో ఆమె మానసిక పరిస్థితి పరిశీలన కోసం నిపుణులతో ఒక కమిటీని వేసింది. ఈ క్రమంలో ఈ ఏడాది ఏప్రిల్ లో బాధితురాలితో సుప్రీంకోర్టు మాట్లాడింది.ఈ సందర్భంగా... ఆమె పదోతరగతి పరీక్షలు రాసిన తర్వాత ఆమెకు ఉపాధి కల్పించే అంశాన్ని పరిగణలోకి తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వానికి సూచించింది. ఈ క్రమంలో తాజాగా ద్విసభ్య ధర్మాసనం సంచలన తీర్పు వెలువరించింది. ఈ సందర్భంగా తనకున్న విస్తృత అధికారాన్ని ఉపయోగించింది. ఈ నేపథ్యంలో కీలక వ్యాఖ్యలు చేసింది.
ఇందులో భాగంగా... చట్టప్రకారం ఆ ఘటనను నేరంగానే చూస్తున్నప్పటికీ.. ప్రస్తుతం మేజర్ అయిన ఆమె దానిని అలా చూడటం లేదని.. ఆ ఘటన వల్ల ఆమెపై మానసికంగా ఎలాంటి ప్రభావం పడనప్పటికీ.. కొన్ని ఇబ్బందికర పరిణామాలను మాత్రం ఎదుర్కొందని ధర్మాసనం వ్యాఖ్యానించింది.ఈ క్రమంలో.. ప్రస్తుతం దోషి, కుటుంబ జీవితంతో ఆమెకు ఏర్పడిన భావోద్వేగ బంధాన్ని పరిగణలోకి తీసుకుంటున్నామని వ్యాఖ్యానించింది. ఈ సమయంలో.. ఆమెకు పూర్తిగా న్యాయం చేయడానికి విచక్షణాధికారాలను ఉపయోగిస్తున్నామని చెప్పింది. దీంతో.. పోక్సో కేసులో దోషికి ఏ శిక్షా విధించకుండా తీర్పు ఇస్తున్నట్లు వెల్లడించింది.

## కనీస మానవత్వం చూపని పాకిస్తాన్ విమానం కూలుతుందన్నా దయ చూపలేదు



**న్యూఢిల్లీ:**భారత్-పాకిస్తాన్ మధ్య సంబంధాలు పహల్గామ్ దాడి, ఆపరేషన్ సింధూర్ వంటి పరిణామాల తర్వాత మరింత ఆందోళనకరంగా మారాయి. సింధు నది జలాలను నిలిపివేసి భారత్ కఠినంగా వ్యవహరిస్తుంటే, పాకిస్తాన్ అమానవీయ చర్యలకు పాల్పడుతోంది. తాజాగా, ఒక ఇండిగో విమానానికి సంబంధించిన సంఘటన పాకిస్తాన్ వైఖరిని మరోసారి ప్రపంచానికి చాటింది. 220 మంది ప్రయాణికులతో వెళ్తున్న విమానం అత్యవసర స్థితిలో ఉన్నప్పటికీ పాకిస్తాన్ గగనతలంలోకి ప్రవేశించడానికి అనుమతి నిరాకరించడం తీవ్ర చర్చకు దారితీసింది. బుధవారం ఢిల్లీ నుండి శ్రీనగర్‌కు బయలుదేరిన ఇండిగో విమానం 2142లో 220 మంది భారతీయ ప్రయాణికులు ఉన్నారు. విమానం తన గమ్యస్థానమైన శ్రీనగర్‌కు చేరుకోవడానికి సిద్ధంగా ఉన్న సమయంలో శ్రీనగర్ గగనతలంలో ఉన్నట్టుండి గాలి ఒత్తిడి తీవ్రంగా పెరిగింది. దీనితో విమానం విపరీతమైన కుదుపులకు లోనైంది. ప్రయాణికులు తీవ్ర భయాందోళనకు గుర య్యారు.పరిస్థితి చేయిదాటిపోతుండడంతో విమాన పైలట్ ప్రయాణికుల భద్రతను దృష్టిలో ఉంచుకుని అత్యవసర ల్యాండింగ్ చేయడానికి ప్రయత్నించాడు. అయితే, శ్రీనగర్‌లో వాతావరణ పరిస్థితులు సహకరించకపోవడంతో అది కూడా సాధ్యం కాలేదు. దీంతో, అత్యవసర పరిస్థితిని ఎదుర్కొనేందుకు విమానం పాకిస్తాన్ గగనతలంలోకి కొద్ది దూరం వెళ్లాల్సిన అనివార్య పరిస్థితి ఏర్పడింది. ఈ విషమ పరిస్థితుల్లో ఇండిగో విమాన పైలట్ పాకిస్తాన్‌లోని లాహోర్ ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్ అనుమతి కోరాడు. విమానం తీవ్ర కుదుపులకు లోనవుతోందని, 220 మంది అనుమతించమని వేడుకున్నాడు.

## విశాఖకు వెళ్లే ప్రధాన రైళ్ల కుదింపు, స్పెషల్స్ పొడిగింపు

**విశాఖ :**రైల్వే అధికారులు కీలక ప్రకటన చేసారు. వేసవి రద్దీకి అనుగుణంగా పలు ప్రాంతాలకు విశాఖ నుంచి ప్రత్యేక రైళ్లను నడుపుతున్నారు. డిమాండ్ కు అనుగుణంగా ఈ రైళ్లను కొనసాగించాలని నిర్ణయించారు. ఈ మేరకు కొనసాగించే సర్వీసుల వివరాలను రైల్వే అధికారులు ప్రకటించారు. ఇక, మరో వైపు విశాఖ పరిధిలో పలు మరమ్మత్తుల కారణంగా ఈ సెక్షన్ లో పలు రైళ్లను కుదిస్తూ నిర్ణయం తీసుకున్నారు.
విశాఖలో ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ప్రత్యేక రైళ్ల గడువు పొడిగించినట్టు వాల్తేర్ డివిజన్ అధికారులు ప్రకటించారు. విశాఖ - తిరుపతి (08547) రైలు జూన్ 4వ తేదీ నుంచి జులై 30వ తేదీ వరకు ప్రతి బుధవారం సాయంత్రం 7 గంటలకు విశాఖలో బయలుదేరి ఆ మరు సటి రోజు ఉదయం 9.15 గంటలకు తిరుపతికి చేరుకుంటుంది. తిరుపతి - విశాఖ (08548) రైలు జూన్ 5వ తేదీ నుంచి జులై 31వ తేదీ వరకు ప్రతి గురువారం రాత్రి 9.50 గంటలకు తిరుపతిలో బయలుదేరి తర్వాతి రోజు ఉదయం 11.30 గంటలకు విశాఖకు వస్తుంది. విశాఖ- చర్లపల్లి రైలు జూన్ 6వ తేదీ నుంచి జులై 25వ తేదీ వరకు ప్రతి శుక్రవారం సాయంత్రం 5.30 గంటలకు విశాఖలో బయలుదేరి తర్వాతి రోజు ఉదయం 7.20 గంటలకు చర్లపల్లికి వెళ్తుంది.



# రష్యాకు మిత్రదేశాలు దూరం ఒకప్పటి సూపర్ పవర్ పట్టు కోల్పోతుందా

**రష్యా :**ఒకప్పుడు ప్రపంచ రాజకీయాలను శాసించిన సూపర్ పవర్. అమెరికా ఆధిపత్యాన్ని దీటుగా ఎదుర్కొన్న దమ్మున్న దేశం రష్యా. అయితే, ప్రస్తుతం రష్యా అంతర్జాతీయ స్థాయిలో తన పట్టు కోల్పోతోందా? తమ మిత్రదేశాలు కూడా దూరం జరుగుతున్నాయా? అంటే అవుననే సంకేతాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. రష్యా ఎందుకు ఈ పరిస్థితిని ఎదుర్కొంటోంది? దీని వెనుక ఉన్న కారణాలు ఏమిటి? ఈ కీలక పరిణామాలను వివరంగా తెలుసుకుందాం.గత దశాబ్దాలుగా రష్యా ప్రపంచ రాజకీయాల్లో కీలక పాత్ర పోషించింది. ఐక్యరాజ్యసమితి భద్రతా మండలిలో శాశ్వత సభ్యదేశంగా, అణ్వాయుధ శక్తిగా, చమురు, గ్యాస్ వంటి సహజ వనరులకు ప్రధాన సరఫరాదారుగా రష్యాకు అంతర్జాతీయంగా బలమైన స్థానం ఉంది. అయితే, 2022లో ఉక్రెయిన్‌పై దాడి తర్వాత పరిస్థితులు పూర్తిగా మారిపోయాయి. ఈ దాడి రష్యాపై ప్రపంచ దేశాల నుంచి తీవ్ర వ్యతిరేకతకు, కఠినమైన ఆంక్షలకు దారితీసింది.ఉక్రెయిన్ యుద్ధం తర్వాత అమెరికా, యూరోపియన్ యూనియన్, బ్రిటన్, కెనడా వంటి పాశ్చాత్య దేశాలు రష్యాపై ఆర్థిక ఆంక్షలను విధించాయి. ఈ ఆంక్షలు రష్యా ఆర్థిక వ్యవస్థను



తీవ్రంగా దెబ్బతీశాయి. రూబుల్ విలువ పడిపోవడం, విదేశీ పెట్టుబడులు నిలిచిపోవడం, బ్యాంకింగ్ వ్యవస్థపై ఆంక్షలు వంటివి రష్యా ఆర్థిక వ్యవస్థను కుంగదీశాయి. ముఖ్యంగా, రష్యాకు చెందిన ముఖ్యమైన బ్యాంకులు అంతర్జాతీయ చెల్లింపుల వ్యవస్థ %ూఔ×ఖీ% నుండి తొలగించబడటం, ఇంధన ఎగుమతులపై పరిమితులు విధించడం వంటివి రష్యాను ఆర్థికంగా ఒంటరిని చేసేశాయి.
సాంప్రదాయకంగా రష్యాకు మిత్రదేశాలుగా ఉన్న కొన్ని దేశాలు కూడా ఉక్రెయిన్ యుద్ధం తర్వాత తమ వైఖరిని మార్చుకుంటున్నాయి. ఉదాహరణకు, కజకిస్తాన్, ఆర్మేనియా, బెలారస్ వంటి సెంట్రల్ ఆసియా దేశాలు రష్యాకు పూర్తి మద్దతు ఇవ్వడం లేదు. ఈ దేశాలు పాశ్చాత్య దేశాల ఆంక్షల భయంతో రష్యా నుంచి కొంత దూరం పాటించాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఇంధనం, రక్షణ రంగాల్లో రష్యాపై ఆధారపడినప్పటికీ, ప్రస్తుత పరిస్థితుల్లో ప్రత్యామ్నాయాల వైపు చూస్తున్నాయి.చైనా, భారతదేశం వంటి దేశాలు రష్యాకు మద్దతు ఇస్తున్నట్లు కనిపించినా, అది కేవలం ఆర్థిక ప్రయోజనాల కోసమే తప్ప, పూర్తి స్థాయి రాజకీయ మద్దతు కాదు. ముఖ్యంగా చైనా, రష్యా బలహీనతను తనకు అనుకూలంగా మార్చుకోవడానికి ప్రయత్నిస్తోందని విశ్లేషకులు భావిస్తున్నారు. ఉక్రెయిన్ యుద్ధంలో రష్యా సైనిక బలహీనతలు బహిర్గతమయ్యాయి. చిన్న దేశమైన ఉక్రెయిన్‌ను అధిగమించడంలో రష్యా ఎదుర్కొంటున్న సవాళ్లు, దాని సైనిక శక్తిపై సందేహాలను రేకెత్తించాయి. ఇది రష్యా అంతర్జాతీయ ప్రతిష్ఠను దెబ్బతీసింది. ఐక్యరాజ్యసమితిలో రష్యాకు వ్యతిరేకంగా అనేక తీర్మానాలు ఆమోదించబడడం, అంతర్జాతీయ వేదికలపై రష్యా ఏకాకిగా మారడం వంటివి దాని ప్రభావాన్ని తగ్గించాయి.

# మెట్రో కొత్త టికెట్ ధరలు ఇలా 24 నుంచి అమలు



**హైదరాబాద్:**హైదరాబాద్ మెట్రో ప్రయాణీకులకు భారీ ఊరట. టికెట్ ధరలను మెట్రో తగ్గించింది. కొత్త ధరల జాబితాను వెల్లడించింది. ఈ నెల 24 నుంచి కొత్త ధరలు అమలు కానున్నాయి. ఈ మధ్య కాలం లో టికెట్ ధరలు పెంచుతూ మెట్రో యాజమాన్యం నిర్ణయం వెల్లడించింది. దీని పైన పెద్ద ఎత్తున వ్యతిరేక వచ్చింది. దీంతో, మెట్రో యాజమాన్యం యూటర్న్ తీసుకుంది. పెంచిన మెట్రో ధరలను తగ్గిస్తూ నిర్ణయం ప్రకటించింది. పది శాతం మేర తగ్గించిన ధరలను వెల్లడించింది. తగ్గిన ఛార్జీలు రేపు (శనివారం) నుంచి అమల్లోకి రానున్నాయి.హైదరాబాద్ మెట్రో ధరలు తగ్గాయి. కొత్త ధరలను మెట్రో ప్రకటించింది. ఫేర్ జోన్ వారీగా సవ రించిన ధరల ప్రకారం.. 2 కిలో మీటర్లలోపు ఛార్జీ రూ.11 గా ఉండనుంది. అదే విధంగా 2 నుంచి 4 కిలోమీటర్ల వరకు ఛార్జీ రూ.17. 4 నుంచి 6 కిలోమీటర్ల వరకు ఛార్జీ రూ.28గా నిర్ణయించారు. ఇక, 6 నుంచి 9 కిలోమీటర్ల వరకు ఛార్జీ రూ.37 గా ఉండనుంది. 9 నుంచి 12 కిలోమీటర్ల వరకు ఛార్జీ రూ.47 గా నిర్ణయించిన మెట్రో.. 12 నుంచి 15 కిలోమీటర్ల వరకు ఛార్జీ రూ.51 గా ఖరారు చేసారు. 15 నుంచి 18 కిలోమీటర్ల వరకు ఛార్జీ రూ.56గా ఉండనుంది. 18 నుంచి 21 కిలోమీటర్ల వరకు ఛార్జీ రూ.61గా నిర్ధారించారు. 21 నుంచి 24 కిలోమీటర్ల వరకు ఛార్జీ రూ.6524 ఆపై కిలోమీటర్లకు ఛార్జీ రూ.69గా ఫిక్స్ చేసారు.ఫేర్ ఫిక్సేషన్ కమిటీ నిర్ణయించిన పెంపునకు సంబంధించి ప్రయాణికులకు 10 శాతం డిస్కౌంటు ఇస్తూ ఈ నిర్ణయం తీసుకున్నారు. కాగా, మే 24 నుంచి పేపర్ క్యూఆర్/టోకెన్, డిజిటల్ టికెట్లు, స్మార్ట్ కార్డులు.. అన్ని చెల్లింపులకు వర్తిస్తుంది. ప్రయాణికులు స్మార్ట్ కార్డులు, డిజిటల్ ప్లాట్‌ఫాంలను ఉపయోగించి స్మార్ట్‌గా ప్రయాణించాలని ప్రయాణికులకు మెట్రో సంస్థ విజ్ఞప్తి చేసింది. అందుబాటు స్థాయిలో టికెట్ ధరలు ఉంచాలనే లక్ష్యంతో వీటిని ఖరారు చేసినట్లు హైదరాబాద్ మెట్రో వెల్లడించింది.

# సిక్కోలు మేజర్ కు అత్యున్నత సైనిక పురస్కారం



**శ్రీకాకుళం:**దేశంలోనే రెండో అత్యున్నత సైనిక పురస్కారం కీర్తి చక్ర శ్రీకాకుళం జిల్లాకు చెందిన మేజర్ మళ్ల రామగోపాలనాయుడును వరించింది. గురవారం రాత్రి రాష్ట్రపతి భవన్ లో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా మేజర్ రామగోపాలనాయుడికి కీర్తి చక్ర పురస్కారాన్ని ప్రదానం చేశారు. శ్రీకాకుళం జిల్లాలోని ఓ మారుమూల గ్రామానికి చెందిన రామగోపాలనాయుడు మేజరుగా పనిచేయడమే కాకుండా, విధి నిర్వహణలో గొప్ప ధైర్యసాహసాలు చూపినందుకు గాను కీర్తి చక్ర పురస్కారాన్ని ప్రదానం చేశారు.శ్రీకాకుళం జిల్లా సంతబొమ్మాళి మండలం నగిరిపెంట అనే చిన్న గ్రామం మేజర్ మళ్ల రామగోపాలనాయుడు స్వస్థలం. 56 రాష్ట్రీయ రైఫిల్స్ లో మేజర్ గా పనిచేస్తున్న రామగోపాలనాయుడు 2023లో జమ్ముకశ్మీర్ లోని కుప్వారా జిల్లాలో నియంత్రణ రేఖ వద్ద ఐదుగురు ఉగ్రవాదులను తుదముట్టించడంలో చూపిన ధైర్యసాహసాలకు ప్రభుత్వం అవార్డుతో సత్కరించింది. 2023 అక్టోబరు 26న కుప్వారా జిల్లాలో నియంత్రణ రేఖ వద్ద గస్తీ నిర్వహిస్తున్న పెట్రోలింగ్ టీమ్ లీడరుగా మేజర్ మల్ల రామగోపాలనాయుడు వ్యవహరించారు. ఆ సమయంలో ఉగ్రవాదులు భారత భూభాగంలోకి చొరబడ్డారు. ఈ విషయాన్ని తెలుసుకున్న మేజర్ రామగోపాలనాయుడు ఉగ్రవాదులను పట్టుకునేందుకు మన జావాన్లకు మార్గ నిర్దేశం చేశారు.ఉగ్రవాదులు పెద్ద పెద్ద రాళ్ల వెనకి నక్కి గ్రెనేడ్లు విసురుతూ, మన జవాన్లపై కాల్పులు జరిపారు. ఆ సమయంలో పెట్రోలింగ్ టీం లీడరుగా వ్యవహరించిన రామగోపాలనాయుడు అసాధారణ ధైర్య సాహసాలు ప్రదర్శించి ఉగ్రవాదుల తూటాలకు ఎదురెల్లి వారిని మట్టుబెట్టారు. ఆ సమయంలో ఆయన చూపిన తెగువతో మన జవాన్లను కాపాడుకోవడమే కాకుండా దేశాన్ని రక్షించారని అభినందనలు వెల్లువెత్తాయి. మరోవైపు మేజర్ రామగోపాలనాయుడు సాహసాన్ని గుర్తించిన కేంద్ర ప్రభుత్వం కీర్తి చక్ర పురస్కారానికి ఎంపిక చేసింది.ఇక భారత నౌకాదళంలో అసిస్టెంట్ ఇంజనీరింగ్ ఆఫీసర్ గా విశాఖపట్నంలో విధులు నిర్వహిస్తున్న లెఫ్టినెంట్ కమాండెంట్ కపిల్ యాదవ్ ను శౌర్యచక్ర పురస్కారం వరించింది. 2024 జనవరి 26న ఒక ఇంధన నౌకలో మంటలు ఎగసిపడుతున్నా లెక్క చేయకుండా ప్రాణాలకు తెగించి మంటలను అదుపు చేశారు కపిల్ యాదవ్. నౌకకు ఆక్సిజన్ సరఫరా నిలిపివేయడంతో మంటలు అదుపులోకి వచ్చి విలువైన ప్రాణాలు కాపాడారు. కపిల్ యాదవ్ ధైర్య సాహసాలను మెచ్చిన కేంద్రం శౌర్య చక్ర పురస్కారం ప్రదానం చేసింది.

## చరిత్ర సృష్టించిన హైదరాబాద్ వైద్యులు సూది గుచ్చకుండానే రక్త పరీక్ష



**హైదరాబాద్:**సాధారణంగా రక్త పరీక్ష చేయాలంటే సూది గుచ్చి రక్త నమూనాలను సేకరించి ల్యాబ్ కు పంపిస్తారు. అక్కడ బ్లడ్ టెస్టింగ్ నిర్వహిస్తారు. కానీ ఇవేమీ లేకుండా కేవలం ఫేస్ స్కానింగ్ తోనే రక్త పరీక్ష చేసేలా హైదరాబాద్ వైద్యులు సరికొత్త విధానం తీసుకొచ్చారు. అవును మారుతున్న సాంకేతిక యుగాన్ని అందిపుచ్చుకుని ఏఐ ఆధారంగా అడ్వాన్స్ డ్ టెక్నాలజీతో ఏఐ బ్లడ్ టెస్టింగ్ టూల్ ను అందుబాటులోకి తీసుకొచ్చారు. హైదరాబాద్ లోని నీలోఫర్ ఆస్పత్రి వైద్యులు ఈ అరుదైన ఘనత సాధించారు.హైదరాబాద్ లోని ప్రముఖ ఆస్పత్రి అయిన నీలోఫర్ చరిత్ర సృష్టించింది. అక్కడి వైద్యులు అరుదైన ఘనతను సాధించారు. రక్త పరీక్షలో కృత్రిమ మేథస్సు(ఏఐ) ఆధారంగా ఓ టూల్ ను అందుబాటులోకి తీసుకొచ్చారు. దీంతో రక్తపరీక్షకు సూది గుచ్చకుండానే కేవలం ఫేస్ స్కానింగ్ తో నిర్వహించవచ్చు. ఈ అద్భుతమైన టూల్ ను తీసుకొచ్చారు నీలోఫర్ ఆస్పత్రి వైద్యులు.ఈ ఏఐ టూల్ ఉపయోగించి కేవలం 20 నుంచి 60 సెకన్ల వ్యవధిలోనే రక్త పరీక్ష నిర్ధారణ చేసుకోవచ్చు. అంతేకాక ఈ టూల్ వినియోగించి బీపీ, ఆక్సిజన్ స్థాయిలను కూడా అంచనా వేయొచ్చు. ఈ టూల్ కు అమృత్ స్వస్థ్ భారత్ అని పేరు పెట్టారు. ఈ టూల్ ద్వారా ఒక్క బొట్టు కూడా రక్తం లేకుండా ఫేస్ స్కానింగ్ తో కేవలం 20 నుంచి 60 సెకన్లలోనే రక్త పరీక్ష పూర్తవుతుంది.అమృత్ స్వస్థ్ భారత్ యాప్ మిగతా పరికరాల మాదిరి కాకుండా ఫోటోప్లీతిస్మోగ్రఫీ(పీపీజీ) సాంకేతికతను వినియోగిస్తుంది. ఈ సాంకేతికత ద్వారా ఓ కాంతిని శరీరంలోకి ప్రవేశ పెడతారు. ఆ కాంతి దశలను గుర్తిస్తూ ఆరోగ్య పరీక్షలను నిర్వహిస్తారు. ఈ యాప్ ద్వారా కేవలం రక్త పరీక్ష మాత్రమే కాదు.. బీపీ, ఆక్సిజన్ స్థాయి పరీక్ష, హార్ట్ రేటు, హార్ట్ రేటు వేరియబిలిటీ, హీమోగ్లోబిన్, స్ట్రెస్ లెవెల్స్, పల్స్ రెస్పిరేటరీ కోషియంట్ లాంటి పరీక్షలు నిర్వహిస్తారు.ఈ ఘనతపై నీలోఫర్ ఆస్పత్రి సూపరింటెండెంట్ మాట్లాడారు. పేద బలహీన వర్గాల ప్రజలకు ఈ పరికరం ఎక్కువగా ఉపయోగపడుతుందన్నారు. అధిక సంఖ్యలో ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించవచ్చని తెలిపారు. ఈ అమృత్ స్వస్థ్ భారత్ యాప్ సురక్షితమైనదని.. పిల్లలు, మహిళలు, వృద్ధులకు ఉపయోగపడుతుందన్నారు.

# పాకిస్తాన్ ఆర్మీ బండారం బయటపెట్టిన జై శంకర్

**న్యూఢిల్లీ:**భారత విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్ పాకిస్థాన్ ఉగ్రవాద కార్యకలాపాలకు అందిస్తున్న మద్దతును అంతర్జాతీయ వేదికలపై తీవ్రంగా ఖండిస్తున్నారు. ముఖ్యంగా నెదర్లాండ్స్‌లో ఇచ్చిన వరుస ఇంటర్వ్యూలలో పాక్ ప్రభుత్వం, ఆ దేశ ఆర్మీ రెండూ ఉగ్రవాద కార్యకలాపాల్లో లోతుగా నిమగ్నమై ఉన్నాయని ఆయన స్పష్టం చేశారు. ఇటీవలి జమ్మూకశ్మీర్‌లోని బైసరన్ లోయ దాడి వంటి సంఘటనలను ప్రస్తావిస్తూ, పాకిస్థాన్ నిజ స్వరూపాన్ని ప్రపంచానికి చాటిచెప్పారు.పాకిస్థాన్ తమ భూభాగంలో జరుగుతున్న ఉగ్రవాద కార్యకలాపాల గురించి తెలియదనే వాదనను జైశంకర్ తీవ్రంగా ఖండించారు. "ఐక్యరాజ్య సమితి ఆంక్షల జాబితాలోని కరడుకట్టిన ఉగ్రవాదులంతా పాకిస్థాన్‌లోనే ఉన్నారు. పట్టపగలే ఆ దేశంలోని పెద్దపెద్ద నగరాల నుంచే కార్యకలాపాలు నిర్వహిస్తున్నారు. వారు ఎక్కడ ఉంటారో తెలుసు. వారు ఏ చర్యలకు ఒడిగడుతున్నారో తెలుసు. వారి మధ్యలో ఉన్న సంబంధాలు తెలుసు" అని జైశంకర్ ఘాటుగా స్పందించారు. ఈ వ్యాఖ్యలు, ఉగ్రవాద సంస్థలకు ఆశ్రయం కల్పిస్తున్న పాకిస్థాన్‌పై అంతర్జాతీయ సమాజం చర్యలు తీసుకోవడంలో జరుగుతున్న జాప్యం పట్ల భారతదేశం యొక్క అసంతృప్తిని స్పష్టం చేస్తున్నాయి.జమ్మూకశ్మీర్‌లోని పహల్గాంకు దగ్గర్లో ఉన్న బైసరన్ లోయలో జరిగిన ఉగ్రదాడిని ఉద్దేశించి మాట్లాడుతూ "పాకిస్థాన్ తన ప్రమేయం లేదని నటించకూడదు. పాక్ ప్రభుత్వం ఉగ్రసంస్థలకు సహకారం అందిస్తోంది. పాక్ ఆర్మీ సరిహద్దు ఉగ్రవాదంలో పీకల్లోతు



కూరుకుపోయింది" అని జైశంకర్ ధ్వజమెత్తారు. ఇది కేవలం ఆరోపణ మాత్రమే కాదు, పాకిస్థాన్ ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తోందని భారతదేశం చేస్తున్న నిరంతర వాదనకు మరో నిదర్శనం.ఉగ్రవాదం, జమ్మూకశ్మీర్ అంశం భారత్‌కు వేర్వేరు అంశాలని జైశంకర్ తేల్చిచెప్పారు. పాకిస్థాన్ తరచుగా ఈ రెండు అంశాలను కలిపి చూపడానికి ప్రయత్నిస్తుంది, ఉగ్రవాదాన్ని ఒక 'విముక్తి పోరాటం'గా చిత్రీకరించడానికి ప్రయత్నిస్తుంది. దీనిని జైశంకర్ బలంగా తిప్పికొట్టారు.గతంలో కూడా జైశంకర్ పాక్ నేతలు, ముఖ్యంగా ఆ దేశ ఆర్మీ చీఫ్ అసీమ్ మునీర్‌ల మత ఛాందసవాదంపై విమర్శలు చేశారు. "మతం గురించి అడిగి తెలుసుకున్న తర్వాత కుటుంబసభ్యుల ముందే 26 మందిని దారుణంగా హత్య చేశారు. మతపరమైన విభేదాలు సృష్టించడానికి మతం అనే అంశాన్ని ఉద్దేశపూర్వకంగా ముందుకుతెచ్చారు" అని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. పాకిస్థాన్ ఉగ్రవాదానికి మతపరమైన కోణాన్ని జోడించి, దానిని ఒక సాధనంగా ఎలా ఉపయోగిస్తుందో ఇది వెల్లడిస్తుంది.ఏప్రిల్ 22న బైసరన్ లోయలో జరిగిన మారణహోమానికి బదులుగా 'ఆపరేషన్ సిందూర్' పేరిట పాక్, పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోని ఉగ్రస్థావరాలను భారత బలగాలు ధ్వంసం చేసినట్లు మంత్రి వెల్లడించారు. ఈ ఆపరేషన్, సరిహద్దు ఉగ్రవాదంపై భారతదేశం యొక్క చురుకైన వైఖరిని స్పష్టంగా తెలియజేస్తుంది.కాల్పుల విరమణపై భారత్-పాక్ నేరుగా చర్చలు జరిపాయన్నారు. "కాల్పులు ఆగాలంటే వారు (పాక్) నేరుగా తమతో మాట్లాడాలని అమెరికాతో సహా అన్ని దేశాలకు స్పష్టంచేశామని" మంత్రి క్లారిటీ ఇచ్చారు. ఇది భద్రతాపరమైన అంశాలపై పాకిస్థాన్‌తో నేరుగా చర్చలు జరపడానికి భారతదేశం యొక్క ఆసక్తిని సూచిస్తుంది.
మొత్తంమీద, నెదర్లాండ్స్‌లో జైశంకర్ చేసిన బలమైన , నిర్మొహమాటమైన ప్రకటనలు పాకిస్థాన్ ఉగ్రవాదంలో లోతుగా నిమగ్నమై ఉందన్న వాస్తవాన్ని స్పష్టం చేస్తాయి. పాకిస్థాన్ యొక్క 'నిర్దోషత్వం' నాటకాన్ని భారతదేశం సహించదని, దాని ప్రమేయాన్ని ప్రపంచ వేదికపై ఎప్పటికప్పుడు బహిర్గతం చేస్తుందని ఆయన సందేశం. 'ఆపరేషన్ సిందూర్' కొనసాగింపు , కాల్పుల విరమణ కోసం ప్రత్యక్ష చర్చలకు ప్రాధాన్యత ఇవ్వడం, పాకిస్థాన్ ప్రేరేపిత ఉగ్రవాదాన్ని ఎదుర్కోవడానికి ఇండియా కఠినమైన, బహుముఖ విధానాన్ని ప్రదర్శిస్తుంది.

# ఏపీలో రేషన్ వాహనాల రద్దు వెనుక కారణాలివే



**అమరావతి:**ఏపీలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రేషన్ పంపిణీ విషయంలో కీలక నిర్ణయాలు తీసుకుంటోంది. ఇందులో భాగంగా గతంలో వైసీపీ ప్రభుత్వం ఇంటింటి రేషన్ పంపిణీకి తీసుకొచ్చిన ఎండీయూ వాహనాలను ఆపేయాలని నిర్ణయించింది. ఈ వాహనాల ద్వారా అనుకున్న ప్రయోజనం నెరవేరడం లేదని భావించిన ప్రభుత్వం వీటి స్థానంలో తిరిగి రేషన్ దుకాణాలను తెరవాలని నిర్ణయించింది. ఈ మేరకు పౌరసరఫరాలశాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ఇప్పటికే ప్రకటన చేశారు.నికి అనుగుణంగా ప్రభుత్వం ఇవాళ ఉత్తర్వులు జారీ చేసింది. ఇందులో రేషన్ పంపిణీకి వాడే మొబైల్ వాహనాలు రద్దు చేస్తూ ఆదేశాలు ఇచ్చింది. పౌరసరఫరాల వ్యవస్థ నుంచి 9,260 మొబైల్ డిస్పెన్సింగ్ వాహనాలు (రేషన్ వాహనాలు) రద్దు చేస్తున్నట్లు వెల్లడించింది. జూన్ 1 నుంచి రేషన్ దుకాణాల నుంచే బియ్యం, ఇతర సరకుల పంపిణీకి ఉత్తర్వులు కూడా ఇచ్చింది. దీంతో ఈ వాహనాలు ఇకపై అదృశ్యం కానున్నాయి.గత వైసీపీ ప్రభుత్వం హయాంలో ఒక్కో రేషన్ వాహనాన్ని రూ.5.81 లక్షలకు కొనుగోలు చేశారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ కార్పొరేషన్ల ద్వారా వీటిని కొనుగోలు చేసినట్లు ప్రభుత్వం జారీ చేసిన జీవోలో తెలిపింది. అయితే అప్పట్లో చేసుకున్న ఒప్పందం మేరకు రేషన్ సరకుల్ని ఈ వాహనాలు డోర్ డెలివరీ చేయలేకపోయాయని ప్రభుత్వం జీవోలో తెలిపింది. లబ్ధిదారుల ఇంటికి రేషన్ ఇవ్వాలనే ప్రభుత్వ లక్ష్యం ఈ వాహనాలతో నెరవేరలేదని జీవోలో వెల్లడించింది.

# 'కన్నడ' భయం బెంగళూరును వీడనున్న కంపెనీ



**బెంగళూరు:**ఒకప్పుడు భారతదేశపు సిలికాన్ వ్యాలీగా, ఐటీ హబ్‌గా వెలుగొందిన బెంగళూరు నగరం ప్రస్తుతం భాషాపరమైన వివాదాలతో అట్టుడుకుతోంది. స్థానికులైన కన్నడిగులు, ఇతర రాష్ట్రాల నుంచి వలస వచ్చిన వారితో భాషా విషయంలో ఘర్షణ పడుతుండటంతో, ఇది కంపెనీల కార్యకలాపాలపై తీవ్ర ప్రభావం చూపుతోంది. ఈ వివాదాలు రోజురోజుకు పెరుగుతుండడంతో ఈక్వల్ లైఫ్ అనే ఒక సంస్థ బెంగళూరును విడిచి పుణెకు మారాలని నిర్ణయించుకోవడం ఇప్పుడు పెద్ద చర్చకు దారితీసింది. ఇదే బాటలో మరిన్ని కంపెనీలు కూడా బెంగళూరును వీడే అవకాశం ఉందని సమాచారం.బెంగళూరుకు కొత్త సవాల్‌బెంగళూరు నగరం భారతదేశంలోని వివిధ ప్రాంతాల నుంచి, ముఖ్యంగా తెలుగు రాష్ట్రాలు, తమిళనాడు, కేరళ, ఉత్తర భారతదేశం నుంచి లక్షలాది మంది యువతకు ఉపాధి అవకాశాలను కల్పించింది. అయితే, ఇటీవల కాలంలో కన్నడ భాషను తప్పనిసరి చేయాలని డిమాండ్లు పెరుగుతున్నాయి. దీంతో భాషాపరమైన విభేదాలు హింసాత్మక ఘటనలకు కూడా దారితీయడం ఆందోళన కలిగిస్తోంది. ముఖ్యంగా వాణిజ్య సంస్థలు, దుకాణాలపై కన్నడ బోర్డులను తప్పనిసరి చేయడం, ఇతర భాషల వారితో కన్నడలోనే మాట్లాడాలని ఒత్తిడి చేయడం వంటి సంఘటనలు తరచుగా చోటు చేసుకుంటున్నాయి. ఈ పరిణామాలు బెంగళూరులో పనిచేస్తున్న ఉద్యోగులు, కంపెనీలకు ఆందోళన కలిగిస్తున్నాయి.ఈక్వల్ లైఫ్ సంస్థ పుణెకు షిఫ్ట్‌ఈ భాషా సంబంధిత గొడవలకు విసిగిపోయిన ఈక్వల్ లైఫ్ అనే సంస్థ కీలక నిర్ణయం తీసుకుంది. ఆ సంస్థ అధినేత కౌశిక్ ముఖర్జీ ఈ మేరకు తన అధికారిక ఎక్స్ (గతంలో ట్విట్టర్) ఖాతాలో ఒక ట్వీట్ చేశారు. "వచ్చే 6 నెలల్లో మా ఆఫీస్‌ను బెంగళూరు నుంచి పుణెకు షిఫ్ట్ చేస్తాం. ఈ భాషాపరమైన గొడవల్లో మా సిబ్బందిని బాధితులు కానివ్వం" అని ఆయన స్పష్టంగా పేర్కొన్నారు.కౌశిక్ ముఖర్జీ చేసిన ఈ ట్వీట్ బెంగళూరులో ఉన్న ఐటీ, స్టార్టప్ కంపెనీలలో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఉద్యోగుల భద్రత, మానసిక ప్రశాంతతకు ప్రాధాన్యత ఇస్తూ, ఇలాంటి నిర్ణయం తీసుకుంది కంపెనీ.మరిన్ని కంపెనీలు ఇదే బాట పట్టొచ్చా?ఈక్వల్ లైఫ్ తీసుకున్న ఈ నిర్ణయం ఒక హెచ్చరిక సిగ్నల్ గా మారింది. బెంగళూరులో నెలకొన్న ప్రస్తుత పరిస్థితులు ఇలాగే కొనసాగితే, మరిన్ని కంపెనీలు కూడా ఇతర నగరాలకు తరలివెళ్లే అవకాశం ఉందని కార్పొరేట్ వర్గాలలో చర్చ జరుగుతోంది.

# ఏపీలో దారుణం మూడేళ్ల బాలికపై హత్యాచారం



**కడప :**చిన్నారుల నుంచి వృద్ధుల వరకు వయసుతో సంబంధం లేకుండా మృగాళ్ల కామానికి స్త్రీలు బలి అవుతూనే ఉంటున్నారు. ఇప్పుడు కడప జిల్లా మైలవరం మండలం కంబాలదిన్నెలో కూడా హృదయాన్ని కలిచివేసే ఘటన చోటు చేసుకుంది. ఓ మూడేళ్ల చిన్నారిపై లైంగిక దాడి చేయడమే కాకుండా.. అనంతరం దారుణంగా హత్య చేసిన ఘటన స్థానికంగా కలకలం రేపుతోంది. నిందితుడిని పట్టుకున్న గ్రామస్థులు దేహశుద్ధి చేసి పోలీసులకు అప్పగించారు. ఈ అనూహ్య ఘటన రాష్ట్ర వ్యాప్తంగా హాట్ టాపిక్ గా మారింది.
ఈ దారుణానికి సంబంధించి పూర్తి వివరాల్లోకి వెళ్తే.. ప్రొద్దుటూరులోని అమృతనగర్‌కు చెందిన దంపతులు, తమ మూడేళ్ల కూతురితో కలిసి బంధువుల పెళ్లికి కంబాలదిన్నెకు వెళ్లారు. వేడుక జరుగుతున్న సమయంలో చిన్నారి పెళ్లి మండపం బయట ఆడుకుంటుండగా.. అదే గ్రామానికి చెందిన ఓ వ్యక్తి అరటి పండు ఇస్తానని ఆశ చూపించి ఆమెను ముళ్ల పొదల్లోకి తీసుకెళ్లి అత్యాచారం చేసి.. హత్య చేశాడు.

# రూ.2200కోట్ల కుంభకోణంలో మాజీ గవర్నర్..

**జమ్మూ కాశ్మీర్ :**జమ్మూ కాశ్మీర్ మాజీ గవర్నర్ సత్యపాల్ మాలిక్ ప్రస్తుతం వార్తల్లో నిలిచారు. ఆయన, మరో ఐదుగురిపై సీబీఐ రూ.2200 కోట్ల అవినీతి కేసులో చార్జిషీట్ దాఖలు చేసింది. చార్జిషీట్ దాఖలైన వెంటనే సత్యపాల్ మాలిక్ ఆసుపత్రిలో ఉన్న ఫోటో ఒకటి బయటపడింది. ఆయన ఆరోగ్యం విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ఎక్స్'లో సత్యపాల్ మాలిక్ ఆసుపత్రిలో ఉన్న ఫోటోను పోస్ట్ చేశారు. ఆ పోస్ట్‌లో "నా శ్రేయోభిలాషుల నుంచి చాలా ఫోన్‌లు వస్తున్నాయి, వాటిని నేను లిఫ్ట్ చేయలేకపోతున్నాను. నా ఆరోగ్యం చాలా క్షీణించింది. నేను ఎవరితోనూ మాట్లాడలేని స్థితిలో ఉన్నాను. మే 11 నుంచి రామ్ మనోహర్ లోహియా ఆసుపత్రిలో చేరాను. ఇన్ఫెక్షన్ ఫిర్యాదుతో ఆసుపత్రిలో చేరారు. ఇప్పుడు పరిస్థితి చాలా తీవ్రంగా ఉంది. గత మూడు రోజులుగా కిడ్నీ డయాలసిస్ చేస్తున్నారు" అని పేర్కొన్నారు.అవినీతి కేసులో ఎలా చిక్కుకున్నారు?రూ.2200 కోట్ల అవినీతి కేసు కిరూ జలవిద్యుత్ ప్రాజెక్టు సంబంధించినది. ఈ ప్రాజెక్టులో సివిల్ వర్క్ కాంట్రాక్టుల కేటాయింపులో అవినీతి జరిగిందన్నది ప్రధాన ఆరోపణ. సీబీఐ దర్యాప్తులో కిరూ ప్రాజెక్టు



కాంట్రాక్టులలో అవకతవకలు జరిగినట్లు తేలింది. కిరూ హైడ్రోపవర్ ప్రాజెక్టు జమ్మూ కాశ్మీర్‌లోని కిష్త్వార్ జిల్లాలో ఉంది. ఈ ప్రాజెక్టును చెనాబ్ వ్యాలీ పవర్ ప్రాజెక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ అమలు చేస్తోంది. సీబీఐ దర్యాప్తు ప్రకారం, ప్రాజెక్టులోని సివిల్ వర్క్‌ల కోసం టెండర్ ప్రక్రియలో తీవ్రమైన అవకతవకలు జరిగాయి. బోర్డు సమావేశంలో టెండర్ ప్రక్రియను ఈ-టెండరింగ్, రివర్స్ ఆక్షన్ ద్వారా తిరిగి నిర్వహించాలని నిర్ణయించారు. అయితే, ఈ నిర్ణయాన్ని అమలు చేయకుండా కాంట్రాక్టును నేరుగా పటేల్ ఇంజనీరింగ్ లిమిటెడ్కు అప్పగించారు.

# విద్యుత్ ఘాతంతో పాడి గేదెలు మృత్యువాత



, రామన్నపేట: యాదాద్రి భువనగిరి జిల్లా, రామన్నపేట మండలం, శోభనాద్రిపురం గ్రామంలో కరెంట్ షాక్‌తో ఐదు పాడి గేదెలు మృతి చెందడం జరిగింది. చనిపోయిన గేదెలు ఒక్కోటి సుమారు ఒక లక్ష నుండి లక్షా యాభై వేల రూపాయల విలువ ఉంటుంది. మృతి చెందిన గేదెల యజమానులైన పాడి రైతులు తమ ఉపాధి పోయిందని, తమకు తీవ్ర నష్టం జరిగిందని బోరున ఏడుస్తూ బాధపడుతున్న పరిస్థితి. మృతి చెందిన గేదెల్లో జక్కలి అయిలయ్యవి మూడు గెదెలు, జక్కలి పద్మ, పోలేపల్లి సత్తయ్య లవి ఒక్కో గేదె ఉన్నాయి. ఈ ప్రమాదానికి గల కారణాలను విచారిస్తున్నారు.

# నరమేధాన్ని ఆపాలి

**మావోయిస్టులతో కేంద్రం చర్చలు జరపాలి**
**ఆపరేషన్ కగార్‌ను నిలిపివేయాలి**
**సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి**




, హైదరాబాద్ : చత్తీస్ గడ్‌లో కేంద్ర బలగాలు చేపట్టిన నరమేధాన్ని తక్షణమే ఆపాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. చత్తీస్ఘడ్‌లో మావోయిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి నంబాల కేశవరావుతో సహా 27మందిని ఎన్‌కౌంటర్ చేయడాన్ని సిపిఎం పార్టీ తీవ్రంగా ఖండిస్తుందన్నారు.చర్చలకు తాము సిద్ధమేనని మావోయిస్టులు పదేపదే చేసిన విజ్ఞప్తులను కేంద్ర ప్రభుత్వం,చత్తీస్ఘడ్ రాష్ట్ర ప్రభుత్వాలు పెడచెవిన పెట్టి అమానవీయంగా మావోయిస్టులను తుడిచిపెట్టే విధానాన్ని అనుసరిస్తున్నాయని విమర్శించారు.పైగా ప్రధాని,హోంమంత్రి ప్రకటనలు ఎన్‌కౌంటర్‌పై హర్షం వ్యక్తం చేయడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమన్నారు. అనేక రాజకీయ పార్టీలు, సంఘాలు,సంస్థలు మావోయిస్టులతో చర్చలు జరిపే విషయాన్ని పరిశీలించాలని పలు విజ్ఞప్తులు చేశాయన్నారు. మావోయిస్టు రాజకీయలతో భిన్నాభిప్రాయం ఉన్నప్పటికీ వారితో వెంటనే చర్చలు జరపాలని, పారామిలటరీ దాడులను ఆపివేయాలని ప్రభుత్వాన్ని కోరారు.చత్తీస్ గడ్ లో జరిగిన ఎన్కౌంటర్ పై సుప్రీంకోర్టు సెట్టింగ్ జడ్జితో న్యాయ విచారణ జరపాలని డిమాండ్ చేశారు.ఆపరేషన్ కగార్‌ను వెంటనే నిలిపివేయాలని కోరారు.మావోయిస్టులతో కేంద్ర ప్రభుత్వం చర్చలు జరపాలన్నారు.అటవీ సంపద,ఖనిజాలు,వనరులు, భూమిని అంబానీ, హదాని వంటి కార్పోరేట్ సంస్థల అధిపతులకు అప్పగించడం కోసమే ఆపరేషన్ చేపట్టిందని విమర్శించారు.శాంతి భద్రతల సమస్యగా సృష్టించి బూటకపు ఎన్కౌంటర్‌లు చేస్తున్నారని అన్నారు.ఆర్థిక,రాజకీయ, సామాజిక,సాంస్కృత సమస్యగా పరిగణించి చర్చల ద్వారా పరిష్కరించాలని సూచించారు.శాంతి భద్రతల సమస్యగా చూడడం సరైనది కాదన్నారు. ప్రజాస్వామ్య హక్కులను కాపాడేందుకు ప్రజలంతా ఉద్యమించాలని అన్నారు.మావోయిస్టులపై దాడుల పేరుతో ఆదివాసులను చంపుతున్నారని విమర్శించారు. తక్షణమే కేంద్ర ప్రభుత్వం మావోయిస్టులతో చర్చలు చేపట్టాలని కోరారు.

# అమీర్పేట్ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ చేసిన మాజీ జెడ్పీ చైర్మన్



మహేశ్వరం : మహేశ్వరం మండలం అమీర్పేట్ గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్ఠాత్మక పథకంగా కొనసాగుతున్న ఇందిరమ్మ ఇండ్లకు ముగ్గు పోయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రంగారెడ్డి జిల్లా మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ తీగల అనిత రెడ్డి హాజరై ఇందిరమ్మ ఇండ్లు కు ముగ్గు పోశారు. అనిత రెడ్డి మాట్లాడుతూ మన ప్రభుత్వంలో అర్హులైన ప్రతి పేదవారికి గుర్తించి ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేసినందుకు మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి గ్రామస్తులు నాయకులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అలాగే మహేశ్వరం నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ కోసం రాత్రి పగలు తేడా లేకుండా మన నియోజకవర్గ ప్రజల కోసం కష్టపడుతున్న మన నాయకుడు కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కిచ్చన్న గారి లక్ష్మారెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సిహెచ్ యాదయ్య, ఆగీరు విద్యాసాగర్, ఆవుల యాదయ్య, ఇందిరమ్మ కమిటీ అధ్యక్షులు ఆవుల రఘుపతి, వర్కల రమేష్ గౌడ్, ఎర్ర చంద్రమోహన్, కడల భాస్కర్, గ్రామ శాఖ అధ్యక్షులు హైతబాద్ రాజేందర్, తొంట ఈశ్వర్, కేజే ప్రసాద్, తొంట నరసింహ, గాజుల ఆనంద్, ఇమ్మడి ప్రవీణ్ పటేల్, తాళ్ల రమేష్ గౌడ్, ఎస్సీ సెల్ గ్రామ శాఖ అధ్యక్షులు నింగోళ్ళ బాల్ రాజ్, మైనారిటీ సెల్ అధ్యక్షులు ఎండీ షఫీ, నిరటి మల్లేష్, ఎరుకల రాజు గౌడ్, మద్దూరి శీను, గ్రామ సెక్రెటరీ నవీన్ యాదవ్, సిహెచ్ బాలు, ఇంద్రమ్మ లబ్ధిదారులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి



మహేశ్వరం : మహేశ్వరం నియోజకవర్గంలోని పలు వివాహ శుభకార్యములకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేసిన మాజీ మంత్రి మహేశ్వరం నియోజకవర్గము ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి వారితో పాటు బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# గో సంరక్షణపై తక్షణ చర్యలు తీసుకున్నందుకు కృతజ్ఞతలు



హైదరాబాద్ : బక్రీద్ కు ముందు గో సంరక్షణపై తక్షణ చర్యలు తీసుకున్నందుకు హైదరాబాద్ సి పి సీవీ ఆనంద్ , హైదరాబాద్ సిటీ ఏసీపీ విక్రమ్ సింగ్ మన్ లకి బి ది చేంజ్ వెల్ఫేర్ సొసైటీకి చెందిన అడ్వకేట్ చల్లా రామ్ కళ్యాణ్ (వ్యవస్థాపక, అధ్యక్షుడు), అడ్వకేట్ మేకల శ్రీనివాస్ యాదవ్ (ప్రాజెక్ట్ హెడ్ -పాప్టెక్షన్), డాక్టర్ స్వప్న మాలి పటేల్ (డైరెక్టర్) లు కృతజ్ఞతలు తెలియజేశారు. త్వరలో రానున్న బక్రీద్ పండుగకు ముందు ప్రత్యేక బృందాల ఏర్పాటుకు సంబంధించి తమ విజ్ఞప్తికి తక్షణమే సానుకూలంగా స్పందించిన సీవీ ఆనంద్ ,విక్రమ్ సింగ్ మన్ కి ( అదనపు పోలీస్ కమిషనర్, లా అండ్ ఆర్డర్) హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. తెలంగాణలో గో సంరక్షణ చట్టాన్ని సమర్థవంతంగా అమలు చేస్తున్న రాష్ట్ర పోలీసు సిబ్బంది , విశ్వసనీయ ఎన్‌జీఓలతో కూడిన అంకితమైన గో సంరక్షణ దళం ఆవశ్యకతను వారి విజ్ఞప్తి హైలైట్ చేసింది. దీనికి ప్రతిస్పందనగా విక్రమ్ సింగ్ మన్ తక్షణమే ప్రశంసనీయమైన చర్య తీసుకున్నారు. ప్రత్యేక కంట్రోల్ రూమ్ నంబర్ కేటాయింపు 8712661155. సమన్వయం చేయడానికి ఏసీపీ ర్యాంక్ అధికారిని నియమించడం, పోలీసు బలగాలతో కలిసి పనిచేయడానికి ధృవీకరించబడిన గో రక్షక బృందాలకు అధికారిక ఐడి కార్డులు జారీ చేయడానికి మద్దతు పలకడం, పండుగ సమయంలో జంతు హక్కులను పరిరక్షించడానికి , మత సామరస్యాన్ని కొనసాగించడానికి కీలకమైన అడుగు అని అన్నారు.

# ఆటపాటలతో కొనసాగుతున్న ఉపాధ్యాయుల శిక్షణ



మలక్ పేట్ : పాఠశాల విద్యాశాఖ తెలంగాణ చేపట్టిన ప్రాథమిక స్థాయి ఉపాధ్యాయుల శిక్షణ కార్యక్రమం నాలు గవ రోజు బండ్లగూడ లోని జీ హెచ్ ఎస్ లో ఆటపాటలతో విజయవంతంగా కొనసాగుతుంది.అందులో భాగంగా శుక్రవారం దారుల్ షిఫా అంద ఉపాధ్యాయులు పాటలతో ఉత్సాహపరిచారు. ఈ సందర్భంగా కోర్సు డైరెక్టర్ కే దశరథ్ మాట్లాడుతూ ప్రతి ఉపాధ్యాయుడు సమయానుగుణంగా బోధన శైలిలో మార్పులు చేసుకోవాలని సూచించారు. ఉపాధ్యాయులు శిక్షణను పూర్తిగా ఉపయోగించుకొని ప్రతి తరగతి గదిలో కనీస విద్య సామర్థ్యాల సాధనపై దృష్టి పెట్టి ప్రభుత్వ పాఠశాలలపై ప్రజల్లో విశ్వాసాన్ని పొందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగు ఆర్ పి లు వందన. శశికళ. సీనియర్( ఉపాధ్యాయులు మందడి వెంకట్ రెడ్డి, శ్రీనివాస్, శంకర్ ,లింగం, రమాదేవి, జానయ్య, సాగర్ రెడ్డి, సరళ, రవీందర్ రెడ్డి, సునీత, చంద్రశేఖర్, దేవరాజ్,. జయసుధ ,హనుమ. సూర్య కుమారి, ఇంతియాజ్ ,రాధారెడ్డి ,యువరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# జన నాయకుడికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన ఉప్పల



ఎల్బీనగర్ : నిరంతరం ప్రజా సంక్షేమం కోసం తపించే నాయకుడు, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతిగా వెలుగుతున్న అభివృద్ధి ప్రధాత, రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫి శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి జన్మదినం సందర్భంగా మినిస్టర్ క్వార్టర్స్ లో మర్యాద పూర్వకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన టి పీసీసీ ప్రచార కమిటీ రాష్ట్ర కో కన్వీనర్, టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ మాజీ ఛైర్మెన్ ,అంతర్జాతీయ ఆర్య వైశ్య ఫెడరేషన్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ , రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్త.

# అంబేద్కర్ అభయహస్తం డిక్లరేషన్‌ను ప్రభుత్వం వెంటనే అమలు చేయాలి

**గిరిజన ఆదివాసి జేఏసీ డిమాండ్**



బంజారా హిల్స్ : అంబేద్కర్ అభయ హస్తం సాధనకోసం చేవెళ్ల డిక్లరేషన్ పై దళిత, గిరిజన ఆదివాసి జె. ఏ. సి జూన్ 26 న సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో నిర్వహిస్తున్న రౌండ్ టేబుల్ సమావేశానికి రావాలని మాజీ మంత్రి మోత్కుపల్లి నర్సింహులు ను శుక్రవారం ఆయన స్వగృహములో కలిసి పుష్ప గుచ్చం అందించి కార్యక్రమానికి రావలసిందిగా దళిత గిరిజన ఆదివాసి జె ఏ సి నాయకులు కండెల వెంకటేశ్వర్లు కోరారు. ఆయన మాట్లాడుతూ దళిత గిరిజన ఆదివాసి కుటుంబాలను అభివృద్ధి బాటలో ఉండాలనే లక్ష్యంతో ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ చేవెళ్లలో నిర్వహించిన అంబేద్కర్ అభయ హస్తమును వెంటనే అమలు చేయాలని కోరారు. తెలంగాణలోని ప్రతి ఎస్సీ, ఎస్టీ కుటుంబానికి రూ.12 లక్షల చొప్పున ఆర్థిక సాయం చేస్తామని,ఎస్సీ,ఎస్టీ ఆదివాసి కుటుంబాల అభివృద్ధి కోసం 12 అంశాలను ప్రకటించిన చేవెళ్ల డిక్లరేషన్ ను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. కాంట్రాక్టు పనుల్లో ఎస్సీ, ఎస్టీలకు రిజర్వేషన్. ఎస్టీలకు మూడు కార్పొరేషన్ ఏర్పాటు. ఎస్సీలకు మూడు కార్పొరేషన్ ఏర్పాటు కోసం ప్రతి ఎస్సీ, ఎస్టీ కుటుంబం నుండి ఇద్దరు తరలిరావాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో జేఏసీ నేతలు నర్సింగ్ రావు ,బొంకూరి సురేందర్, సన్నీ తదితరులు పాల్గొన్నారు.

# సమస్య పరిష్కరించాలంటూ కాలనీవాసులు ఎమ్మెల్యేకు వినతి



హయత్ నగర్ : హయత్ నగర్ డివిజన్ పరిధిలోని కమలనగర్, ఆంధ్రకేసరి నగర్ ,చుట్టుపక్కల కాలనీ వాసులు తమ కాలనీ సమస్య పరిష్కరిం చాలని ఎల్.బి. నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి ని శుక్రవారం క్యాంపు కార్యాలయంలో కలిశారు. ఈ సందర్భంగా కాలనీవాసులు మాట్లాడుతూ గత 40 సంవత్సరాలుగా కాలనీల్లో వేల సంఖ్యలో ఇండ్లు కట్టుకొని జీవనం కొనసాగిస్తున్నామని తెలిపారు. ఇటీవల ఒక ప్రైవేటు వ్యక్తి ఆర్.డీ.ఓ.కార్యాలయంలో ప్రజలు నివసిస్తున్న స్థలాలు నావే అని కేసు వేయడం జరిగింది.దానికి ఆర్.డి.ఓ. స్టేటస్ కో ఇచ్చారు అని అన్నారు. మా యొక్క ఇంటి స్థలాల మీద మీరు ఎలా స్టేటస్ కో ఇస్తారు అని కాలనీల అధ్యక్ష,కార్యవర్గ సభ్యులు ఆర్.డి.ఓ.దగ్గరకు వెళ్లడం జరిగింది.అయితే వారు మరోసారి పరిశీలిస్తామని చెప్పారు.తదనంతరం కాలనీవాసు లు సుధీర్ రెడ్డి దగ్గరకు రావడంతో సుధీర్ రెడ్డి సంబంధించిన ఆర్.డి.ఓ.కి ఫోన్ చేసి ప్రజలు దాదాపు 40 సంవత్సరాల క్రితం ఇండ్లు కట్టుకొని ఉంటున్నారు.ఇండ్ల నిర్మాణ పనుల్లో ప్రభు త్వం అనుమతి ఇచ్చింది.దానిలో భాగంగా బ్యాంకులు లోన్ కూడా ఇవ్వడం జరిగింది.వారు న్యాయంగా ఇండ్లు కట్టుకొనిఉన్నారు.ఎలాంటి కబ్జాలకు పాల్పడలేదని తెలిపారు. అందురు ఇండ్లకు యజమానులు అని తెలిపారు.ఎవరో కబ్జా పెట్టాలని దురుద్దేశంతో వచ్చి మిమ్మల్ని తప్పుదోవ పట్టించారు అని తెలిపారు.అనంతరం కాలనీవాసులను ఉద్దేశించి సుధీర్ రెడ్డి మాట్లా డుతూ ఎవరు ఎలాంటి ఆందోళనలకు గురికావొద్దు అని హామీ ఇచ్చారు. త్వరలోనే కాలనీలో పర్యటిస్తామని తెలిపారు. కార్యక్రమంలో పలువురు కాలనీ అధ్యక్ష,కార్యవర్గసభ్యులు పాల్గొన్నారు.

# కార్మికుల ఐక్యతతోనే హక్కులు సాధిస్తారు

**తెలంగాణ విద్యుత్ ఎంప్లాయిస్ యూనియన్ హెచ్-82 జెండా ఆవిష్కరణ.**



మీర్ పెట్ : తెలంగాణ విద్యుత్ ఎంప్లాయిస్ యూనియన్ హెచ్ -82 నూతన జెండాను రాష్ట్ర నాయకులు షౌకత్ పాషా, సాయిలు ముఖ్య అతిథులుగా హాజరై ఆవిష్కరించారు.శుక్రవారం సరూర్ నగర్ సర్కిల్ పరిధిలో గల చంపాపేట్, సరూర్ నగర్,ఇబ్రహీంపట్నం డివిజన్ల కు చెందిన మూడు సర్కిల పరిధిలో నూతన జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి రాష్ట్ర నాయకులు వచ్చి, స్థానిక ఎంప్లాయిస్ తో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర నాయకులు మాట్లాడుతూ నూతన జెండా ఆవిష్కరణ చేసుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. కార్మికులు ఐక్యతతోనే తమ హక్కులను సాధించుకుంటారని అన్నారు. మా యూనియన్ ఉద్యోగులకు ఎల్లప్పుడూ అండగా ఉంటూ వారి సమస్యలపై రాజీ లేని పోరాటం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఉపేందర్, శ్రీకాంత్ రెడ్డి, కంపెనీ నాయకులు బాల్ రెడ్డి, కావలి వెంకటేష్, పెద్దయ్య, సర్కిల్ నాయకులు శివారెడ్డి, రాజు, ఫయాజ్, డివిజన్ నాయకులు శ్రవణ్ కుమార్, సుధన్ రెడ్డి, ఉదయ్, కిరణ్, హరీష్ రెడ్డి, మహేందర్ రావు, రాజు, ప్రవీణ్, సర్కిల్ కార్యవర్గం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్యేక అలంకరణలో పిల్లలమర్రి శ్రీలక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయ చరిత్ర పుస్తకావిష్కరణ కార్యక్రమం



సూర్యాపేట: మున్సిపాలిటీ పరిధిలోని పిల్లలమర్రి శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయం నందు శుక్రవారం సందర్భంగా స్వామి వారిని అర్చకులు ముడుంబై రఘువరన్ ఆచార్యులు విశేషంగా అలంకరించారు. శుక్రవారం కావటంతో అధిక సంఖ్యలో భక్తులు స్వామిని దర్శించుకున్నారు. అర్చకుడు మాట్లాడుతూ ప్రతి శుక్రవారం స్వామి వారికి పుష్పాలంకరణ సేవ ఉంటుందని భక్తులు ఈ సేవలో పాల్గొని శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి వారికి కృపకు పాత్రులు కాగలరు అని తెలిపారు.అనంతరం దేవాలయ నిర్మాణ ధర్మకర్త మండలి ఆధ్వర్యంలో కీ. శే ఉమ్మెంతల చక్రపాణి వర్ధంతి సందర్భంగా కుటుంబ సభ్యులు ఆయన విగ్రహానికి నివాళులర్పించి తదుపరి చకిలం సుదర్శన్ రావు సేకరించి రచించిన చెన్నకేశవ స్వామి ఆలయ చరిత్ర (త్రిమూర్తి నివాస క్షేత్రం పిల్లలమర్రి) పుస్తక ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త ఉమ్మెత్తల ఆహ్లాద రావు, హరి ప్రసాద్, జగన్నాధ రావు, వరప్రసాదరావు, చక్రధర్ రావు, ఆలయ కమిటీ చైర్మన్ గూకంటి రాజాబాబు రెడ్డి కమిటీ సభ్యులు కందకట్ల రాంబాబు, మల్లికార్జున్ ,శంకర్,గ్రామస్తులు రాపర్తి మహేష్, సోమగాని లింగస్వామి, చెరుకుపల్లి శ్రీనివాస్, గడ్డం వెంకటేశ్వర్లు, సైదులు, తూటిపల్లి సత్తయ్య, అంక బిక్షం తదితరులు పాల్గొన్నారు.

# తహసిల్దార్ లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాం



పోతంగల్ : నిజామాబాద్ జిల్లా పొతంగల్ మండల కేంద్రంలో తహసిల్దార్ లేక ఇబ్బందులు ఎదుర్కొంటు జనం తమ గోడు మీడియాకు విన్నవిస్తున్నారు. పొతంగల్ మండల కేంద్రంలో తాసిల్దార్ గా పనిచేసిన మల్లేష్, ఏ విషయంపై ఇకనుంచి బదిలీ అయ్యారో తెలవదని, ఏది ఏమైనా అంతర్గతంగా కొన్ని విషయాల్లో దళిత ఎమ్మార్వో కావడం వల్లనే అతనికి ఇక్కడి నుంచి బదిలీ చేశారనేది ప్రధాన రూమర్స్, మల్లేష్ ఎమ్మార్వో పనిచేసినప్పుడు పోతంగల్ మండల కేంద్రంలో మంచి సేవలు అందించడం జరిగిందని ప్రజల నోట ఉండే మంచి ఎమ్మార్వో ను హఠాత్తుగా ఇక్కడి నుంచి ఎందుకు బదిలీ చేశారు. అర్థం కావడం లేదని జనం తల్లోడిని పోతున్నారు ఆ కారణం ఇప్పటికీ తెలవదని పలువురు చర్చించుకోవడం విశేషం. ఎమ్మార్వో మల్లేష్ పోయినప్పటి నుంచి ఇప్పటివరకు ఎమ్మార్వో లేరని కోటగిరి ఎమ్మార్వో గంగాధర్ ఇక్కడ ఇన్చార్జి బాధ్యతలు నిర్వహిస్తున్నారని పలువురు చర్చలు చేస్తున్నారు. గంగాధర్ మంచి కర్తవ్యాన్ని నిర్వహిస్తున్నప్పటికీ అదనపు బాధ్యతలు నిర్వర్తిస్తున్నప్పటికీ, అత్యంత రిస్కుతో పనిచేస్తున్నారని, పొతంగల్ మండల కేంద్రంలో తహసిల్దార్ పని చేయాలంటే కత్తి మీద సాములాంటిదని, ఎన్ని అవంతరాలు ఎదురైనా మల్లేష్ గతంలో ఏ విధంగా అయితే బాధ్యతలు చేపట్టారు. గంగాధర్ కూడా అలాంటి బాధ్యతలు నిర్వర్తిస్తూ మంచి సేవలు ప్రజలకు అందిస్తున్నారని ప్రజలు చెప్తున్నారు, ఇన్చార్జి బాధ్యత వల్ల , ఎప్పుడైనా మీటింగ్లు ఉంటే జిల్లా స్థాయి మీటింగ్ ఉంటే ప్రజలకు సేవలు అందలేకపోతున్నాయని ఈ విషయంలోనైనా ఇప్పటికైనా తాసిల్దార్ తో పాటు డిటి నియామకం చేయాలని ప్రజలు, రైతులు కోరుతున్నారు.

# విత్తన షాపులు పోలీస్, అగ్రి జాయింట్ విజిట్స్



నెల్లికుదురు: మండల కేంద్రం నెల్లికుదురు పట్టణంలోని విత్తన షాపులను అగ్రికల్చర్, పోలీస్ శాఖలు సంయుక్తంగా శుక్రవారం విజిట్ చేశాయి. తనిఖీలో ఎస్సై చిర్ర రమేష్ బాబు, ఎంఎఓ షేక్ యాస్మిన్ పాల్గొని పత్తి విత్తనాలు, సీడ్ స్టాక్ రిజిస్టర్లు, బిల్ బుక్స్, స్టాక్ సంబంధించిన పిసిలు, ఇన్వాయిస్ లను వెరిఫికేషన్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాణ్యమైన విత్తనాలను రైతులకు విక్రయించాలని సూచించారు.

# అన్నం పెట్టే అన్నదాతలను కాపాడుకుంటాం

**మార్కెట్ డైరెక్టర్ వస్పుల శ్రీశైలం**



ఆమనగల్లు: ప్రజా ప్రభుత్వ లక్ష్యం.. మార్కెట్ కమిటీ డైరెక్టర్ వస్పుల శ్రీశైలం అన్నదాతలకు అన్న దానం వ్యవసాయ మార్కెట్ ఆవరణలో చరిత్రలో నిలిచిపోయే రీతిలో రైతుల కోసం అన్నదానం చేస్తున్న మార్కెట్ చైర్మెన్ శ్రీమతి యాట గీతా నర్సింహ కి నా హృదయపూర్వక అభినందనలు తెలుపుతున్నానని, మార్కెట్ డైరక్టర్ వస్పుల శ్రీశైలం అన్నారు.అన్నదాతలు బాగుంటే దేశం బాగున్నట్లె అని,అన్నదాతల కోసం మనసుతో మార్కెట్ చైర్మెన్ యాట గీతా నర్సింహ ని ఇన్స్పిరేషన్ గా తీసుకొని మంచి మంచి కార్యక్రమాలు చేస్తున్నారని, కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం లక్ష్యం అన్నదాతల అభివృద్ధి అని శ్రీశైలం అన్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ డైరెక్టర్ వస్పుల శ్రీశైలం, మార్కెట్ సెక్రెటరీ శ్రీనివాస్ రెడ్డి, మార్కెట్ సూపర్వైజర్ రాజ్యలక్ష్మి, మార్కెట్ సిబ్బంది వినోద్, కిరణ్, శరత్ నాయకులు కొప్పు సుదర్శన్, మీడియా కన్వీనర్ కొప్పు విజేందర్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లే దిశగా ప్రతి ఒక్క కార్యకర్త పనిచేయాలి



హైదరాబాద్ : మాజీ పిసిసి అధ్యక్షులు వి.హనుమంత రావు గారు, ఖైరతాబాద్ జిల్లా అధ్యక్షుడు , అంబర్పేట్ నియోజక వర్గం ఇంచార్జ్ డాక్టర్ రోహిన్ రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవానం అంబర్పేటలో అంబర్పేట నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఖైరతాబాద్ జిల్లా అబ్జర్వర్లు వినోద్ కుమార్, సౌజన్య పాల్గొన్నారు.రాబోయే స్థానిక ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ బలోపేతం చేసి దిశగా కార్యచరణను ,దశ నిర్దేశించడానికి ఈ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వి హనుమంతరావు, రోహిన్ రెడ్డి లు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీని బూతు స్థాయి నుండి జిల్లా మరియు రాష్ట్రస్థాయిలలో బలోపేతం చేసేందుకు ప్రతి ఒక్క కాంగ్రెస్ కార్యకర్తలు కృషి చేయాలని , కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు తర్వాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమలు చేసిన సంక్షేమ పథకాలన్నీ ప్రజల్లోకి తీసుకెళ్లే దిశగా ప్రతి ఒక్క కార్యకర్త పనిచేయాల్సిందిగా వారు సూచించారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి జనరల్ సెక్రెటరీ ఆర్. లక్ష్మణ్ యాదవ్, మాజీ ఫ్లోర్ లీడర్ లు పుల్లా నారాయణస్వామి ,ఖైరతాబాద్ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శంభుల ఉషశ్రీ శ్రీకాంత్ గౌడ్, మాజీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మోతా రోహిత్, లక్ పతి యాదగిరి గౌడ్, మాజీ కార్పొరేటర్ గరిగంటి శ్రీదేవి రమేష్, పులి జగన్, హరినాథ్ రెడ్డి టిపిసిసి సెక్రెటరీ శంభుల శ్రీకాంత్ గౌడ్, ఖైరతాబాద్ జిల్లా సెక్రటరీ తోలుపు నూరి కృష్ణ గౌడ్ డివిజన్ ప్రెసిడెంట్ లు, బ్లాక్ ప్రెసిడెంట్ లు, మరియు సీనియర్ కాంగ్రెస్ కార్యకర్తలు, మహిళా కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

## జగన్ జైలుకెళ్లడం, చిప్పకూడు తినడం తప్పదు



**అమరావతి:**వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ త్వరలో జైలుకు వెళ్లబోతున్నారని జమ్మల మడుగు బీజేపీ ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి జోస్యం చెప్పారు. లిక్కర్ స్కాం కేసులో జ గన్ జైలుకెళ్లడం.. చిప్పకూడు తినడం తప్పదని హెచ్చరించారు. ప్రస్తుతం ఆయన చేసిన వ్యాఖ్యలు తెలుగు రాష్ట్రాల్లో సంచలనంగా మారాయి.గత ప్రభుత్వం హయాంలో లిక్కర్ అమ్మకాల్లో భారీగా అవకతవకలు జరిగాయని కేసు నమోదు అయిన విషయం తెలిసిందే. అయితే ఈ కేసుకు సంబంధించి సిట్ అధికారులు ఇప్పటికే పలువురిని అరెస్ట్ చేసి జైలుకు తరలించారు. అలాగే కస్టడీలోకి తీసుకుని మరింతగా విచారణ జరుపుతున్నారు. ఈ నేపథ్యంలో లిక్కర్ స్కామ్‌పై ఆదినారాయణ రెడ్డి మాట్లాడుతూ.. జగన్ మాత్రమే కాకుండా.. కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి కూడా జైలుకు వెళ్లే పరిస్థితి ఏర్పడుతుందని జోస్యం చెప్పారు.ఈ పరిస్థితిని జగన్ కూడా అర్థం చేసుకున్నారని ఎమ్మెల్యే ఎద్దేవా చేశారు. అందుకే ప్రతిరోజూ మీడియా ఎదుట మేకపోతు గాంభీర్యం ప్రదర్శిస్తున్నారని ఆయన విమర్శించారు. అంతే కాకుండా సీఎం చంద్రబాబు నాయుడుపై జగన్ చేసిన వ్యాఖ్యలకి స్పందిస్తూ.. లిక్కర్ స్కాం ఉందని బేతాళ కథలు చెబుతున్నారంటూ మండిపడ్డారు. చంద్రబాబును విమర్శించే నైతిక హక్కు జగన్‌కి లేదంటూ కామెంట్స్ చేశారు.

గత ఐదేళ్లలో జగన్ ప్రభుత్వం చేసిన అప్పులతో రాష్ట్ర ఆర్థిక పరిస్థితి పూర్తిగా దిగజారిందని ఆరోపించారు. అయితే ప్రస్తుతం బీజేపీ మద్దతుతో ఏర్పడిన కూటమి ప్రభుత్వం, రాష్ట్రాభివృద్ధికి కృషి చేస్తోందని ఆదినారాయణ రెడ్డి తెలిపారు. పలు కీలక రంగాల్లో అభివృద్ధి పనులకు పునాదులు వేసినట్లు పేర్కొన్నారు. మరోవైపు లిక్కర్ స్కాంలో ఇంకా ఎంతమంది నేతలు అరెస్ట్ అవతారో అని సర్వత్రా చర్చ నడుస్తోంది.

## ఏపీలో మెగా డీఎస్సీ వాయిదా పిటిషన్లు-సుప్రీం కీలక నిర్ణయం




**అమరావతి:**ఏపీలో గత వైసీపీ ప్రభుత్వం ఇచ్చిన డీఎస్సీ నోటిఫికేషన్ ను రద్దు చేసి కొత్తగా మెగా డీఎస్సీ నిర్వహించేందుకు వీలుగా కూటమి సర్కార్ ఇప్పటికే నోటిఫికేషన్ ఇచ్చింది. ఈ మేరకు టెట్ పరీక్షలు కూడా నిర్వహిస్తోంది. అయితే షెడ్యూ ల్ ప్రకారం త్వరలో జరగాల్సిన ఈ పరీక్షలను వాయిదా వేయాలని కోరుతూ పలువురు అభ్యర్థులు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్లపై ఇవాళ సుప్రీంకోర్టు కీలక నిర్ణయం తీసుకుంది.రాష్ట్రంలో డీఎస్సీతో పాటు టెట్ పరీక్షలు కూడా వాయిదా వేయాలని కోరుతూ దాఖలైన పిటిషన్లపై ఇవాళ సుప్రీంకోర్టులోని జస్టిస్ దీపాంకర్ దత్తా నేతృత్వంలోని ధర్మాసనం విచారణ జరిపింది. ఈ మేరకు ఆరుగురు అభ్యర్థులు దాఖలు చేసిన పిటిషన్ పై విచారణ జరిపిన సుప్రీం ధర్మాసనం.. వీరు లేవనెత్తిన కారణాలు సమంజసంగా లేవని అభిప్రాయపడింది. దీంతో వీరి పిటిషన్లను కొట్టేస్తూ నిర్ణయం తీసుకుంది.అయితే ఇతరత్రా సమస్యలు ఏవైనా ఉంటే మాత్రం రాష్ట్ర హైకోర్టును ఆశ్రయించాల్సిందిగా పిటిషన్లు దాఖలు చేసిన అభ్యర్థులకు సుప్రీంకోర్టు సూచించింది. ప్రస్తుతానికి వీరు దాఖలు చేసిన పిటిషన్లను కొట్టేస్తూ రాష్ట్రంలో డీఎస్సీ, టెట్ పరీక్షలు యథావిధిగా నిర్వహించుకోవచ్చని ప్రభుత్వానికి సూచించింది. దీంతో ప్రభుత్వం వచ్చే నెల 6 నుంచి జూలై 6 వరకూ ఈ పరీక్షలు నిర్వహించి టీచర్ల ఖాళీలను భర్తీ చేసేందుకు సిద్ధమవుతోంది. మొత్తం 16347 పోస్టులకు ఈసారి డీఎస్సీ పరీక్షలు నిర్వహించనున్నారు.

## రికార్డ్స్ డిలీట్ లిక్కర్ స్కాంలో బిగ్ ట్విస్ట్




**అమరావతి:**ఏపీ మద్యం కుంభకోణంలో మరో మలుపు. ఇప్పటివరకూ గత వైసీపీ ప్రభుత్వంలో భారీ మద్యం కుంభకోణం జరిగిందని, దాదాపు 4 వేల కోట్లు చేతులు మారాయని, ఈ డబ్బులు అంతిమంగా వైఎస్ జగన్ కు చేరిందని ఆరోపిస్తున్న కూటమి సర్కార్ రూటు మార్చింది. నిన్న మద్యం స్కాంపై స్పందిస్తూ వైఎస్ జగన్.. చంద్రబాబు తనపై ఉన్న లిక్కర్ స్కాం ఆరోపణలు బలహీనపర్చేందుకు వైసీపీ లిక్కర్ స్కాం చేసిందంటూ తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని ఆరోపించారు. దీనిపై కూటమి నేరుగా సమాధానం ఇవ్వకపోవడంతో వైసీపీ దూకుడు పెంచింది.మద్యం కుంభకోణం అంటూ ప్రభుత్వం చేస్తున్న హడావిడిపై నిన్న ప్రెస్ మీట్ పెట్టిన వైఎస్ జగన్ .. చంద్రబాబుపై గతంలో నమోదైన లిక్కర్ కేసును బలహీనపర్చేందుకు వైసీపీపై లిక్కర్ స్కాం ఆరోపణలు చేస్తున్నారని ఆరోపించారు. దీనిపై కూటమి నుంచి స్పందన లేదు. అయితే జగన్ పై ఇతరత్రా ఆరోపణలు చేస్తున్న కూటమి ప్రభుత్వం ఇవాళ తమకు అనుకూలమైన పత్రికల్లో లిక్కర్ స్కాం రికార్డులు కాలిపోయాయంటూ ఓ కథనం రాయించిందంటూ వైసీపీ ఆరోపిస్తోంది. దీనిపై పార్టీ సీనియర్ నేత శైలజానాథ్ ఘాటు కౌంటర్ ఇచ్చారు.ముందు జగన్ నిన్న సంధించిన ప్రశ్నలకు సీఎం చంద్రబాబు సమాధానం చెప్పాలని శైలజానాథ్ డిమాండ్ చేశారు. చంద్రబాబు హయాంలో జరిగిన లిక్కర్ స్కామ్‌ను ఆధారాలతో సహా వైయస్ జగన్ బయటపెట్టారని, దానికి బదులివ్వలేక ఎల్లో మీడియా 'ఈనాడు' ద్వారా ఒక అబద్ధపు కథనాన్ని రాయించారని మండిపడ్డారు. బేతాళకథల్లో భాగంగా కూటమి ప్రభుత్వం సృష్టించిన లిక్కర్ స్కామ్‌కు సంబంధించి కోట్ల పేజీల సమాచారంను డిలీట్ చేశారంటూ ఈనాడులో రాయించడం ఆశ్చర్యం కలిగిస్తోందన్నారు.

ఓవైపు డేటా మొత్తం నాశనం చేశారంటూనే, మరోవైపు బ్యాక్ ఎండ్ లో డేటాను సేకరించామనడం చూస్తుంటే చేసిన తప్పులను ఎలా కప్పిపుచ్చుకోవాలనే ప్రయత్నమే కనిపిస్తోందని శైలజానాథ్ ఎద్దేవా చేశారు. నిన్న జగన్ వేసిన ప్రశ్నలకు, ఎక్స్ ద్వారా అన్ని రాజకీయ పార్టీలకు పంపిన ప్రశ్నలకు సమాధానం చెప్పాలన్నారు. ప్రభుత్వం కక్షపూరితంగా కేసులు పెట్టి, చట్టాలను ఉల్లంఘించి, దర్యాప్తు సంస్థలను చేతుల్లోకి తీసుకుని, అధికార దుర్వినియోగంకు పాల్పడుతున్నారని జగన్ చేసిన ఆరోపణల్ని శైలజానాథ్ ప్రస్తావించారు.

## రికార్డు స్థాయిలో శ్రీవారి భక్తులకు దర్శనం ఒకే రోజులో



**తిరుమల:**తిరుమలలో వేసవి రద్దీ క్రమేణా పెరుగుతోంది. ఈ నెలలో రద్దీ ఎక్కువగా ఉంటుంద ని తొలుత అంచనా వేసినా.. ఆశించిన స్థాయిలో రద్దీ కనిపించ లేదు. కాగా, గత వారం నుంచి రద్దీ పెరుగు తోంది. అందులో భాగంగా రికార్డు స్థాయిలో శ్రీవారి భక్తులకు దర్శనం దక్కింది. ఇక.. టీటీడీ భక్తుల ఏర్పాట్ల పైన ప్రత్యేకంగా ఫోకస్ చేసింది. అందులో భాగంగా ఈవో, ఏఈవో భక్తులకు అందుతున్న సదుపాయా పైన తనిఖీలు చేసారు. కీలక ఆదేశాలు ఇచ్చారు.దర్శనంలో కొత్త రికార్డుఈ ఏడాది వేసవిలో రద్దీ క్రమేణా పెరుగుతోంది. తిరుమలలో గత వారం రోజులుగా భక్తుల తాకిడి పెరిగింది. సాధారణంగా గురువారం ఉదయం తిరుప్పావడ సేవ, సాయంత్రం పూలంగి సేవ ఉన్న కారణంగా భక్తులకు దర్శన సాధారణంగా రెండు మూడు గంటలు పైగా తగ్గుతుంది. కాగా, ప్రతీ గురువారం సాధారణంగా కేవలం 62 నుండి 63 వేల మంది భక్తులు మాత్రమే శ్రీవారిని దర్శించుకుంటారు. అయితే నిన్న (గురువారం) అదనపు ఈవో సిహెచ్ వెంకయ్య చౌదరి నేతృత్వంలో, తిరుమలలోని అన్ని విభాగాలను ఎప్పటికప్పుడు సమన్వయపరుస్తూ, దాదాపు పదివేల మందికి పైగా భక్తులకు దర్శనం ఇవ్వడం జరిగింది. దీంతో, తొలిసారి గురువారం నాడు 72,579 మంది శ్రీవారిని దర్శించుకున్నారు.ఇంత పెద్ద మొత్తంలో భక్తులకు దర్శనం దక్కటం పైన అదనపు ఈవో విశేష కృషి చేసిన అన్ని విభాగాల సిబ్బందిని అభినందించారు. ఇక.. టిటిడి ఈఓ శ్యామలారావు తిరుమలలోని సహజ శిలా తోరణం మరియు చక్ర తీర్థాన్ని గురువారం ఆకస్మిక తనిఖీ చేశారు. తన తనిఖీలో భాగంగా ఈ ప్రాంతాలలో పార్కింగ్, శుభ్రత, మొదలైన అంశాలను ఆయన క్షుణ్ణంగా పరిశీలించారు. తరువాత చక్ర తీర్థం రాతి కొండలో చెక్కి ఉన్న శ్రీ సుదర్శన చక్రత్తాళ్వార్, నరసింహ స్వామి, ఆంజనేయ స్వామి ప్రతిమలను మరియు అక్కడే ఉన్న శ్రీ శివుని సాన్నిధ్యాన్ని కూడా పరిశీలించారు. టీటీడీ అధికారులకు ప్రాంగణంలో పరిశుభ్రత మెరుగుపరచాలని ఈవో ఆదేశించారు.

# భారత్ కు బెదిరింపులు పాక్ ఆర్మీ నోట ఉగ్రవాదుల మాట



**న్యూఢిల్లీ:**పాకిస్థాన్ లోని సైనికులు, ఉగ్రవాదులు వేరు వేరు కాదని.. వారిద్దరూ అవిభక్త కవలలని.. కాకపోతే ఆర్మీని ప్రపంచానికి పరిచయం చేసిన పాక్, ఉగ్రవాదులను మాత్రం రహస్యంగా పెంచుతుందని అంటారు! అందుకే... పాకిస్థాన్ లోని ఆర్మీ మాట ఉగ్రవాదుల మాట ఒకేలా ఉంటుంది.. ఈ నేపథ్యంలో ఆ విషయం మరోసారి రుజువయ్యే రెండు వీడియోలు తెరపైకి వచ్చాయి.అవును... పహల్గాం ఉగ్రదాడికి ఒక కారణం పాకిస్థాన్ ఆర్మీ చీఫ్ ప్రసంగం కూడా అనే సంగతి తెలిసిందే. ఆ ఉగ్రదాడికి కొన్ని రోజుల ముందు పాకిస్థాన్ ఆర్మీ చీఫ్ మునీర్ చేసిన ప్రసంగం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. అనంతరం.. ఉగ్రదాడి జరిగింది! ఆ సమయంలో "ఆపరేషన్ సిందూర్"తో ఉక్కిరి బిక్కిరి చేసే ముందు పాక్ ను దౌత్యపరమైన దెబ్బలతో శిక్షించింది భారత్.ఇందులో భాగంగా... పాక్ తో చేసుకున్న సింధూ జలాల ఒప్పందం అమలును భారత్ నిలిపేసింది. ఇది పాకిస్థాన్ ను కొట్టిన దౌత్యపరమైన ఓ గొప్పదెబ్బగా చెబుతారు. అయితే.. దీనిపై స్పందించిన పాక్ నేతలు.. పలుమార్లు భారత్ పై అనుచిత వ్యాఖ్యలు చేశారు. ఈ క్రమంలో పాక్ సైనిక ప్రతినిధి భారత్ పై మూర?పు ప్రేలాపనలు పేలారు!తాజాగా ఈ విషయంపై స్పందించిన పాక్ ఆర్మీ ప్రతినిధి లెఫ్టినెంట్ జనరల్ అహ్మద్ షరీఫ్ చౌదరి.. "తమకు వచ్చే నీటిని భారత్ అడ్డుకుంటే అక్కడి ప్రజల ఊపిరి ఆపేస్తాం.. సింధూ నదిలో జలాలకు బదులుగా వారి రక్తం పారుతుంది" అని అన్నారు. దీనిపై సర్వత్రా విమర్శలు వెల్లివెత్తుతున్నాయి.ఈ సందర్భంగా సింధూ నదీ జలాల ఒప్పందాన్ని భారత్ రద్దు చేసిన నేపథ్యంలో స్పంది చిన లష్కరే తోయిబా చీఫ్ హాఫీజ్ సయీద్ మాట్లాడుతూ... "మీరు నీటిని ఆపేస్తే, దేవుడు కోరుకుంటే, మేము మీ శ్వాసను ఆపేస్తాము.. ఆపై ఈ నదులలో రక్తం ప్రవహిస్తుంది" అని చేసిన వ్యాఖ్యలను గుర్తుచేస్తున్నారు. పాక్ లో ఉగ్రవాదులకు, ఆర్మీకి తేడా లేదని అంటున్నారు.లష్కరే తోయిబా చీఫ్ తరహాలోనే ఇలా పాక్ ఆర్మీ ప్రతినిధి చేసిన వ్యాఖ్యలపై స్పందించిన ఆఫ్ఘాన్ మాజీ పార్లమెంట్ సభ్యులు మరియం సోలైమాఖిల్ తీవ్రంగా ఖండించారు. దేశానికి చెందిన ఓ సైనికాధికారి ఇలా మాట్లాడటం సరైన చర్య కాదని.. పాకిస్థాన్ అధికారులు అక్కడి ఉందని పేర్కొన్నారు.

# మీ పోస్టుల అర్థమేంటి సజ్జల భార్గవ్ పై సుప్రీంకోర్టు తీవ్ర ఆగ్రహం



**అమరావతి:**వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ (వైసీపీ) సోషల్ మీడియా మాజీ కన్వీనర్ సజ్జల భార్గవరెడ్డికి సుప్రీంకోర్టులో చుక్కెదురైంది. సోషల్ మీడియాలో అసభ్యకర పోస్టులకు సంబంధించిన కేసుల్లో ఆయనకు ముందస్తు బెయిల్ ఇచ్చేందుకు అత్యున్నత న్యాయస్థానం నిరాకరించింది. అరెస్ట్ నుంచి రెండు వారాల పాటు మధ్యంతర ఉపశమనం కల్పించిన సుప్రీంకోర్టు, ఈలోపు ట్రయల్ కోర్టును ఆశ్రయించాలని ఆదేశించింది.

విచారణ సందర్భంగా జస్టిస్ పంకజ్ మిత్తల్, జస్టిస్ ఎస్వీఎన్ భట్టి ధర్మాసనం సజ్జల భార్గవరెడ్డిపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. సోషల్ మీడియాలో ఆయన పెట్టిన పోస్టులపైనా తీవ్ర అభ్యంతరం తెలిపింది. "సోషల్ మీడియాలో మీరు పెట్టిన పోస్టులు మాకు అర్థం కాలేదనుకున్నారా? ఏ ఆలోచనతో పోస్టులు పెట్టారో ఆ మాత్రం తెలుసుకోలేమా? ఆ పోస్టులు భరించరాని స్థాయికి వెళ్లాయి. తప్పు ఎవరు చేసినా తప్పే. ఇలాంటి వాటిని వ్యవస్థ క్షమించదు.. తప్పక శిక్షిస్తుంది. సోషల్ మీడియా దుర్వినియోగం కేసుల్లో త్వరగా బెయిల్ వస్తుందనుకోవద్దు. అలా బెయిల్ వస్తే ప్రతి ఒక్కరూ ఇష్టారీతిన వ్యవహరిస్తారు" అని సుప్రీంకోర్టు ఘాటుగా వ్యాఖ్యానించింది. భావప్రకటనా స్వేచ్ఛకు హద్దులు ఉంటాయని, దానిని దుర్వినియోగం చేస్తే తీవ్ర పరిణామాలు ఉంటాయని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. రాజకీయ నాయకులు, కార్యకర్తలు సోషల్ మీడియాను బాధ్యతాయుతంగా ఉపయోగించుకోవాల్సిన అవసరాన్ని ఈ తీర్పు నొక్కి చెబుతోంది.

గత గురువారం (మే 15వ తేదీన), జస్టిస్ పంకజ్ మిట్టల్, జస్టిస్ ఎస్వీఎన్ భట్‌లతో కూడిన ధర్మాసనం ఎదుట సజ్జల భార్గవ్ పిటిషన్‌పై విచారణ జరిగింది. సీనియర్ న్యాయవాదులు అందుబాటులో లేకపోవడంతో కేసును వాయిదా వేయాలని సజ్జల భార్గవ్ తరపు న్యాయవాది సుప్రీం ధర్మాసనాన్ని కోరారు. అయితే, ఇది ఎస్సీ, ఎస్టీ కేసు కావడంతో ట్రయల్ కోర్టుకే వెళ్లాలని, ఇక్కడ విచారణ సాధ్యం కాదని ధర్మాసనం స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలో సీనియర్ న్యాయవాది వాదనల కోసం ఈ కేసును వచ్చే వారానికి వాయిదా వేసింది.

# మాస్కో ఎయిర్‌పోర్ట్‌పై డ్రోన్ దాడి భారత ఎంపీల విమానం గాల్లోనే ఉత్కంఠ



**న్యూఢిల్లీ:**అంతర్జాతీయ దౌత్య సంబంధాలు, భద్రతా పరమైన ఉద్రిక్తతలు ఎలా ఒకేసారి ప్రభావితం చేస్తాయో చెప్పడానికి రష్యా రాజధాని మాస్కోలో తాజాగా జరిగిన ఒక సంఘటన నిదర్శనం. పాకిస్తాన్ ఉగ్రవాదుల కుట్రలను ప్రపంచానికి తెలియజేయడానికి మాస్కో చేరుకున్న భారత పార్లమెంటరీ బృందం విమానం, ఉక్రెయిన్ డ్రోన్ దాడి కారణంగా గాల్లోనే చాలాసేపు చక్కర్లు కొట్టాల్సి వచ్చింది. రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ గతంలోనే ఇలాంటి పరిస్థితుల గురించి అంచనా వేయడం ఈ ఘటనకు మరింత ప్రాధాన్యతను తీసుకొచ్చింది.డీఎంకే ఎంపీ కనిమొళి నేతృత్వంలోని భారత ప్రతినిధి బృందం, పాకిస్తాన్‌లో తిష్ట వేసిన ఉగ్రవాదుల కార్యకలాపాలను రష్యా ప్రభుత్వానికి, అక్కడి ఉన్నతాది .కారులకు, నిపుణులకు తెలియజేయడానికి మాస్కో పర్యటనకు వెళ్ళింది. ఈ పర్యటన భారత్‌కు వ్యతిరేకంగా జరిగే ఉగ్రవాద కార్యకలాపాలను అంతర్జాతీయ వేదికపై ఎండగట్టడంలో కీలకమైనది. అయితే, భారత బృందం విమానం మాస్కో గగనతలంలోకి ప్రవేశించిన వెంటనే, ఉక్రెయిన్ డ్రోన్ దాడికి పాల్పడింది. మాస్కోలోని విమానాశ్రయాలను లక్ష్యంగా చేసుకుని ఈ దాడులు జరిగాయి. దీంతో అప్రమత్తమైన రష్యా అధికారులు, మాస్కోలోని అన్ని విమానాశ్రయాలలో విమానాల రాకపోకలను వెంటనే నిలిపివేశారు.రష్యా తీసుకున్న ఈ నిర్ణయం కారణంగా, కనిమొళి నేతృత్వంలోని భారత ప్రతినిధి బృందం ప్రయాణిస్తున్న విమానం ల్యాండ్ అవ్వడానికి అనుమతి లేకుండా చాలా నిమిషాల పాటు మాస్కో గగనతలంలోనే చక్కర్లు కొట్టాల్సి వచ్చింది. ఈ అనూహ్య పరిణామంతో బృందంలో కొంత ఆందోళన కలిగింది. చాలా సేపటి తర్వాత సురక్షితంగా భూమిపై దిగారు. చివరికి, భద్రతా పరిస్థితులు అదుపులోకి రావడంతో మాస్కో విమానాశ్రయానికి 'గ్రీన్ సిగ్నల్' లభించింది. దీంతో భారత ప్రతినిధి బృందం ప్రయాణిస్తున్న విమానం సురక్షితంగా మాస్కోలో ల్యాండ్ అయింది.విమానం ల్యాండ్ అయిన తర్వాత, భారత ప్రతినిధి బృందానికి మాస్కోలో భారత రాయబారి వినయ్ కుమార్ స్వాగతం పలికారు. రష్యా ప్రభుత్వానికి, అక్కడి సీనియర్ పార్లమెంటు సభ్యులకు, అధికారులకు, నిపుణులకు పాకిస్తాన్‌లో తిష్టవేసిన ఉగ్రవాదుల గురించి, వారు ప్రపంచానికి ఎలా ప్రమాదకరంగా మారుతున్నారో వివరించడం ఈ పర్యటన ప్రధాన ఉద్దేశ్యం. ఈ ఘటనపై రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ గతంలో చేసిన వ్యాఖ్యలను గుర్తుచేసుకోవాలి. ఇటీవల డొనాల్డ్ ట్రంప్‌తో మాట్లాడినప్పుడు పుతిన్, "ఏ ఇతర దేశం నుండి ప్రభుత్వ ప్రతినిధి బృందాలు రష్యాకు రావాలని చూసినప్పుడు, ఉక్రెయిన్ మాస్కోపై డ్రోన్ దాడులు చేస్తుంది" అని అన్నారు. ఈ భయం కారణంగా రష్యాకు రావడం మానేస్తారు అని పుతిన్ అభిప్రాయపడ్డారు. భారత బృందం రాక సమయంలోనే డ్రోన్ దాడి చేకూర్చింది.

# తెలంగాణలో 'స్థానిక' సమరం ముహూర్తం ఫిక్స్



**న్యూఢిల్లీ:**తెలంగాణలో స్థానిక ఎన్నికల సమరం ప్రారంభం కానుంది. తాజాగా సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం కొన్నాళ్లుగా స్థానిక సంస్థల ఎన్నికలపై ఫోకస్ పెంచింది. అయితే.. దీనిపై ఎప్పటికప్పుడు ఊహాగానాలే తప్ప.. ఇప్పటి వరకు ఇతమిత్థంగా డేట్‌ను ఫిక్స్ చేయలేదు. కానీ.. ఇప్పుడు దీనిపై పెద్ద ఎత్తున ఫోకస్ చేయడం పాటు.. ముహూర్తం కూడా నిర్ణయించారని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. దీని ప్రకారం.. జూన్ చివరి వారంలో స్థానిక ఎన్నికల సమరం నిర్వహించాలని నిర్ణయించినట్లు తెలిసింది.అయితే.. దీనిపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. గత కొన్నాళ్లుగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం గ్రామీణ ఓటు బ్యాంకుపై కన్నేసింది. గ్రామ పంచాయతీల పెండింగ్ బిల్లులు క్లియర్ చేయడంతో పాటు ప్రభుత్వ పథ కాల అమలును వేగవంతం చేస్తోంది. రైతులకు ఇస్తామన్న రుణ మాఫీ విషయంలోనూ క్లారిటీ ఇస్తోంది. ఇంకా అర్హులు ఉంటే నమోదు చేసుకోవాలని కూడా చెబుతోంది. ఈ నేపథ్యంలో తాజాగా ఎన్నికల కోణం బయటకు రావడం గమనార్హం.

ఇదిలావుంటే.. గత కొన్ని రోజులుగా గ్రామీణ వాతావర ణంలోనూ రాజకీయ సందడి ప్రారంభమైంది. మంత్రులు, అధికారులు కూడా గ్రామాల్లో పర్యటిస్తున్నారు. అక్కడి సమస్యలు తెలుసుకుంటున్నారు. ప్రజలకు హామీలపై హామీలు ఇస్తున్నారు. ఇటీవల సీతక్క, భట్టి విక్రమార్క వంటివారు కూడా.. గ్రామాల్లో పర్యటించారు. ఇక, సీఎం రేవంత్‌రెడ్డి కూడా.. ఈ వారంలోనే గ్రామాల్లో పర్యటించేందుకు ప్లాన్ చేసుకుంటున్నట్టు సమాచారం.ఈ పరిణామాలను చూస్తే.. గ్రామీణ భారతంలో కీలకమైన ఎన్నికలకు పప్రభుత్వం సిద్ధమవుతోందన్న చర్చ జోరుగా సాగుతుండగా.. ఇప్పుడు ఏకంగా.. డేట్ కూడా ఫిక్స్ చేశారని తెలుస్తోంది. తాజాగా సర్పంచ్ ఎన్నికలపై కీలక అప్డేట్ వచ్చింది. ప్రభుత్వం ఎన్నికల నిర్వహణకు ముహూర్తం ఫిక్స్ చేసిందని సీనియర్ నాయకులు చెబుతున్నారు. ఇప్పటి వరకు ప్రభుత్వంపై సానుకూల దృక్పథం ఉండడం.. బీఆర్ ఎస్ పూర్తిగా పుంజుకోకపోవడం.. పైగా అంతర్గత కలహాలతో పార్టీ సతమతమవుతున్న నేపథ్యంలో ఇదే సరైన సమయమని రేవంత్ భావిస్తున్నట్టు చెబుతున్నారు.

# రేయింబవళ్లు.. తమ్ముళ్లు అక్కడే



**కడప :**టీడీపీ అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఈ ఏడాది మహానాడుకు మరో నాలుగు రోజులు మాత్రమే గడువు ఉంది. ఈ నెల 27-29 మధ్య మూడు రోజుల పాటు మహానాడును అంగరంగ వైభవంగా నిర్వహించా లని పార్టీ నిర్ణయించింది. అంతేకాదు.. దీనిని ప్రతిష్టాత్మకంగా కూడా తీసుకుంది. కడపలో తొలిసారి నిర్వహిస్తుండడం.. కూటమి ప్రభుత్వం జోరుగా ముందుకు సాగుతున్న నేపథ్యంలో ఈ దఫా మహానాడు ను ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారు.ఇప్పటికే మహానాడు నిర్వహణకు.. పార్టీ అధినేత చంద్రబాబు 19 కమిటీలను ఏర్పాటు చేశారు. అయితే.. మధ్యలో ఆపరేషన్ సిందూర్ కారణంగా వాయిదా వేయాలని అనుకోవడంతో మహానాడు పనులు కొంత మందగించాయి. తర్వాత.. భారత్-పాక్‌ల మధ్య పరిస్థితులు కొంత మేరకు సర్దుబాటు కావడంతో మహానా డును నిర్వహించాలని నిర్ణయించారు. అయితే.. అప్పటికి నాలుగైదు రోజులు పనులు ముందుకు సాగక పోవడంతో ఎక్కడి పనులు అక్కడే నిలిచిపోయాయి. తాజాగా గురువారం సాయంత్రం దీనిపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన మంత్రి నారా లోకేష్.. పనులు వేగవంతం చేసేందుకు ఆదేశాలు ఇచ్చారు. రాయలసీమ సహా నెల్లూరు, ప్రకాశం జిల్లాలకు చెందిన సీనియర్లు, ద్వితీయ శ్రేణి నాయకులు హుటాహుటిన కడపకు వెళ్లాలని.. తలా ఒక్కరు పనిని పంచుకో వాలని ఆయన సూచించారు. అంతేకాదు.. రేయింబవళ్లు పనులు చేస్తే తప్ప.. నాలుగు రోజుల్లో ఏర్పాట్లు పూర్తి కావని కూడా తేల్చి చెప్పారు. అదేసమయంలో అధికార యంత్రాంగానికి కూడా పలు సూచనలు చేశారు.ప్రజలు, నాయకుల భద్రత, ట్రాఫిక్ క్లియరెన్స్, వర్షం వచ్చినా.. ఎలాంటి ఇబ్బందులులేకుండా సాగేలా ఏర్పాట్లు చేయాలని.. అవసరమైతే.. షిఫ్టుల వారీగా పనిచేయాలని.. పనులు ఎట్టి పరిస్థితిలోనూ ఆగడానికి వీల్లేదని.. 26వ తేదీ మధ్యాహ్నం 3 గంటలకు పనులు పూర్తికావాలని కూడా డెడ్‌లైన్ పెట్టారు. దీంతో తమ్ముళ్లు హుటాహుటిన కడపకు చేరుకుని రేయింబవళ్లు అక్కడే ఉండి.. పనులు చేయించేందుకు కార్యాచరణ చేపట్టారు. మొత్తానికి ఈ నాలుగు రోజులు మహానాడు పనులు జోరుగా సాగుతాయని అధికారులు కూడా చెబుతున్నారు.

# మిచెల్ మార్ష్ మెరుపు సెంచరీ



వరుస విజయాలతో ఐపీఎల్ సీజన్ 2025 తొలిస్థానంలో నిలిచి జోరు మీద ఉన్న గుజరాత్ టైటాన్స్‌కు లక్నో సూపర్ జియాంట్స్ ఝలక్ ఇచ్చింది. ప్లేఆఫ్స్‌కు తొలిసారి చేరుకున్న గుజరాత్ లీగ్ మ్యాచ్‌లో హ్యాట్రిక్ విజయాల అనంతరం ఒక ఓటమిని చవిచూసింది. ప్లేఆఫ్స్‌కు చేరకపోయినా పరువు నిలబెట్టుకోవాలనే కసితో ఆడిన లక్నో మంచి విజయాన్ని అందుకుంది. 33 పరుగుల తేడాతో ఎల్‌ఎస్‌జీ మ్యాచ్‌ను సొంతం చేసుకుంది.టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన లక్నో సూపర్ జియాంట్స్ 20 ఓవర్లలో రెండు వికెట్లు మాత్రమే కోల్పోయి 235 పరుగులు సాధించింది. మిచెల్ మార్ష్ బ్యాట్‌తో దుమ్మురేపడంతో భారీ స్కోర్ సాధ్యమైంది. చివరి రెండో లీగ్ మ్యాచ్‌లో మిచెల్ 64 బంతుల్లో 117 పరుగులతో అదరగొట్టాడు. 10 ఫోర్లతో చెలరేగగా.. 8 సిక్సర్లతో గుజరాత్ బౌలర్లపై విజృంభించాడు. ఓపెనర్ మర్‌క్రమ్ 36 పరుగులు చేయగా.. కెప్టెన్ రిషబత్ పంత్ 16 పరుగులు చేసి నాటౌట్‌గా నిలిచాడు. మిచెల్‌కు సహకరిస్తూ నికోలస్ పూరన్ 27 బంతుల్లో 56 పరుగులు చేసి అర్ధ శతకాన్ని నమోదు చేశాడు. 4 ఫోర్లు, 5 సిక్సర్లు బాది నాటౌట్‌గా నిలిచాడు. మిచెల్ మార్ష్ బ్యాటింగ్ ముందు గుజరాత్ బౌలర్లు తేలిపోయారు. స్టార్ బౌలర్లు ఉన్నా కూడా లక్నోను పరుగులు తీయకుండా నియంత్రించలేకపోయారు. అర్షద్ ఖాన్, సాయి కిశోర్ మాత్రమే అతికష్టంగా రెండు వికెట్లు తీశారు. లక్నో విధించిన భారీ స్కోర్‌ను గుజరాత్ టైటాన్స్ సాధించలేకపోయింది. 9 వికెట్లు కోల్పోయి 202 పరుగులు చేసింది. షారూక్ ఖాన్ అర్ధశతకం మినహా మిగతా బ్యాటర్లు భారీ స్కోర్ సాధించలేకపోయారు. సాయి సుదర్శన్ (21) తక్కువ స్కోర్ చేయగా.. కెప్టెన్ శుభమన్ గిల్ నుంచి కూడా భారీ స్కోర్ రాలేదు. 35 పరుగులకు ఔటవగా.. జోస్ బట్లర్ 33 పరుగులు చేశాడు. షెర్ఫానే రూథర్‌ఫోర్డ్ 22 బంతుల్లో 38 పరుగులతో మెరిశాడు. అర్షద్ ఖాన్ (1), కగిసో రబాడా (2), రషీద్ ఖాన్ (4లి), సాయి కిశోర్ (1) సింగిల్ డిజిట్‌కే పరిమితమయ్యారు. ప్లేఆఫ్స్ చేరకున్నా పరువు నిలుపుకోవాలనే ఉద్దేశంతో బ్యాటర్లు విధించిన స్కోర్‌ను లక్నో బౌలర్లు విజయవంతంగా కాపాడారు. స్కోర్‌ను నియంత్రిస్తూనే వికెట్లు పడగొట్టారు. విల్ రూర్కీ 3 వికెట్లతో టైటాన్స్‌ను చావుదెబ్బ కొట్టగా.. ఆవేశ్ ఖాన్, ఆయుశ్ బదోనీ తలా రెండు వికెట్లు తీశారు. ఆకాశ్ సింగ్, షాబాద్ అహ్మద్ ఒక్కో వికెట్ పడగొట్టారు. ప్లేఆఫ్స్‌కు ఎప్పుడో చేరిపోయిన గుజరాత్ టైటాన్స్ లక్ష్య ఛేదనలో కొంత నిర్లక్ష్యం కనిపించింది. ఈ మ్యాచ్ గెలిచినా ఎలాంటి ప్రయోజనం ఉండదనే భావనతో ఎలాంటి పోరాటం చేయలేదనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఏమాత్రం అప్రమత్తత లేకపోవడంతో ఓటమి చెందిన గుజరాత్ టైటాన్స్ ట్రోఫీ గెలవాలంటే ఆటపై పూర్తి దృష్టి సారించాల్సి ఉంది. ఫైనల్‌లో తలపడాల్సిన జట్టు ఇలా ఏమరుపాటుతో ఉంటే కప్ చేజారినట్టే.



# ఐపీఎల్‌లో అత్యధికంగా ప్లే ఆఫ్ చేరిన జట్లు

ఐపీఎల్ 2025 లీగ్ దశ దాదాపు ముగింపుకు వచ్చేసింది. ఇక మిగిలింది ప్లే ఆఫ్, ఫైనల్ మ్యాచ్‌లే. ఈ నేపథ్యంలో అత్యధికసార్లు టైటిల్ గెల్చిన జట్లుగా చెన్నై సూపర్ కింగ్స్, ముంబై ఇండియన్స్ నిలిస్తే కేకేఆర్ జట్టు మూడు సార్లు టోర్నీ గెల్చుకుంది. అయితే కొన్ని జట్లు టైటిల్ గెలవకపోయినా అత్యధిక సార్లు ప్లే ఆఫ్ చేరాయి. ఐపీఎల్ 2025 సీజన్ 18 మరి కాస్సేపట్లో ముగుస్తోంది. ఈ 18 సీజన్లలో చెన్నై సూపర్ కింగ్స్ 5 సార్లు టైటిల్ గెల్చుకుంది. ఇదే జట్టు 12 సార్లు అత్యధికంగా ప్లే ఆఫ్స్ చేరింది. ఈ జట్టు తాజాగా 2023లో టోర్నీ గెల్చుకుంది. ఇక చెన్నై సూపర్ కింగ్స్ తరువాత అత్యధికంగా ప్లే ఆఫ్ చేరిన జట్టు ముంబై ఇండియన్స్. 10 సార్లు ప్లే అప్ చేరగా 5 సార్లు టైటిల్ గెల్చుకుంది. ఈ జట్టు చివరిసారిగా 2020లో టైటిల్ సాధించింది. ఇక రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్టు పరిస్థితి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ఒక్కసారి కూడా టైటిల్ గెలవలేకపోయిన ఆర్సీబీ 10 సార్లు ప్లే ఆఫ్ చేరింది. ఈ సీజన్‌లో 12 మ్యాచ్‌లలో 17 పాయింట్లు సాధించి 2వ స్థానంలో ఉంది. కోల్‌కతా నైట్‌రైడర్స్ జట్టు ఇప్పటి వరకు 8 సార్లు ప్లే ఆఫ్‌కు చేరింది. మూడు సార్లు ట్రోఫీ గెల్చుకుంది. 2012, 2014 తరువాత గత ఏడాది 2024లో టైటిల్ గెల్చుకుంది. ఈసారి మాత్రం ప్లే ఆఫ్ చేరలేకపోయింది. ఇక సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టు ఇప్పటి వరకు 7 సార్లు ప్లే ఆఫ్ చేరగా రెండు సార్లు టైటిల్ గెల్చుకుంది. 2009లో దెక్కన్ ఛార్జర్స్ పేరుతో 2016లో ఎస్‌ఆర్‌హెచ్ పేరుతో గెల్చుకుంది. గత ఏడాది 2024లో ఫైనల్‌లో పరాజయం చెందింది. ఈసారి ప్లే ఆఫ్ చేరలేకపోయింది. ఇక ఢిల్లీ కేపిటల్స్, రాజస్థాన్ రాయల్స్ జట్లు 6 సార్లు ప్లే ఆఫ్ చేరాయి. రాజస్థాన్ రాయల్స్ 2008లో ఓసారి టైటిల్ గెల్చుకుంది. ఈసారి ప్లే ఆఫ్ చేరలేకపోయింది. ఇక ఢిల్లీ కేపిటల్స్ ఒక్కసారి కూడా టైటిల్ గెలవలేదు. 2020లో ఫైనల్ వరకు చేరింది. పంజాబ్ కింగ్స్ లెవెన్ 3 సార్లు ప్లే ఆఫ్ చేరింది కానీ టైటిల్ గెలవలేకపోయింది. ఈసారి 17 పాయింట్లతో ఇప్పటికే ప్లే ఆఫ్ స్థానం ఖాయం చేసుకుంది. ఇక గుజరాత్ టైటాన్స్ జట్టు తొలి సీజన్ 2022లోనే ఛాంపియన్‌గా నిలిచింది. ఇప్పుడు మూడోసారి ప్లే ఆఫ్ చేరింది. లక్నో సూపర్ జెయింట్స్ రెండు సార్లు ప్లే ఆఫ్ చేరింది. ఈసారి ప్లే ఆఫ్‌కు ముందే నిష్క్రమించింది.

# రిటైర్మెంట్‌పై వాళ్ల ఇష్టం, నాకు సంబంధం లేదు

**• రోహిత్, విరాట్ రిటైర్మెంట్‌పై గంభీర్**



స్టార్ ప్లేయర్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ లేకుండానే టీమ్ఇండియా వచ్చే నెలలో ఇంగ్లాండ్ పర్యటనకు వెళ్లనుంది. ఈ టూర్‌లో ఆతిథ్య ఇంగ్లాండ్‌తో భారత్ ఐదు మ్యాచ్‌ల టెస్టు సిరీస్ ఆడాల్సి ఉంది. ఈ నేపథ్యంలో సీనియర్ల రిటైర్మెంట్‌పై టీమ్ఇండియా హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ తొలిసారి స్పందించాడు. మరి ఆయన ఏమన్నాడంటే రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ స్థానాలను టెస్టు ఫార్మాట్?లో భర్తీ చేయడం కష్టమైన పనే అని గంభీర్ పేర్కొన్నాడు. కానీ, యువతరం వస్తుందనే నమ్మకం తనకు ఉందని తెలిపాడు. 'జట్టులో ఇద్దరు సీనియర్లు లేకుండానే ఆడే పరిస్థితి ఏర్పడింది. అయితే కొత్త వాళ్లు తాము సిద్ధంగా ఉన్నామని చెప్పేందుకు ఇది మంచి ఛాన్స్. రోహిత్, విరాట్ లేకుండా ఆడటం మాత్రం కాస్త కష్టమైన పనే' అని గంభీర్ ఓ స్పోర్ట్స్ ఛానెల్?లో పేర్కొన్నాడు.టీమ్ఇండియా ఇటీవల స్టార్ బౌలర్ జస్ప్రిత్ బుమ్రా లేకపోయినప్పటికీ ఛాంపియన్స్ ట్రోఫీ గెలిచిందని గుర్తు చేశాడు.' ఛాంపియన్స్ ట్రోఫీకి బుమ్రా దూరమయ్యాడు. అప్పుడు కూడా నేను ఇదే చెప్పాను. ఎవరైనా ఒకరు దూరమైతే, జాతీయ జట్టుకు ఆడడానకి మరొకరికి ఛాన్స్ లభిస్తుంది. ఆ అవకాశం కోసం ఎదురుచూసే ఇతర ప్లేయర్లు ఉంటారని నేను నమ్ముతా' అని గంభీర్ చెప్పాడు.కాగా, రోహిత్, విరాట్ రిటైర్మెంట్ ప్రకటన వాళ్ల వ్యక్తిగత నిర్ణయమని గంభీర్ అన్నాడు. ప్లేయర్లపై ఒత్తిడి తీసుకొచ్చే హక్కు సెలెక్షన్ కమిటీకి, మేనేజ్‌మెంట్‌కు లేదని గంభీర్ స్పష్టం చేశాడు.రోహిత్ రిటైరైన నేపథ్యంలో టీమ్ఇండియాకు కొత్త కెప్టెన్?గా ఎవరు నియమితులవుతారోనని ఆసక్తి నెలకొంది. శుభ్?మన్ గిల్, రిషబ్ పంత్, జస్ప్రిత్ బుమ్రా పేర్లు ప్రచారంలో ఉన్నాయి. కానీ, మేనేజ్?మెంట్ ఇంకా ఎవరినీ ఫైనలైజ్ చేయలేదు. ఇక జూన్ 13న ఇంగ్లాండ్‌తో సిరీస్ ప్రారంభం కానుంది. ఈ సిరీస్?లో ఒక వార్మప్ సహా ఐదు టెస్టులు ఆడాల్సి ఉంది. ఈ పర్యటనకు శనివారం జట్టును ప్రకటించే ఛాన్స్ ఉంది.

# పంజాబ్ కింగ్స్‌లో గందరగోళం

ఇండియన్ ప్రీమియర్ లీగ్‌లో పంజాబ్ కింగ్స్ టీమ్‌కు శ్రేయస్ అయ్యర్ నాయకత్వం వహిస్తున్నాడు. అతడి కెప్టెన్సీలో పంజాబ్ వరుస విజయాలతో దూసుకుపోతోంది. 11 ఏళ్ల తర్వాత పంజాబ్ ప్లేఆఫ్స్‌కు అర్హత సాధించింది. ఈసారి టాప్- 2లోనూ నిలిచే ఛాన్స్ ఉంది. ఇంతలో ఆ జట్టులో గందరగోళం ఏర్పడింది. పంజాబ్ కింగ్స్ సహ యజమాని ప్రీతి, ఆ జట్టు? డైరెక్టర్లు మోహిత్ బుర్మాన్, నెస్ వాడియాపై ఛండీగఢ్ కోర్టులో పిటిషన్ వేశారు. నిబంధనలకు విరుద్ధంగా ఈ ఇద్దరూ సమావేశం నిర్వహించారంటూ పిటిషన్?లో పేర్కొన్నారు. మోహిత్ బుర్మాన్, నెస్ వాడియా ఈ ఇద్దరూ నిబంధనలకు విరుద్ధంగా గత నెల సమావేశం నిర్వహించి, మునీశ్ ఖన్నాను కొత్త డైరెక్టర్‌గా ఎన్నుకున్నారని, ఆ నియామకాన్ని నిలిపివేయాలని ప్రీతి తన పిటిషన్?లో పేర్కొన్నారు. అలాగే ఆ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను కూడా అమలు చేయకుండా చూడాలని పేర్కొన్నారు. కంపెనీ చట్టం 2013 ప్రకారం నిబంధనలకు విరుద్ధంగా ఈ సమావేశం నిర్వహించారని ప్రీతి తన పిటిషన్‌లో పేర్కొన్నారు.అయితే మోహిత్ బుర్మాన్, నెస్ వాడియా, ప్రీతి ఈ ముగ్గురు డ్రీమ్ క్రికెట్ ప్రైవేట్ లిమిటెడ్ డైరెక్టర్లుగా ఉన్నారు. పంజాబ్ కింగ్స్ జట్టు ఈ కంపెనీకి చెందినదే. గతనెల 21న నిర్వహించిన సమావేశంలో ప్రీతితోపాటు మరో డైరెక్టర్ కరణ్ పాల్? కూడా పాల్గొన్నారు. ఈ సమావేశంలోనే కొత్త డైరెక్టర్?గా మునీశ్ ఖన్నాను నియమించడాన్ని ప్రీతి వ్యవతిరేకించారు. ఈ క్రమంలోనే ఓనర్ల మధ్య వివాదం ముదిరింది. తాను ఈ మీటింగ్?కు హాజరైనప్పటికీ ఇది చట్ట విరుద్ధంగా ఏర్పాటు చేశారని, ఈ నియామకాన్ని నిలిపివేయాలని ప్రీతి కోర్టును కోరారు. కాగా, బోర్డులో వివాదాలు చెలరేగినప్పటికీ పంజాబ్? కింగ్స్? మ్యాచ్?లకు డైరెక్టర్? ప్రీతి జింటా హాజరయ్యారు. జట్టుకు మద్దతుగా నిలుస్తూ ప్లేయర్లను ప్రోత్సహిస్తున్నారు.ఇక ఈ సీజన్?లో ఇప్పటికే ప్లేఆఫ్స్‌కు అర్హత సాధించిన పంజాబ్, మరో రెండు మ్యాచ్‌లు ఆడాల్సి ఉంది.



# మరో రికార్డు ముంగిట సూర్య కుమార్ యాదవ్

ముంబై ఇండియన్స్ స్టార్ బ్యాటర్ సూర్య కుమార్ యాదవ్ ఐపీఎల్ 2025లో అద్భుతంగా రాణిస్తున్నాడు. మే 21న ఢిల్లీ క్యాపిటల్స్ జట్టుపై అద్భుతమైన ఆటతీరును ప్రదర్శించాడు. సూర్యకుమార్ యాదవ్ అర్థ సెంచరీ ఇన్నింగ్స్ ఆడి జట్టు విజయంలో కీలక పాత్ర పోషించాడు. ఈ సీజన్‌లో ముంబై తరఫున అత్యధిక పరుగులు చేసిన సూర్యకుమార్ యాదవ్.. ఈ సీజన్‌లో సచిన్ టెండూల్కర్ 15 ఏళ్ల రికార్డును బ్రేక్ చేసే అవకాశం ఉంది. సూర్యకుమార్ యాదవ్ కేవలం 36 పరుగుల దూరంలో ఉన్నాడు.ఇండియన్ ప్రీమియర్ లీగ్(ఐపీఎల్)లో ముంబై ఇండియన్స్ తరఫున ఒక సీజన్‌లో అత్యధిక పరుగులు చేసిన రికార్డు ఇప్పటివరకు క్రికెట్ దేవుడిగా పరిగణించబడే సచిన్ టెండూల్కర్ పేరు మీద నమోదైంది. 2010 ఐపీఎల్ ఎడిషన్‌లో సచిన్ టెండూల్కర్ మొత్తం 618 పరుగులు చేశాడు. ఆ సమయంలో సచిన్ అద్భుతమైన ఫామ్‌ను ప్రదర్శించి ఐదు అర్థ సెంచరీలు సాధించాడు. సచిన్ టెండూల్కర్ 47.53 సగటుతో, 132.61 స్ట్రైక్ రేట్‌తో పరుగులు చేశాడు. ఈ రికార్డు చాలా సంవత్సరాలుగా కొనసాగుతోంది. ఇప్పటివరకు ఏ బ్యాటర్ కూడా దానిని బ్రేక్ చేయలేకపోయారు.అయితే 2023 సంవత్సరంలో సూర్యకుమార్ యాదవ్ ఈ రికార్డుకు చాలా దగ్గరగా వచ్చాడు. ఈ సీజన్లో సూర్యకుమార్ యాదవ్ 16 మ్యాచ్‌ల్లో 605 పరుగులు చేశాడు. కానీ 618 పరుగులను చేరుకోలేకపోయాడు.ఈ సీజన్ గురించి చెప్పాలంటే సూర్యకుమార్ యాదవ్ ఈ సారి కూడా గొప్ప ఫామ్‌లో కనిపిస్తున్నాడు. ఇప్పటివరకు సూర్యకుమార్ యాదవ్ 13 మ్యాచ్‌ల్లో 583 పరుగులు చేశాడు. అందులో సూర్యకుమార్ యాదవ్ సగటు 72.87, 170 కంటే ఎక్కువ స్ట్రైక్ రేట్‌తో బ్యాటింగ్ చేశాడు.సచిన్ టెండూల్కర్ రికార్డును బ్రేక్ చేయడానికి సూర్యకు ఇప్పుడు ఇంకా 36 పరుగులు మాత్రమే చేయాలి. లీగ్ దశలో వారికి ఒక మ్యాచ్ మిగిలి ఉంది. అందులో సూర్యకుమార్ యాదవ్ 600 మార్కును దాటగలడు. దీని

## గిల్ కొట్టిన బంతికి ఆకాష్ సింగ్‌కు తీవ్ర గాయాలు

ఐపీఎల్ 2025లో ఒక భయానక ఘటన అందరి దృష్టిని ఆకర్షించింది. లక్నో సూపర్ జెయింట్స్, గుజరాత్ టైటాన్స్ మధ్య జరిగిన మ్యాచ్‌లో, గుజరాత్ కెప్టెన్ శుభ్‌మాన్ గిల్ కొట్టిన బలమైన షాట్ ప్రత్యర్థి బౌలర్ ఆకాష్ సింగ్ చేతికి తగలడంతో తీవ్ర గాయం జరిగింది. షాట్ అతడి కుడిచేతి పై భాగాన్ని నేరుగా తాకడంతో రక్తం చిందిపోయింది. ఈ దృశ్యం చూసిన ప్రేక్షకులందరూ కంగారుపడేలా అయింది. ఆకాష్ వెంటనే మైదానాన్ని విడిచిపెట్టగా, అతడి ఓవర్‌ను అవేష్ ఖాన్ పూర్తిచేశారు. లక్నో జట్టు 235 పరుగుల భారీ స్కోరును కాపాడేందుకు పోరాడుతున్న సమయంలో, ఆకాష్ గాయం బలమైన ఎదురుదెబ్బగా భావించబడింది. అయితే ఊరట కలిగించే విషయం ఏమిటంటే, ఆకాష్ కొన్ని ఓవర్ల తర్వాత మళ్లీ మైదానంలోకి వచ్చాడు. గాయం కారణంగా అతడు స్పష్టంగా అసౌకర్యంగా ఉన్నప్పటికీ, తన తొలి ఓవర్‌లోనే జోస్ బట్లర్‌ను అవుట్ చేయడం ద్వారా తన శారీరక స్థితిని లెక్క చేయకుండా బౌలింగ్‌లో తన ప్రభావాన్ని చూపించాడు. అతడు వేసిన ఆ డెలివరీ అద్భుతంగా ఉండటంతో, గాయం అతని సామర్థ్యాన్ని ప్రభావితం చేయలేదని స్పష్టమైంది.ఈ మ్యాచ్‌లో లక్నో బ్యాటింగ్‌లో అద్భుత ప్రదర్శన చేసింది. మిచెల్ మార్ష్ 64 బంతుల్లో 117 పరుగులు చేసి దుమ్మురేపాడు. అతడికి తోడుగా



నికోలస్ పూరన్ 27 బంతుల్లో 56 పరుగులతో అజేయంగా నిలిచాడు. ఈ ఇద్దరి హోరాహోరీ షాట్లతో లక్నో జట్టు 235/2 భారీ స్కోరును నమోదు చేసింది. గుజరాత్ జట్టు ప్రతిస్పందనలో ధైర్యంగా ఆడింది. జోస్ బట్లర్ అవేష్ ఖాన్ బౌలింగ్‌లో వరుసగా ఫోర్లు, సిక్సర్లు బాది భారీ రన్ వేగాన్ని పెంచాడు. అయితే లక్నో బౌలర్ విల్ ఓ'రూర్కే 3/27తో కీలకమైన వికెట్లు తీసి గుజరాత్ అభిప్రాయాలను దెబ్బతీశాడు. షారుఖ్ ఖాన్ 29 బంతుల్లో 57 పరుగులు చేసినప్పటికీ, ఇతర బ్యాట్స్‌మన్ విఫలమయ్యారు. గుజరాత్ చివరికి 202/9తో పరాజయం పాలైంది. లక్నో జట్టు 33 పరుగుల తేడాతో విజయం సాధించింది. ఈ విజయంతో గుజరాత్ జట్టు ప్లేఆఫ్స్ అవకాశాలను కోల్పోలేదు కానీ, టాప్-2లో నిలిచే అవకాశాలకు గట్టి దెబ్బ తగిలింది.ఈ మ్యాచ్‌లో శుభ్‌మాన్ గిల్ బలంగా కొట్టిన బంతి ఆకాష్‌కు గాయం కలిగించడం దురదృష్టకరం అయినప్పటికీ, అతడు తిరిగి బౌలింగ్ చేసి వికెట్ తీసి

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily



# కేన్స్ ఫెస్టివల్‌లో ఐశ్వర్య ప్రత్యేకం

**● డ్రెస్‌పై భగవద్గీత శ్లోకంతో ఆకట్టుకున్న అందాలరాశి**

కేన్స్ ఫిలం ఫెస్టివల్‌లో అందాల రాశి ఐశ్వర్యారాయ్ తన ప్రత్యేకతను చాటుకుంటోంది. 22వ సారి కేన్స్ వేడుకలకు హాజరయ్యారు ఐశ్వర్యారాయ్... మొదటిరోజు హాఫ్ వైట్ శారీలో భారతీయత ఉట్టిపడేలా రాయల్ లుక్‌లో కనిపించింది. రెండో రోజూ తన ప్రత్యేకతను చాటుకున్నారు. మోడ్రన్ దుస్తులు ధరించినప్పటికీ భారతీయ సంస్కృతి సంప్రదాయలకు విలువనిచ్చారు. తన డ్రెస్‌పై భగవద్గీత శ్లోకంతో అందరి దృష్టిని ఆకర్షించారు. ఈ ఫొటోలు ప్రస్తుతం వైరల్ అవుతున్నాయి. ప్రముఖ డిజైనర్ గౌరవ్ గుప్తా ఈ విషయాన్ని వెల్లడిస్తూ ఫొటోలు షేర్ చేశారు. 'ఐశ్వర్య ధరించిన డ్రెస్‌కు ఒక ప్రత్యేకత ఉంది. ఆ బనారసీ కేప్‌పై 'భగవద్గీతలోని 'కర్మణ్యేవాధికారస్తే మా ఫలేషు కదాచన' అనే శ్లోకాన్ని చేతితో సంస్కృతంలో ఎంబ్రాయిడరీ చేశారు' అని తెలిపారు. దీంతో ఈరోజు ఐశ్వర్య ఆధ్యాత్మిక ప్రాముఖ్యతను, భగవంతుడు అందించిన అమూల్య సంపద భగవద్గీత గొప్పతనాన్ని ప్రపంచానికి చాటిచెప్పారు. ఐశ్వర్య రెండోరోజు లుక్‌పై నెటిజన్లు ప్రశంసలు కురిపిస్తున్నారు. అలాగే భగవద్గీతకు ఇటీవల యునెస్కో (జఔఇ÷ూఅక్ష) మెమొరీ ఆఫ్ వరల్డ్ రిజిస్టర్‌లో చోటు లభించిన విషయం తెలిసిందే. ఈ విషయాన్ని ఐశ్వర్య ప్రపంచానికి చాటిచెప్పడం కోసం ఈ డ్రెస్ ధరించి ఉంటారని అభిప్రాయపడుతున్నారు. తొలిరోజు కూడా ఈ కేన్స్ క్వీన్ తన లుక్‌తో అందరి దృష్టిని ఆకర్షించారు. కొన్నేళ్లుగా కేన్స్‌లో మెరుస్తున్న ఈ భామ ఈసారి భారతీయత ఉట్టిపడేలా.. చీరకట్టుతో నుదుటిన సిందూరం పెట్టుకొని సినీప్రియుల దృష్టిని ఆకట్టుకున్నారు.

# రాజమౌళితో మహేశ్ మూవీ

**● తదుపరి ఎవరంటూ అప్పుడే ఊహాగానాలు**




'సూపర్ స్టార్' మహేష్ బాబు ప్రస్తుతం ఎస్ఎస్ రాజామౌళి దర్శకత్వంలో ఎస్ఎస్ఎంబీ 29 చేస్తున్న సంగతి తెలిసిందే. హాలీవుడ్ రేంజ్‌లో తెరకెక్కుతున్న ఈ సినిమా షూటింగ్ ఇటీవలే మొదలైంది. కొన్ని కీలక షెడ్యూల్స్ పూర్తి చేశాడు జక్కన్న. కానీ ఈ సినిమా ఎప్పుడు కంప్లీట్ అవుతుంది, అసలు షూటింగ్ ఎంతవరకు వచ్చిందనే విషయంలో అఫీషియల్ కన్ఫర్మేషన్ లేదు. కానీ మహేష్ నెక్స్ట్ ప్రాజెక్ట్ ఎస్ఎస్ఎంబీ 30 ఎవరితో చేయబోతున్నాడనే చర్చ మాత్రం జరుగుతోంది. ఎస్ఎస్ఎంబీ 29 రిలీజ్ అయ్యాక మహేష్ బాబుకి హాలీవుడ్ రేంజ్ స్టార్ డమ్ రావడం పక్కా. కాబట్టి నెక్స్ట్ ప్రాజెక్ట్‌ను అంత ఈజీగా తీసుకునే ఛాన్స్ ఉండదు. ఖచ్చితంగా ఎస్ఎస్ఎంబీ 30 అంతకుమించి అనేలా ప్లాన్ చేయడం గ్యారెంటీ. మరి ఆఫర్ట్ ఎస్ఎస్ఎంబీ 29ని, మహేష్ బాబుని హ్యాండిల్ చేసే దర్శకుడు ఎవరంటే.. ఇద్దరు పేర్లు ప్రముఖంగా వినిపిస్తున్నాయి. లేటెస్ట్ ట్రెండ్ ప్రకారం.. ఇద్దరిలో ఎవరో ఒకరు ఫైనల్ అయ్యేలా కనిపిస్తున్నారు. పుష్ప సినిమాతో పాన్ ఇండియా బాక్సాఫీస్‌ను షేక్ చేసి, రాజమౌళి రికార్డ్ బ్రేక్ చేసిన సుకుమార్ మరోసారి మహేష్‌తో వర్క్ చేసే ఛాన్స్ ఉందని అంటున్నారు. వన్ నేనొక్కడినే సినిమాతో మహేష్ బాబుకి హిట్ ఇవ్వలేకపోయిన సుకుమార్.. ఈసారి ఆ ఛాన్స్‌ను వదులుకునేలా లేడు. కాబట్టి.. రాజమౌళి సినిమా తర్వాత సుకుమార్ సినిమా ఉండే అవకాశాలు మెండుగా ఉన్నాయి. ఇక సెన్సేషనల్ డైరెక్టర్ సందీప్ రెడ్డి వంగ, మహేష్ బాబుతో సినిమా చేయడానికి ఎప్పటి నుంచో ప్రయత్నాల్లో ఉన్నాడు. ఆ మధ్య ఓ స్టోరీ లైన్ కూడా వినిపించినట్టుగా టాక్ వచ్చింది. ప్రస్తుతం ప్రభాస్‌తో స్పిరిట్ చేస్తున్న సందీప్.. ఆ తర్వాత రణబీర్ కపూర్‌తో యానిమల్ పార్క్ చేయనున్నాడు. కాబట్టి ఎస్ఎస్ఎంబీ 30 సందీప్ చేసే ఛాన్స్ లేకపోలేదు. మొత్తంగా.. సుకుమార్, సందీప్ రెడ్డిలలో ఎవరో ఒకరు మహేష్ నెక్స్ట్ ప్రాజెక్ట్ టేకప్ చేసేలా ఉన్నారనే చెప్పాలి. ఈ ఇద్దరు డైరెక్టర్లు చేసిన చివరి సినిమాలు పాన్ ఇండియా లెవల్లో హిట్ కొట్టాయి.



# డైరెక్టర్ బాబీకి చిరు కానుక

మెగాస్టార్ చిరంజీవి, డైరెక్టర్ బాబీకి ఉన్న అనుబంధం అందరికీ తెలిసిందే. చిరంజీవికి స్వయంగా ఫ్యాన్ అయిన బాబీ.. ఫ్యాన్ బాయ్ సినిమా అంటూ గతంలో చిరుతో వాల్తేరు వీరయ్య మూవీ తీసి మంచి హిట్ ఇచ్చాడు. అప్పటి నుంచి ఇద్దరి నడుమ మంచి సాన్నిహిత్యం కొనసాగుతోంది. త్వరలోనే చిరుతో మరో మూవీ తీసేందుకు కూడా రెడీ అవుతున్నాడు. ఈ క్రమంలోనే చిరంజీవి డైరెక్టర్ బాబీకి ఖరీదైన గిఫ్ట్ ఇచ్చాడు. తాజాగా ఆ ఫొటోలను పంచుకున్నాడు బాబీ. చిరంజీవి ఖరీదైన వాచ్ ను బాబీకి గిఫ్ట్ ఇచ్చాడు. దీనిపై బాబీ స్పెషల్ ట్వీట్ చేశాడు. 'చిరంజీవి గారి నుంచి నాకు మెగా సర్ ప్రైజ్ వచ్చింది. ఈ బహుబతికి అస్సలు వెలకట్టలేను. థాంక్యూ అన్నయ్య. ఈ గిఫ్ట్ ను ఎప్పటికీ గుర్తుంచుకుంటా' అంటూ రాసుకొచ్చాడు బాబీ. ఈ ట్వీట్ ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. చిరంజీవి గతంలో చాలా మందికి ఇలాంటి గిఫ్ట్ లు ఇచ్చారు. ఇంటికి పిలిచి భోజనాలు పెట్టి వారిని ఎంకరేజ్ చేస్తుంటారు. ఇప్పుడు బాబీకి కూడా అలాంటి గిఫ్ట్ తో ఎంకరేజ్ చేశారని ఆయన ఫ్యాన్స్ అంటున్నారు.



# రాఘవేంద్రుడికి పుట్టనరోజు శుభాకాంక్షలు

**● నా గురూజీ అంటూ విషెస్ తెలిపిన అల్లు అర్జున్**

టాలీవుడ్ దర్శకేంద్రుడు కె.రాఘవేంద్రరావు పుట్టినరోజు సందర్భంగా సినీ ప్రముఖుల నుంచి శుభాకాంక్షలు వెల్లువెత్తాయి. ఈ క్రమంలో, ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ కూడా తన గురువుకు హృదయపూర్వక పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. సోషల్ మీడియా వేదికగా అల్లు అర్జున్ ఒక పోస్ట్ చేస్తూ, 'నా గురుజీ రాఘవేంద్రరావు గారికి పుట్టినరోజు శుభాకాంక్షలు! నా మొదటి దర్శకుడు. నన్ను సినిమాల్లోకి పరిచయం చేసిన వ్యక్తి. ఈ జీవితాంతం రుణపడి ఉంటానని అల్లు అర్జున్ పేర్కొన్నారు. ఈ పోస్ట్‌తో పాటు రాఘవేంద్రరావుతో కలిసి ఉన్న ఫోటోను కూడా అల్లు అర్జున్ పంచుకున్నారు. కాగా ఇందుకు సంబంధించిన పోస్ట్ వైరల్‌గా మారింది. అల్లు అర్జున్‌ను 2003లో విడుదలైన 'గంగోత్రి' సినిమాతో రాఘవేంద్రరావు తెలుగు తెరకు పరిచయం చేశారు. ఈ చిత్రం మంచి విజయం సాధించి, అల్లు అర్జున్ సినీ కెరీర్‌కు బలమైన పునాది వేసింది. తన తొలి చిత్రాన్ని తెరకెక్కించి, తనను హీరోగా నిలబెట్టినందుకు రాఘవేంద్రరావుపై అల్లు అర్జున్ ఎప్పుడూ గౌరవాన్ని, కృతజ్ఞతను వ్యక్తం చేస్తుంటారు. ఈ పుట్టినరోజు శుభాకాంక్షలు మరోసారి వారి మధ్య ఉన్న గురు-శిష్య బంధాన్ని స్పష్టం చేశాయి.

# సంధ్య థియేటర్ ఘటన: సీపీ సీవీ ఆనంద్‌కు ఎన్‌హెచ్‌ఆర్‌సి మరోసారి నోటీసులు

డిసెంబర్ 4, 2024న హైదరాబాద్‌లోని సంధ్య థియేటర్ వద్ద 'పుష్ప 2' సినిమా ప్రీమియర్ షో సందర్భంగా జరిగిన తొక్కిసలాట ఘటనకు సంబంధించి జాతీయ మానవ హక్కుల కమిషన్ (NHRC) హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్‌కు మరోసారి నోటీసులు జారీ చేసింది. ఈ ఘటనపై ఆరు వారాల్లో సమగ్ర నివేదిక సమర్పించాలని NHRC ఆదేశించింది. **అసలేం జరిగింది?** గత ఏడాది డిసెంబర్ 4న ఆర్టీసీ క్రాస్ రోడ్స్‌లోని సంధ్య థియేటర్‌లో 'పుష్ప 2' సినిమా ప్రీమియర్ షోను చూసేందుకు భారీ సంఖ్యలో అభిమానులు తరలివచ్చారు. ఇదే సమయంలో సినిమా హీరో అల్లు అర్జున్ థియేటర్ వద్దకు రావడంతో అభిమానులు ఒక్కసారిగా ఎగబడ్డారు. దీనితో అక్కడ తొక్కిసలాట జరిగి, పరిస్థితి అదుపుతప్పింది. ఈ తొక్కిసలాటలో రేవతి అనే మహిళ మరణించగా, ఆమె కుమారుడు శ్రీతేజ్ తీవ్రంగా గాయపడి కోమాలోకి వెళ్ళాడు. సుమారు 4 నెలల 25 రోజుల పాటు చికిత్స పొందిన శ్రీతేజ్ ఇటీవల డిశ్చార్జ్ అయ్యాడు, అయినప్పటికీ అతని ఆరోగ్యం పూర్తిగా కుదుటపడలేదు. **ఎన్‌హెచ్‌ఆర్‌సి చర్యలు:** ఈ ఘటనపై అడ్వకేట్ రామారావు ఇమ్మనేని NHRCకి ఫిర్యాదు చేశారు. చిక్కడపల్లి పోలీసులు లాఠీఛార్జ్ చేయడం, తగిన భద్రతా ఏర్పాట్లు చేయకపోవడం వల్లే ఈ తొక్కిసలాట జరిగిందని, ఇది రేవతి మరణానికి, ఆమె కుమారుడి గాయాలకు దారితీసిందని ఫిర్యాదులో పేర్కొన్నారు. గతంలో పోలీసులు సమర్పించిన నివేదికలో సరైన వివరాలు లేవని NHRC ఆగ్రహం వ్యక్తం చేసింది. అసలు పోలీసులు లాఠీఛార్జికి ఎందుకు దిగాల్సి వచ్చిందో, థియేటర్‌కు సమీపంలో డీజేలు, ఇంత హంగామా జరుగుతున్నా పోలీసులు ఏం చేశారో వివరణ ఇవ్వాలని కమిషన్ కోరింది. అలాగే, ప్రత్యేక షోకు అనుమతి ఇవ్వనప్పుడు అల్లు అర్జున్ థియేటర్‌కు ఎలా వచ్చారని కూడా ప్రశ్నించింది. ఈ నోటీసులతో ఈ ఘటనపై దర్యాప్తు మళ్ళీ వేగవంతం అయ్యే అవకాశం ఉంది. తొక్కిసలాట కేసులో పోలీసులు, అలాగే సంబంధిత వ్యక్తులు మరోసారి విచారణను ఎదుర్కోవాల్సి రావచ్చని తెలుస్తోంది.



# మళయాళీ ఫోటో గ్రాఫర్ రాధాకృష్ణన్ మృతి

ప్రముఖ ఫోటోగ్రాఫర్, మలయాళీ చిత్రం 'చార్లీ'లో నటుడిగా మెప్పించిన రాధాకృష్ణన్ చాక్యాత్ (53) గురువారం రాత్రి కన్నుమూశారు. ఆయన ఆకస్మిక మరణం మలయాళ సినీ పరిశ్రమలో తీవ్ర విషాదాన్ని నింపింది. ముంబైలో నివసిస్తున్న రాధాకృష్ణన్ చాక్యాత్, గత రాత్రి గుండెపోటుతో తుది శ్వాస విడిచినట్లు కుటుంబ సభ్యులు, సన్నిహితులు తెలిపారు. ఆయన ఆకస్మిక మరణం ఫోటోగ్రఫీ, సినీ రంగాల్లో తీరని లోటును సృష్టించిందని సినీ ప్రముఖులు, అభిమానులు సంతాపం వ్యక్తం చేస్తున్నారు. దేశవ్యాప్తంగా టాప్ టెన్ ఫోటోగ్రాఫర్‌లలో ఒకరిగా పేరుగాంచిన ఆయన, అనేక ప్రముఖ బ్రాండ్‌లకు ఫోటో షూట్‌లు నిర్వహించారు. అలాగే దుల్కర్ సల్మాన్ కథానాయకుడిగా తెరకెక్కిన 'చార్లీ' చిత్రంలో 'డేవిడ్' పాత్రతో రాధాకృష్ణన్ చాక్యాత్ నటుడిగానూ ప్రేక్షకుల మన్ననలు పొందారు. ఫోటోగ్రఫీ, కెమెరా టెక్నిక్స్‌పై అనేక వర్క్‌షాప్‌లు, తరగతులు నిర్వహించి యువ ఫోటోగ్రాఫర్‌లకు స్ఫూర్తిగా నిలిచారు. అంతేకాకుండా, 'పిక్సెల్ విలేజ్' అనే యూట్యూబ్ ఛానెల్ ద్వారా ఫోటోగ్రఫీకి సంబంధించిన విలువైన సమాచారాన్ని పంచుకుంటూ లక్షలాది మంది సబ్‌స్క్రైబర్‌లను సంపాదించుకున్నారు.



Edited,Printed,Published and Owend by Padakanti Venkateshwarlu,Printed at Daily Hindi Milap,#5-4-674,Kattelamandi,Hyderabad-500 001. Published at:6-3-4, Premnagar,Behind ASHOK MALL, Banjara Hills, Road#1, Hyderabad-500 034, Telangana. Editor : Padakanti Venkateshwarlu, (RNI TELTEL 2005/18007). e-mail : news9telangana@gmail.com. Office 040-2333 3349, 2333 3358, Cell 8331888861